జి.వి. రెడ్డి అండ్ కంపెనీ
గోపాలపురం
బాల్లి వగైరా దీర్ఘచర్మవ్యాధులకు ★ ప్రత్యేక చికిత్స ★
250 శాస్త్రీయ తీయర్థపు జీవిధములు
కేటలాగు - సలహాలకు వ్రాయండి
బ్రాంచి: మెయిన్ రోడ్, బాపుమికొండ.

ఆంధ్రపత్రిక

Regd. No. M 5745 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 50 : సంచిక 271

కంచి కామకోటి మఠం బెంగుళూరు బెనారస్
పట్టుచీరలకు
లక్ష్మీ జనరల్ స్టోర్స్ గవర్నరుపేట విజయవాడ

ఆదివారం 5-1-1964 ★★★ THE ANDHRA PATRIKA (WEEKLY EDITION) MADRAS 10 పుటలు 13 నయాపైసలు

సాలీనా అదనంగా 50 లక్షల టన్నుల ధాన్యోత్పత్తికి సమగ్ర పథకం

ప్లానింగ్ కమిషన్ సిద్ధంచేస్తున్న పైనం: పరపతి సౌకర్యాలపట్ల టి. టి. కె. శ్రద్ధ

త్వరలో ఫలితాలు ఇచ్చే ప్రాజెక్టులు

లెవీ పద్ధతి విస్తరణ

హైదరాబాద్, జనవరి 4: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము బియ్యం సేకరణకు బిర్బంధ లెవీని మరో మూడు జిల్లాలకు విస్తరింప జేయదలచింది. త్వరలో మెదక్, కరీంనగర్, మహబూబ్ నగర్ జిల్లాల్లో కూడా నిర్బంధ లెవీ అమలుజరుగ గలదని తెలుస్తున్నది. ప్రస్తుతము కృష్ణా, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, గుంటూరు, నెల్లూరు, వరంగల్లు, నిజామాబాద్ జిల్లాల్లో నిర్బంధ లెవీ అమలులో వుంది. పై మూడు జిల్లాల్లో అమలు జరిగినప్పుడు రాష్ట్రంలోని సగముజిల్లాలో నిర్బంధ లెవీ అమల్లో వుంటుంది.

1964 లో 2.5 లక్షల టన్నుల బియ్యం సేకరించాలంటే ఈ మూడు జిల్లాలకు కూడా లెవీని విస్తృతము చేయవలసి వచ్చింది.

ఈ లోగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్‌నుండి ఎగుమతి అయ్యే బియ్యంలో 40% లెవీ విధించాలని నిర్ణయించింది. ఈ నిర్ణయం వెంటనే అమల్లోకి వచ్చింది.

ఎక్కువగా నిర్మించే అవకాశం

న్యూఢిల్లీ, జనవరి 4:

సాలుకు సగటున 50 లక్షల టన్నుల చొప్పున దేశంలో ప్రతిసంవత్సరము ఆహారధాన్యాల ఉత్పత్తిలో అభివృద్ధి సాధించే నిమిత్తం ప్రణాళికాసంఘం ఒక దళవారీ కార్యక్రమాన్ని తయారు చేస్తున్నది. ఈ అధికోత్పత్తిని సాధించడానికి అవసరమైన సహాయాన్నంతా సమకూర్చడానికి కేంద్ర ప్రభుత్వం సంసిద్ధంగా వున్నట్లుకూడా తెలుస్తున్నది.

అంతేగాక వ్యవసాయరంగానికి పరపతి సమకూర్చడంలో ఇప్పటికన్నా శక్తివంతంగాను, చురుకుగాను వుండేవిధానాన్నిగూర్చి ఆలోచించవలసిందిగా అర్థకమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిస్టేట్‌బ్యాంకునుకోరివున్నారని, ఇప్పుడు స్టేట్‌బ్యాంకువారు అలువంటి పథకాన్ని సమగ్రమైన దాన్ని తయారు చేస్తున్నారని, పార్లమెంటు బడ్జెట్ సమావేశంలో దానిని ప్రకటిస్తారనికూడా తెలియవస్తున్నది.

దేశంలో ఆహార ధాన్యోత్పత్తి 1962-63 లో అంతకుపూర్వఏడాదికన్నా తగ్గిపోయింది. అంతకు ముందు సంవత్సరాలతులనించుకుంటే దేశంలో 800 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు లభించగా 1962-63 లో 77500000 టన్నులు మాత్రమే వచ్చాయి. ఈ తగ్గుదల ప్రణాళికా సంఘానికి చాలా చీకాకు కలిగిస్తున్నది. ఇట్లా వుండగా ఇటీవల జరిగిన జనాభా సమస్యల మహాసభలో గా. మజుందార్ ఒకరూపాయ చేశారు. 1975 నాటి జనాభాలోనికి 160,000,000 టన్నుల ఆహారధాన్యాలను పండించవలసి వస్తుందని ఆయన అన్నారు. అయితే ప్రభుత్వం మాత్రం ఇందులో ఆయనతో ఏకీభవించడంలేదు.

ప్రణాళిక సంఘంవారు కేంద్ర లహరా వ్యవసాయ మంత్రిత్వశాఖ వారు 1975 నాటికి దేశంలో 130,000,000 టన్నుల ఆహారధాన్యాలను పండిస్తే సరిపోతుందని అనుకుంటున్నారు. ఇప్పుడు తింటున్నట్లు ప్రజలు తింటే ఈ ఉత్పత్తి చాలునని వారి భావంగా తోస్తున్నది. అయితే ఈపథకంగా ఉత్పత్తిని సాధించాలన్నా, ఇంకో 12 ఏళ్లలో ఆహారధాన్యాల ఉత్పత్తిని రెట్టింపు చేయవలసి వుంటుంది.

ఆ కారణంచేత ఆహారధాన్యోత్పత్తిని క్రమంగా స్థిరంగా అభివృద్ధి చేసేందుకు ఏమి చర్యలు తీసుకుంటే బాగుంటుందో ఇప్పుడు గట్టి ఆలోచనలు జరుగుతున్నాయి. మధ్యరకం ప్రాజెక్టుల నిర్మాణము, చిన్ననీటి వనరుల అభివృద్ధి, ప్రధాన పంటలకు సంరక్షణ; రైతులకు తేలికగా పరపతి అభిచేట్టుచేయడం మొదలైన కార్యక్రమాలను త్వరితగతిని కొనసాగించడం అవసరమని ఈ సందర్భంలో భావించబడుతున్నది. (నాథెన్)

అమ్మానాకు పోప్ పాల్ ప్రయాణం

రోమ్, జనవరి 4: పాలస్తీనాలో పర్యటనకు గాను పోప్ నేడు ఇక్కడ నుంచి విమానంలో బయలుదేరారు. ముందు ఆయన అమ్మానాలో దిగుతారు.

"ప్రణాళికను ప్రజలు విజయవంతం చేయాలి"

కాంగ్రెసు అధ్యక్షుని ఉద్ఘాటన: ఒంగోలు రైలుస్టేషన్‌లో ఘనస్వాగతం

(స్వకీయ విలేఖరి)

ఒంగోలు, జనవరి 4: ఈ అత్యవసర, క్లిష్టసమయంలో ప్రజలు ప్రధాని నెహ్రూకు అండగా నిలిచి ప్రణాళికను విజయవంతం చేయాలి. అని అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజనాడార్ నేడిక్కడ ఉద్ఘాటించారు.

భువనేశ్వర్‌కు వెళ్లుతున్న కాంగ్రెసు అధ్యక్షుని ప్రత్యేకరైలు నేటి ఉదయం 9 గంటలకు ఇక్కడికి వచ్చింది. రైల్వే స్టేషన్‌లో కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ దిగగానే కాంగ్రెసువాదులు అయనకు పూలమాలలేసి ఘనస్వాగతమిచ్చారు.

శ్రీ కామరాజ్ అను ఉపన్యాసములో ఇలా అన్నారు: "ఈ 15 ఏండ్ల ప్రణాళికాలంలో కష్టపడుతున్న కోట్లాది ప్రజలకు లబ్ధివస్తోందులు సమకూర్చడం సాధ్యపడలేదు. ఈ విషయమై భువనేశ్వర్ కాంగ్రెసు మహాసభలో చర్చింపబడుతుంది. మహాత్మాగాంధీ పిలుపునందుకొని ప్రజలు స్వాతంత్ర్యపోరాటంలో పాల్గొన్నారు. ఇప్పుడు ఈ అత్యవసర, క్లిష్టసమయంలో శ్రీ నెహ్రూకు అండగా నిలిచి ప్రజలు ప్రణాళికను విజయవంతం చేయాలి సమయమొచ్చింది. కష్టపడుతున్న మానవుల ప్రయోజనార్థము ప్రణాళికను విజయవంతం చేయాలి" శ్రీ టి. వెంగళ్రావు వాయిదుడు శ్రీ కామరాజు ఉపన్యాసాన్ని లెజుగురో తర్జుమాచేశారు.

ఒంగోలు పట్టణ, తాలూకా వర్తకులు సంఘమువారు శ్రీ కామరాజును పూలమాలాలంకృతునిజేశారు. కాంగ్రెసు అధ్యక్షుడెంటమద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలంకూడా వున్నారు.

పారిశ్రామిక ప్రదర్శనంలో ప్రదర్శనం

హైదరాబాద్, జనవరి 3: రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న సాయంత్రం స్వయం శక్తిలో చేశాన్నైనికముగానే గాక ఆర్థికంగా కూడా పటిష్టము చేయాలని చెప్పారు.

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనములో కేంద్ర సమాచార మంత్రిత్వము ఏర్పాటు చేసిన 'జాతి సంపద్విధ' ప్రదర్శనమును ఆర్థిక మంత్రి ప్రారంభించారు. వ్యాయశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఉద్ఘాటనకు అధ్యక్షత వహించారు.

"1962లో చైనావారి దురాక్రమణ చేటి చైనా వాడకులు చేసిన దారుణమైన చర్య, అత్యవసర పరిస్థితి ఏర్పడినదనే దేశము అంతా ఎర్రమైంది. అనుకోని వస్తే ఏమి చేయగలమో బుజువు చేసింది. మిత్ర దేశాల సహాయానికి లోబడుగా రేపటి ఆర్థిక స్థితిని మెరుగు చేసుకోవడము అవసరము, పరిశ్రమలు పెంచి పెట్టి సైన్యానికి అండగా నిలవాలి" అని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

శ్రీ పి. వి. నరసింహారావు అధ్యక్షోపన్యాసములో పల్లెసలు, సామాన్య ప్రజలను చేరుకొనే విధంగా ప్రదర్శ సాధనమును అభివృద్ధి చేయాలని సూచించారు.

భారత ప్రభుత్వ సంచార శాఖ కార్యదర్శి, ప్రచార ప్రాంతీయ ఉద్యోగి శ్రీ పి. యస్ రావ్ వి. రావు స్వాగతము చెప్పి, 'జాతి సంపద్విధ' ప్రదర్శనము పూర్వ చరిత్రను వివరము చేశారు.



భువనేశ్వర్ కాంగ్రెసుకు సర్వసన్నాహాలు సమాప్తి

గోపబంధునగర్‌కు తుది మెరుగులు: నూతన అధ్యక్షుని జీవిత విశేషాలు

గోపబంధునగర్, జ. 3: భారత జాతీయ కాంగ్రెస్ మహాసభ ఏర్పాటు చేయబడిన గోపబంధునగర్‌కు తుదిమెరుగులుదిద్దుతున్నారు. గోపబంధుదాస్, నవబరిస్సా నిర్మాతగా గుర్తింపబడ్డారు.

20 వేలమంది ప్రతినిధులకు వసతి కల్పించేటందుకుగాను, కాంక్రీటుతో 530 వసతి భవనాలను నిర్మించారు. ఈశిబిరం యాభైఎకరాల 50 లోజల్లో తయారైంది. ప్రభుత్వోద్యోగులకు వసతి కల్పించటానికి ఉద్దేశించబడిన యీ శిబిరాన్ని కాంగ్రెస్ మహాసభకు తాత్కాలికంగా యిచ్చారు.

ఈ శిబిరం ప్రాచీనమైన భాండగిరి గుహలకు ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ 1948లో శంకుస్థాపనచేసిన ఒరిస్సా నూతన రాజధాని నగరానికి మధ్యస్థంలో వుంది. ఈ శిబిరాన్ని సకాలంలో పూర్తి చేయటానికి అయిదువేలమంది స్పెషలుకు పనివారు నవంబర్ 15 నుంచి రాత్రింబగళ్లు సతమతమైనారు. అసంఖ్యాకమైన కాంగ్రెస్ పతాకలు యీ శిబిరం అంతటా రెపరెపలాడుతుండగా యిప్పుడు ప్రవేశం అత్యంత రమణీయంగా తయారైంది.

జనవరి 5 మధ్యాహ్నం 3 గంటలకు ప్రత్యేక రైలులో యిక్కడికి చేరుకుంటున్న కాంగ్రెస్ నూతన అధ్యక్షుడు శ్రీ కామరాజ్ రాజధాని నగరానికి ప్రక్కగా తయారు చేయబడిన కొత్తరైలుస్టేషన్‌వద్ద దిగుతారు. తర్వాత రైల్వే రాత్రింబగళ్లు పనిచేసి 50 రోజుల్లో యీ స్టేషన్‌నుపూర్తి చేశారు.

కాంగ్రెస్ అధ్యక్షుని దీంగేంపు, గోపబంధు నగర్‌లో ప్రవేశించేముందు అత్యంత మనోజ్ఞంగా అలంకరించబడిన ఆరుద్వారాలను అధిగమించవలసి వుంటుంది. రైలుస్టేషన్‌కు మూడుమైళ్లదూరంలోవున్న గోపబంధుదాస్ గేటువద్ద వూరేగింపు ఆగిపోతుంది. కాంగ్రెస్ అధ్యక్షుడు గేటువద్దకు చేరుకోవటంలోనే అక్కడ ప్రతిష్ఠించబడిన స్వర్గీయ గోపబంధుదాస్ విగ్రహానికి పూలమాల వేస్తారు.

తరువాత, ఖద్దరుతో కాంగ్రెసు అధ్యక్షునికి నిర్దేశింపబడిన వసతిగృహంవద్దకు ఆయనను తోడ్కొని పోతారు.

మహాసభకు 3-5 లక్షలమధ్య జనం హాజరు కాగలరని అశిస్తున్నారు.

ఈ సందర్భంలో ఏర్పాటుచేయబడుతున్న ఖాదీ, గ్రామపరిశ్రమల ప్రదర్శనకు కేంద్ర మంత్రి శ్రీ నిత్యానంద కనుంగో ప్రారంభోత్సవంచేస్తారు.

ప్రతినిధులు తదితరప్రదేశములు చుయోగార్థం ప్రభుత్వరవాణాసంస్థ, ప్రభుత్వ ప్రోత్సాహంగల ఒరిస్సా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీలు 52 కొత్తబస్సులుకొని, కాంగ్రెస్‌కు బాడుగకు యిచ్చివున్నాయి.

కార్యక్రమం

కాంగ్రెస్ మహాసభ తాలూకు విభిన్నమైన వేళలకు నిర్దేశింపబడిన కార్యక్రమంప్రకారం, జనవరి 6 వ తేదీ ఉదయం 9 గంటలకు పతాకావిష్కరణ జరుగుతుంది. అదేరోజు ఉదయం 9-30 నుంచి 12-30 వరకు కార్యవర్గం సభ్యులంతా విరుద్ధ నివేదికలను చేరే నమర్పించడం తగదన్న నిర్ణయానికి వచ్చినట్లు విశదం అవుతున్నది. అందుపల్ల పని అంశాన్నిగురించి అయినా కమిషన్ సభ్యులలో అభిప్రాయ భేదాలు అంటూవున్నట్లయితే వాటిని నివేదిక పాఠంలోనే చేర్చొనడం జరుగుతుంది. సిఫార్సులుమాత్రం ఏకగ్రీవమైనవిగా వుంటాయి.

ఈ కమిషన్‌వారు సమర్పించే ఏకగ్రీవపు సిఫార్సులను ప్రభుత్వము వెంటనే ఆమోదించి అమలు జరుపుతుందని కార్మిక మంత్రి శ్రీ సంజీవ సూచించారు. [ఐ. పి. ఐ.]

బోనస్ కమిషన్ చే ఏకగ్రీవపు సిఫార్సులు

న్యూఢిల్లీ, జనవరి 4: బోనస్ కమిషన్ నివేదిక బహుశా ఏకగ్రీవమైనదిగా వుండవచ్చునని తెలుస్తున్నది. ఈ నివేదికపై జనవరి 18 న సంతకాలు జరుగుతాయని, 20 వ తేదీన అది ప్రభుత్వానికి సమర్పించబడవచ్చునని గూడా తెలుస్తున్నది.

డిసెంబరు 30, 31 తేదీలలో ఈ కమిషన్ బొంబాయిలో సమావేశం జరిగింది, అప్పుడు ఈ నివేదిక ఏకగ్రీవంగా వుండేట్లు చూచుకోవాలని, ఏకగ్రీవమైన సిఫార్సులను చెయ్యాలని వీరు నిశ్చయించుకున్నట్లు తెలియవస్తున్నది.

ఈ సమావేశంలో జరిగిన చర్చలనుబట్టి చూస్తే అందులోని

తగాదాల పరిష్కారంలో జలప్రయోగానికి స్వస్తి

ఒప్పందం చేసుకోవాలని క్రుశ్చేవ్ సందేశం: నూతన దృక్పథం అవసరమని సూచన

మాస్కో, జనవరి 3: అంతర్జాతీయ వాతావరణంలో ప్రశాంతత సాధించేందుకు నూతనమైన దృక్పథాన్ని, ధోరణిని, ప్రదర్శించాల్సిన ఆవశ్యకత కలదని రష్యా ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ వివిధ దేశాలప్రభుత్వాలకు ఇచ్చిన సందేశంలో పేర్కొన్నారు. ఇందుకుగాను ప్రాదేశిక, లేదా సరిహద్దు తగాదాల పరిష్కారంలో బలప్రయోగాన్ని నిరసిస్తూ ఒక ఒప్పందం చేసుకోవాలని సూచించారు.

అందులో ఇంకా ఇలా వున్నది.

"ఇట్టి ఒప్పందం మూలంగా ఉద్రిక్తత సడలింపుకుగల అవరోధం తొలగిపోగలదు. పైగా రాజ్యాలమధ్య పరస్పరం విశ్వాసం పెంపొందడానికి తగిన పునాదిని ఏర్పరచినట్లవుతుంది. పక్కస్థాయికిచ్చిన అంతర్జాతీయ సమస్యలపై ఒప్పందం కుదుర్చుకునేందుకు ప్రయత్నం కొనసాగగలదనే మా ప్రభుత్వం విశ్వాసం. ఈ సమస్యలతో బాటుగా ముఖ్యాంశాలు బందాలి."

"దేశాల ప్రస్తుత పరిహార్థుల మార్పుకు బలప్రయోగానికి దిగబోమని ఆయాదేశాలు ప్రతిజ్ఞచేయాలి. రాజీలు ఆర్థిక పరిస్థితి ముఖ్య ఉద్దేశాలు మనస్సులో పెట్టుకుని దేశాలకు చెందిన ప్రాంతాలపై దాడి, దండయాత్ర, పైనికి ఆక్రమణ వంటివి ప్రత్యక్షంగాని పరోక్షంగానైనా జరుపరాదు. సాంఘిక, ప్రభుత్వ వ్యవస్థల లేదాలుగాని రాజ్యాలకు గుర్తింపు నిరాకరణగాని, దౌత్య సంబంధాలు లేకపోవడంగాని, సాకుగా తీసుకుని ఇతరదేశాల ప్రాంతాలను కబళించేసుకునే ప్రయత్నం ఏ రూపంలోనూ చేయరాదు. ప్రాదేశిక తగాదాలన్నీ శాంతియుత చర్చలు, సంప్రతింపులు, మధ్యవర్తి రాజీ, వగైరా పద్ధతులద్వారా సమితి ప్రణాళిక కనుగుణంగా పరిష్కరించుకోవాలి. ఇందుకు అందరూ అంగీకరించడంద్వారా అంతర్జాతీయ సంబంధాలు క్రమపద్ధతిలో రూపొందగలవని మా ప్రభుత్వం భావిస్తోంది. ఇలా జలప్రయోగాన్ని నిరసించే ఒప్పందం చేసుకున్న ఫలితంగా ఏర్పడిన పరిస్థితుల్లో ఇతర ముఖ్య అంతర్జాతీయ సమస్యల పరిష్కారం కూడా సులభమవుతుంది. నిరాయుధీకరణ సమస్యకు కూడా ఇదే సూత్రం వర్తిస్తుంది."

"పెద్దదేశాల సంయుక్త కృషి ఫలితంగా ఇటీవల అంతర్జాతీయ ఉద్రిక్తత తగ్గింపు కొంతమేరకు సాధ్యమయింది. కనుక ప్రజల భవిష్యత్తు క్షేమంగా వుండేందుకుగాను మరోయుద్ధం రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవలసిన బాధ్యత అన్నిదేశాల ఉన్నత పాలకవర్గాలపైన వున్నది. సార్వత్రిక, పూర్తి నిరాయుధీకరణ సమస్య పరిష్కారానికై నిరంతరం కృషిచేస్తూనే వివిధరాజ్యాలమధ్య ఘర్షణలను, ఉద్రిక్తతలకు బలాన్ని తొలగించడానికి మన కృషిని ద్విగుణీకృతం గావించాలి."

"అసలు సరిహద్దులు, కొన్నిప్రాంతాలు, పికనక్షవాదనలు, గురించే యిలా ప్రమాదకరమయిన తగాదాలు, ఘర్షణలు ఉత్పన్నమవుతున్నవి. వీటిలో ముఖ్యమయినది తైవాన్. ఇది ప్రాచీనకాలం నుంచీ చైనా అంతర్భాగం. అక్కడినుంచి అమెరికన్ సైన్యాలు తరలిపోవాలి. నేనాని కిరిచేస్తాడో చైనాలో చేరిపోవలసింది. వరాయిరాజ్యం జోక్యం వుండకపోయినట్లయితే."

"మనకు సంబంధిన రాజ్యాలు తమకు రాయిన ప్రశ్నలకు కోరడం న్యాయమైనదే. ఇంకా వలసలుగానే ఉన్న ప్రాంతాలను కూడా ఇదంతా వర్తిస్తుంది."

కెనెడీ చివరగ్రంథం

న్యూయార్క్, జనవరి 4: అధ్యక్షుడు శ్రీ కెనెడీ తుది గ్రంథం రేపు మే నెలలో ప్రచురణకుగాను సిద్ధం చేయబడుతున్నది. "దిబర్డెన్ అండ్ దిగ్లోరీ" అని ఆగ్రంథంపేరు. శ్రీ కెనెడీ ఉపన్యాసాలు ప్రకటనలు ఇందులో పొందుపరచ బడుతున్నాయి.

అధ్యక్షుని ప్రత్యేక రైలు

మదరాసు సెంట్రల్‌నుంచి ప్రయాణం

మదరాసు, జనవరి 4: కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ కె. కామరాజ్, మద్రాసు రాష్ట్రానికి చెందిన 500 మంది ప్రతినిధులతో యీ తెల్లవారుఝామున 2 గంటలకు ప్రత్యేక రైలులో భువనేశ్వర్‌కు బయలుదేరి వెళ్లారు.

మదరాసు ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం, కేంద్ర ఉక్కు గనులు, భారీ ఇంజనీరింగ్ వ్యవహారాల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం, రాష్ట్ర మంత్రులు శ్రీయుతులు ఆర్. వెంకట్రామన్, పి. కక్కన్, వి. రామయ్య, ఎస్. ఎస్. ఎస్. మద్రాడియార్, జి. భూనరహన్, ఎస్. ఎం. వి. మణిక్. భువనేశ్వర్ కాంగ్రెస్‌కు హాజరవుతున్న ప్రముఖులో వున్నారు.

తమిళనాడు కాంగ్రెస్ సంఘం అధ్యక్షుడు శ్రీ ఆర్. కృష్ణస్వామి నాయుడు, కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. పి. మాధవన్ నాయర్‌లు గూడా యీ రైలులో వెళ్లారు.

మొదటి తరగతి, మూడవ తరగతులలో గూడిన యీ రైలులో ప్రతి పెట్టెను కాంగ్రెస్ పతాకలతో అలంకరించారు. శ్రీ కె. కామరాజ్ అధి వసించిన పెట్టెపైన "కాంగ్రెస్ అధ్యక్షుని ప్రత్యేక రైలు" అని వ్రాయబడివున్న పెద్ద పతాకకట్టారు.

మిగతా బృందంతో పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు, అదితర కాంగ్రెస్ కార్యకర్తలు వున్నారు.

సెంట్రల్ స్టేషన్‌లో ఈ ప్రత్యేక రైలు నిలిపి వుంచబడిన ఏడుగురెంబరు ప్లాట్‌ఫారం, అనేకమంది కాంగ్రెస్‌వాదులతోను రైల్వే ఉద్యోగులతోను క్రిక్కిరిసిపోయింది. గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటుచేయబడ్డది.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, యితర మంత్రులు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌సంఘం అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ప్రభృతులు, దాదాపు శ్రీ కామరాజ్ బృందాన్ని కలుసుకుంటారు. ఇంకా, పలువురు ప్రతినిధులు, కాంగ్రెస్ మహాసభకు పోవటానికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌సంఘం, తెలంగాణ స్టేషన్లవద్ద యీ బృందానికి స్వాగతసత్కారాలు, భోజన సదుపాయాలు ఏర్పాటు చేసింది.

బరంపురంవద్ద ఉత్కళ ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం, విరికి ఆతిథ్యమిస్తుంది.

కాంగ్రెస్ అధ్యక్షుని ప్రత్యేక రైలు, జనవరి 5 మధ్యాహ్నం 3 గంటలకు నిలిగా డోలేంపు సమయానికి భువనేశ్వర్ చేరుకుంటుంది.

తమిళనాడులో కామరాజ్ 3 వ కాంగ్రెస్ అధ్యక్షుడు

మదరాసు, జనవరి 4; భువనేశ్వర్‌వద్ద జరుగుతున్న 68 వ కాంగ్రెస్ సభను అధ్యక్షత వహించనున్న శ్రీ కామరాజ్, కాంగ్రెస్ అధ్యక్ష పీఠాన్ని అలంకరించిన తమిళులలో మూడవవారు.

లోగడ 1920 లో జరిగిన నాగపూర్ కాంగ్రెస్‌కు శ్రీ సి. విజయరాఘవాచారి 1926 లో జరిగిన గౌహతి కాంగ్రెస్ మహాసభకు శ్రీ ఎస్. శ్రీనివాస అయ్యంగార్ అధ్యక్షత వహించివున్నారు.

శ్రీ కామరాజ్ తన అధ్యక్షోపన్యాసాన్ని తమిళంలో చేస్తారు. కాంగ్రెస్ అధ్యక్షోపన్యాసం భారతీయ భాషలో చేయబడటం యిదే ప్రథమం. వెనుకటి అధ్యక్షులందరూ ఆంగ్లంలోనే ప్రసంగాలు చేసివున్నారు.

శ్రీ కామరాజ్ 1903 జనవరి 15 న జన్మించారు. స్థానిక పాఠశాలలో విద్యాభ్యాసం ముగించిన తరువాత 1920 లో కాంగ్రెస్ ఉద్యమంలో చేరారు.

25 సంవత్సరాలలో ఆయన ఆరుసార్లు జైలుశిక్ష అనుభవించి 3 నెలరోజులు జైల్లో గడిపారు.

1946 లో రాష్ట్రశాసనసభకు ఎన్నికైనారు. 1951 లో పార్లమెంటుకు ఎన్నికయినారు. కాని మదరాసు ముఖ్యమంత్రి పదవిని స్వీకరించేందుకుగాను వెంటనే తన సభ్యత్వానికి రాజీనామా చేశారు.

1954, 57 ఎన్నికల్లో తిరిగి రాష్ట్రశాసనసభకు ఎన్నికైనారు. గత సెప్టెంబర్ నెలరు ముఖ్యమంత్రిగా పని చేశారు. తరువాత పార్టీని పటిష్ఠం చేయటానికి తాదుగ్యంగా రూపొందించిన పథకాన్ని అనుసరించి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు.

అధ్యక్షుని ప్రత్యేక రైలు

మదరాసు సెంట్రల్‌నుంచి ప్రయాణం

మదరాసు, జనవరి 4: కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ కె. కామరాజ్, మద్రాసు రాష్ట్రానికి చెందిన 500 మంది ప్రతినిధులతో యీ తెల్లవారుఝామున 2 గంటలకు ప్రత్యేక రైలులో భువనేశ్వర్‌కు బయలుదేరి వెళ్లారు.

మదరాసు ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం, కేంద్ర ఉక్కు గనులు, భారీ ఇంజనీరింగ్ వ్యవహారాల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం, రాష్ట్ర మంత్రులు శ్రీయుతులు ఆర్. వెంకట్రామన్, పి. కక్కన్, వి. రామయ్య, ఎస్. ఎస్. ఎస్. మద్రాడియార్, జి. భూనరహన్, ఎస్. ఎం. వి. మణిక్. భువనేశ్వర్ కాంగ్రెస్‌కు హాజరవుతున్న ప్రముఖులో వున్నారు.

తమిళనాడు కాంగ్రెస్ సంఘం అధ్యక్షుడు శ్రీ ఆర్. కృష్ణస్వామి నాయుడు, కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. పి. మాధవన్ నాయర్‌లు గూడా యీ రైలులో వెళ్లారు.

మొదటి తరగతి, మూడవ తరగతులలో గూడిన యీ రైలులో ప్రతి పెట్టెను కాంగ్రెస్ పతాకలతో అలంకరించారు. శ్రీ కె. కామరాజ్ అధి వసించిన పెట్టెపైన "కాంగ్రెస్ అధ్యక్షుని ప్రత్యేక రైలు" అని వ్రాయబడివున్న పెద్ద పతాకకట్టారు.

మిగతా బృందంతో పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు, అదితర కాంగ్రెస్ కార్యకర్తలు వున్నారు.

సెంట్రల్ స్టేషన్‌లో ఈ ప్రత్యేక రైలు నిలిపి వుంచబడిన ఏడుగురెంబరు ప్లాట్‌ఫారం, అనేకమంది కాంగ్రెస్‌వాదులతోను రైల్వే ఉద్యోగులతోను క్రిక్కిరిసిపోయింది. గట్టి

బ్యారను పొగాకు క్యూరింగులో రైతు తీసుకోవలసిన జాగ్రత్తలు:

1. ఆకు బాగా పండుకు వచ్చినతరువాతనే విలువనరెలు. ఇట్లు చేసిన ఎక్కువభాగము మంచి గ్రేడుపొగాకు దిగుబడివచ్చును. పనికరాదు. నీరిట్టు ఉన్నతి దారులకునమ్మతుంది.
2. ఆకు నిరువు నాము అయిన తరువాతనే కొమ్ము కొట్టవలెను.
3. నిరచిన ఆకును బ్యారనులో లోడు చేసేటప్పుడు మట్టి, దుమ్ము తగలకుండా జాగ్రత్త తీసుకొనవలయును. పచ్చి ఆకును బంధాలలో తీసుకొని వచ్చేటప్పుడు త్రొక్కరాదు.
4. బ్యారనులో అరంజి రంగు కోసము ఎక్కువ కాలము అంటే 150—160 డిగ్రీల సెంటిగ్రేడు వరకు ఉంచరాదు.
5. క్యూరింగు పనులలో దించరాదు.
6. సహజమైన నెమ్ముతో మంచెయందు మాగిన పొగాకు శ్రేష్ఠమైనది. ఇట్టి పొగాకుకు మంచి ధర వస్తుంది.
7. నీటితో స్నేహి చేసిన పొగాకు చెడిపోవును. నీటిట్టు ఉన్నతి దారులు దీసికొనుటకు అంగీకరించరు. ద్వారపుమ్ములు కొనరు. అట్టి చేయు రైతులు నష్టపడుదురు. కాబట్టి పొగాకును ఏ పరిస్థితులలోను, ఏ సమయమునందును నీటితో స్నేహి చేయరాదు.
8. ఒక ఏరియా పొగాకును మరియొకఏరియాపొగాకుతో కలుపరాదు.
9. మేలురకము పొగాకును పండించిన ఎల్లప్పుడూ మంచి ధర వస్తుంది.

ఇట్లు, రైతు శ్రేయోభిలాషి,
ది ఇండియన్ టుబాకో అసోసియేషన్, గుంటూరు.

ఆలోచించండి

ఈ ఉపద్రవాన్నిగురించి బాగా ఆలోచించండి
మన స్వాతంత్ర్యానికి, ప్రజాసామ్య జీవిత విధానానికి ముప్పు వాటిల్లినది.
ఐక్యతను, స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోండి

DA 63/E 20

ఈ వర ప్రముఖులు

[illegible]

Oriental Photo Art Studio, UrbanBank Road, Berhampur (Ganjam-Orissa.)

P.U.C. H.S.C; S.S.L.C; and Matric Pass or fail(boys&girls) నెలకు 120 రూపాయల చొప్పున [illegible] Principal, B. T. & T. T. College, Brodipet, Guntur-2.

డిసెంబరు ఎండులు, పవర్ కేబిల్ బేటింగ్ వాజిల్సు రీ కండిషన్ చేయుటలో అనుభవము కల వనివారు కావలెను. ఎండబాయము అనుభవమున్నది, ఎండబీతము కావలసినది మొదలగు వివరములతో తెలియచేయవలెను. బాక్సు నెం. 50, C/o ఆంధ్రపత్రిక, నుద్రాసు-1.

హోమియో వైద్యము, పేటెంటుమందులు, ఇంజెక్షన్లు, డైల్యూషనులు వగైరా ప్రచారము చేయుటకు అర్హులైన అర్జులు కావలెను. American Research, P. B. No. 195, Calcutta-1.

మద్రాస్ సోషియల్ & కల్చరల్ అకాడమి (రిజిస్టర్డు) 5-1-64 ఆదివారం సా॥ 6-15 కు [illegible] విశ్వనాధన్ రామమూర్తి & పార్టీ ఎ.ఎల్.రాఘవన్ – ఎల్.ఆర్.రాజ్యశ్రీ పి.బి.శ్రీనివాస్-పి. సుశీల సరికొత్త సినిమా సంగీతకచ్చేరి అధ్యక్షుడు: శ్రీ వి.నాగయ్య శ్రీ కనిజ్జర్ కల్లదాస్ పాల్గొందురు. టిక్కెట్లు: రు. 15, 10, 5, 3, 2 ఉ॥ 9 నుండియే ప్లానులు పోలువద్దనిర్దము

మైకాగనుల కార్మికుల సంక్షేమ నిధి (ఆంధ్రప్రదేశ్) నెల్లూరు

I-వ గ్రేడు అసిస్టెంటు సర్జన్లు నలుగురు కావలెను. ముఖ్యఅర్హతలు: ఎం. బి., బి. ఎస్., డి. ఎం.&ఎస్. మరియు ఎల్.ఎం.పి. డిగ్రీకలవారు కావలెను. స్త్రీలుకూడా అర్హులు. ఎం. బి., బి. ఎస్. డిగ్రీకల అభ్యర్థులకు జీతము స్కేలు: రు. 325-25-500-30-590-ఇబి-30-800 మరియు నాన్ ప్రాక్టీసింగ్ అలవెన్సులకును జీతములో 25 శాతము మినహా రు. 150 కి తగ్గకుండాను రు. 400 కు మించకుండాను యివ్వబడును. ఉద్యోగులు కాల్స్-II గెజెటెడ్‌కు సమానము. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆమోదమునకు లోబడి ఉద్యోగములో నియమింపబడుదురు. డి.ఎం.ఎస్. & ఎల్.ఎం.పి. [illegible] (కొత్త అర్జీదార్లు, దివ్యాంగులవారి మార్పు తీసుకొనబడును.) – మరియు 30-6-59 తేదీగల కేంద్రప్రభుత్వమువారి ఉత్తర్వులు మరియు అప్పటికప్పుడుమార్పులు ప్రకారం పి. పి. యు. నాన్-ప్రాక్టీసింగ్ అలవెన్సుల క్రింద నెలకు రు. 50 ఇన్సు యివ్వబడును. పి.యు.ఎస్. మరియు ఎల్. ఎం. పి. అభ్యర్థులు యూనియన్ పబ్లిక్ సర్వీస్‌కమిషన్ అభ్యర్థులు వేరువరకు వారి ఉద్యోగములు పొందుటగాన తాత్కాలికముగా వరిగణింపబడుదురు. ఒకరికంటె యెక్కువమంది భార్యలు బ్రతికి వుంటే వారున్ను, భార్యగలిగియున్న పురుషుని వివాహమాడిన స్త్రీయు యీ ఉద్యోగములకు అర్హులుకారు. వయస్సు: ఉద్యోగములోనియమింపబడునాటికి 45 సం॥ లకు మించియుండరాదు. ఈ వయస్సులోపున్న, అర్హులైన అభ్యర్థులు రాకున్నచో యీ వయోపరిమితి సడలింపవచ్చును. వ్యక్తిగతముగ యెక్కువ యోగ్యతలుగల అభ్యర్థులకు ఎక్కువప్రారంభ జీతముకూడా లభించుటకు అవకాశములుగలవు. ప్రస్తుతము ఉద్యోగము చేయుచుండువారు వారి పైఅధికారులద్వారా దరఖాస్తు చేయవలెను. అభ్యర్థులు తెల్పిన సాదాకాగితముమీద రూపు దిగువ వివరములతో దరఖాస్తు చేయాలి:
1. అభ్యర్థి పేరు (పెద్ద అక్షరములు)
2. తండ్రిపేరు
3. పుట్టిన తేది
4. స్త్రీ లేక పురుషుడు
5. అభ్యర్థి పెళ్ళయ్యాడు రుండము/లేక పెళ్ళయ్యాడు లేక ఎలుగుడో దేనికెందిన వారు?
6. ప్రస్తుతపు చిరునామా.
7. విద్యార్హత.
8. వృత్తి/సాంకేతిక అర్హతలు.
9. ప్రస్తుతము ఉద్యోగము చేయుచున్నారా? ఎక్కడ?
10. ఉద్యోగము చేయుచున్నచో వారి అధికారి ద్వారా దరఖాస్తు పంపబడుచున్నదా?
11. ఉద్యోగముచేయుచున్న, వెనుకటి అనుభవము తెలుపవలెను.
12. ఆమె/అతడు ఏ పరిస్థితులలో వెనుకటి ఉద్యోగములు వదలిపెట్టినది.
13. ఆమె/అతడు వెనుకటి ఉద్యోగములో సంపాదించిన వేతనము తెలుపవలెను.
14. పోరబడిన అర్హతలచంటె యేమైన యెక్కువ అర్హత లున్నవా.
15. ఉత్తరప్రత్యుత్తరాలు పంపవలసిన చిరునామా.

15-1-1964 తేదీలోగా దరఖాస్తులు తిరుగులేకుండగా రిజిస్టర్డుపోస్టులో 9"×4" సైజు కవరులోపెట్టి, కవరుమీదస్పష్టముగా "అప్లికేషన్ ఫార్ ది పోస్ట్ ఆఫ్ అసిస్టెంటు సర్జన్ గ్రేడ్-I" అని వ్రాసి ఛేర్మన్‌గారి పేరట పంపవలెను. అభ్యర్థులు ఇంటర్వ్యూకు పిలువబడినయెడల స్వంత ఖర్చులతో హాజరుకావలెను. DA-6(63)/63

ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ

కార్యవర్గ సమావేశ నిర్ణయం

నిడుదవోలు, జనవరి 4 : రాజ్యాంగం 17 వ సవరణను వ్యతిరేకించి సత్యాగ్రహోద్యమాన్ని నాయిదామేస్తూ ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ కార్యవర్గ సమావేశం నిర్ణయించింది.

రెండురోజులు జరిగిన కార్యవర్గ సమావేశం నిన్న ఇక్కడ ముగిసినది. సమావేశానికి అఖిలభారత స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. జి. రంగా అధ్యక్షతవహించారు. ఫిబ్రవరి 1,2 తేదీలలో నెల్లూరులో జరుగనున్న అఖిలభారత స్వతంత్రపార్టీ మహాసభ రాజ్యాంగం 17 వ సవరణపై చేసే నిర్ణయానికై వేచి చూడవలసిందని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. ఆర్. మసాని ఇచ్చిన సలహాకు స్పందించి నిర్ణయం రేపుకోవడమైనదని ఒక తీర్మానాన్ని కార్యవర్గ సమావేశం ఆమోదించింది. సత్యాగ్రహోద్యమానికి చేసిన సన్నాహాల్నిగూర్చి, రాజ్యాంగం 17 వ సవరణదిల్లు బలంగల పంట్రాలు ఉత్పత్తుల, ఆదనపు భూమి కొన్నా చట్టం, భూమి లేనివారికు బంజరు భూముల పంపిణీలో జమీందారులకు రాలకున్నంగా లేకంగా ప్రజలను సత్యాగ్రహానికి సన్నద్ధం చేయడంలో ఆంధ్ర కిసాన్ సమ్మేళన్ కృషిని గూర్చి నిర్దేశించు కేంద్ర అర్జన్ వైజింగ్ కమిటీకి పంపడానికి సమావేశం నిర్ణయించింది.

బెంగుళూరు మహాసభ అనంతరం తూర్పు గోదావరిలో రాష్ట్రీ స్వతంత్రపార్టీ మహాసభను జరిపేందుకు కార్యవర్గ సమావేశం నిర్ణయించింది. బెంగుళూరులో శ్రీ రాజగోపాలాచారి, శ్రీ ఎన్. జి. రంగాగార్లతో సంప్రతించి మీదట రాష్ట్రపార్టీ మహాసభ తేదీలను నిర్ణయించడానికి అధ్యక్షునికి అధికారము యివ్వబడినది.

కళాకారునికి ఆర్థిక సహాయం

నెలకు రు. 15 చొప్పున విద్యాశాఖ మంజూరు

తెనాలి, జనవరి 4 : సాహిత్యం కళలలో ప్రముఖులైన వారికి ఆర్థికసహాయం చేసే పథకం క్రింద రాష్ట్రప్రభుత్వ విద్యాశాఖ తెనాలి వాస్తవ్యుడు శ్రీ చింతాడ వీరరాఘవాచారికి నెలకు రు 15ల చొప్పున అందచేస్తును మంజూరు చేసింది. శ్రీ వీరరాఘవాచారి కళాకారుడు; సువర్ణశిల్పి.

జీవించాలంటే...

కుమారవిజయ కళాసమితివారు 'జీవించాలంటే' అనే సాంఘికనాటకాన్ని నుద్రాసు సౌందర్యమహాలులో జనవరి 5 సాయంత్రం ప్రదర్శిస్తారు. నాటకరచయిత శ్రీ మల్లాది సత్యనారాయణ.

మెడికల్ రిజిస్ట్రేషన్

కొద్ది సమయం మాత్రమే గలదు.

Govt. of West Bengal మెడికల్ రిజిస్ట్రేషన్ మా ద్వారా సులభంగా పొందు వీలాటుగలదు. వివరములకు Rs. 2 నంపండి. డా॥ డి. హనుమంతరావు, (R.M.P.) 1767, మహంకాళి స్ట్రీటు, సికింద్రాబాదు.

వైద్యము

నర్యుయుందా? డా॥ మూరత్‌కర్ "అంటి స్టామర్‌సెట్" నాటి చక్కగా మాట్లాడుడం. అదేకులు లాభవచ్చారు. Ramakant Bros, 480 Shanwarpeth, Poona-2. ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయవలెను.

మోటారు మాన్యుయల్

మెకానికల్ భాగము రు. 6, ఎలెక్ట్రికల్ భాగము రు.6,స్టీమ్‌ఇంజన్ డ్రైవింగ్ రు.5, ఆయిల్ ఇంజన్ డ్రైవింగ్ రు. 5, మెకానిక్స్ గైడ్ రు. 5. అన్నియు తెలుగు పుస్తకములు. కోట యజ్ఞరామశర్మ,ఎం.ఇ., చింతగుంటపాలెం, బందరు పోస్టు. (కృష్ణాజిల్లా)

చెండరు నోటీసు

ప్రొద్దుటూరు మునిసిపాలిటీ

ఈ దిగువ కమువరివిన్నవాటిని సరఫరా గావించుటకుగాను సీలువేసినకెండర్లు 10-1-64 తేదీ సా॥ 4 గంటలలోగా కమీషనరుగారికి చేరునట్లు గా [illegible] కెండర్లు ఆ రోజు సా॥4 గంటలకు తెరువబడును. కెండరుదారులు ఆసమయమునకు శాంపిల్స్‌తోసహా హాజరుకావలెను.

సరఫరా గావించవలసినవి

118 – 8 గజముల చీరెలు – 60 వెండరు
118 – గజముల రవికగుడ్డ

కుట్టుకూలి

ఒక్కొక్క రవికకు గుండీలు, దారముతో సహా ఎంతకు కుట్టగలుగునది తెలియజేయాలి.

బిపిన్‌చంద్ర,
మునిసిపల్ కమిషనర్, ప్రొద్దుటూరు.

సూళూరుపేట పంచాయితీ

కెండరు నోటీసు

ఈ క్రింద చూపిన వస్తువులు సప్లయి చేయుటకు సూళూరుపేట పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారిచేగాని లేక వారిలోనుండి పొందినవారిచేగాని 10-1-64 తేది శుక్రవారము ఉ॥ 10 గం॥ల వరకు సీలు వేసిన కెండర్లు తీసుకొనబడును. లేదే రోజు టి॥ 10½ గంటలకు హాజరైన కెండరుదారుల ఎదుట కెండర్లు తెరువబడును. ప్రతి కెండరు సరియైన డిపాజిట్టు చట్టాన రశీదుతో పంపవలయును.

వివరములు	డిపాజిట్టు
1. స్పేసనరీ సామానులు సప్లయి. ...	రు. 20/–
2. మీనియల్ సిబ్బందికి కుట్టిన దుస్తులు మరియు చీరలు మొత్తమును సప్లయి. ...	20/–
3. గోడ గడియారములు (కెండు)	5/–
4. టవర్ క్లాక్ (ఒకటి) ...	25/–
5. చెత్త నిలువచేయు తొట్టెలు (Cement DustBins)(20)	15/–
6. Hand driven Night Soil Carts (2) ...	15/–

వేలము నోటీసు

ఈ క్రింది వస్తువులు పంచాయితీ ఆఫీసు ఆవరణములో లేది 17-1-64 శుక్రవారము సా॥ 4 గంటలకు బహిరంగముగా వేలం వేయబడును. వేలంలో పాల్గొనదలచిన వ్యక్తి ఒక్కరు సరియైన డిపాజిట్టుకట్టి పాల్గొనవలయును.

వివరములు	డిపాజిట్టు
1. జాన్‌పూజి వీధి మరియు కచ్చేరి వీధుల కూడలిలోగల టవర్ క్లాక్ (ఒకటి)	25/=
2. ఇనుపపెట్టె (Iron Safe) (ఒకటి) ...	15/–

మిగిలిన వివరములు ఆఫీసు పనివేళలలో తెలుసుకొనవచ్చును.

(సం) జె. జయగోపాల్,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
పంచాయితీ కార్యాలయము,
సూళూరుపేట.
తెల్లూరు జిల్లా
2-1-64



గుంటూరులో జరిగిన నాటకపోటీలలో ఉత్తమనటులుగా ఎన్నికైన శ్రీ వై. బలరామశాస్త్రి, శ్రీ బుర్రా సుబ్రహ్మణ్యశాస్త్రి గార్లకు తెనాలిలో సన్మానం జరిగింది. వేదికమీద శాలువతో కూర్చున్నవారు శ్రీ బలరామశాస్త్రిగారు. చివర కూర్చున్నవారు శ్రీ త్రిపురారిభట్ట వీరరాఘవస్వామిగారు.

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, జనవరి 4. శ్రీ కొత్వారు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు.

1. సన్నబియ్యం	75/83
2. దొడ్డబియ్యం	55/56
3. అక్కులబియ్యం	56/67
4. నంబరు19 బియ్యం	55/60
5. గొటి బియ్యం	50/52
6. నెం. 24 బియ్యం	
7. ఎస్. కె. జే. బియ్యం	
8. కుసుమ బియ్యం	
10. ఢిల్లీదోగాలు బియ్యం	
11. తెల్ల జొన్నలు	46/52
12. దాసి జొన్నలు	36/45
13. పచ్చ జొన్నలు	36/37
14. పసుపు	140/181
15. కందులు	65/67.50
16. ఎర్రకందులు	56/60.25
17. పెసలు	55/69
18. మినుములు	60/64
19. లంకలు	
20. శనగలు	56/59
21. ఉలవలు	26/27
22. బెల్లము	68/80
23. మిర్చి	110/190
24. చింతపండు	40/80
25. ఉరి గడ్డ	24/29.31
26. గోధుమలు	65/70
27. సిరగోధుమలు	
28. కుక్క గోధుమలు	
29. కుసుమలు	47/49
30. నువ్వులు	105/145
31. [illegible] చిన్నవి	73/76
32. ఇల్లతి వప్పు పెద్దది	98/100
33. ఆముదాలు	61/62
34. వత్తి గింజలు	36/39
35. నూనె	17/17.25
36. పెద్ద కందివప్పు	92/94
37. చిన్న కందివప్పు	85/88
38. పొనరవప్పు	83/85
39. శనగ వప్పు	78/81
40. సీవ శనగ వప్పు	65/68
41. మినవప్పు	82.00
42. లంక వప్పు	65.00
43. ధనియాలు	78/88
44. ఇలాతికాయ	65/70

చర్చల వివరాలు

విజయవాడ, జనవరి 3 : జప్తు నోటీసులు జారీచేసేవరకు భూమి విక్రయాలు చెల్లింపవద్దనీ, గ్రామాధికారులు లేక స్థానిక రెవెన్యూ అధికారులనుండి డిమాండ్ నోటీసులను పూర్తివివరాలతో కోరవలసిందనీ రైతులకు ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ కార్యవర్గ సమావేశం విజ్ఞప్తి చేసింది.

ఈ సమావేశం నిన్న శ్రీ గౌతు లచ్చన్న అధ్యక్షతన ఇక్కడ జరిగినది. అఖిలభారత స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. జి. రంగా, రాష్ట్రపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. హనుమంతరావు, 15 మంది కార్యవర్గ సభ్యులు సమావేశానికి హాజరయ్యారు.

రాష్ట్రంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితిని, ఆదనపు భూమికొనుగోలు వ్యతిరేకంగా రాష్ట్రంలో జరువవలసిన సత్యాగ్రహాన్ని గూర్చి రాష్ట్ర స్వతంత్రపార్టీ కార్యవర్గం చర్చించింది. భరించశక్యముకాని, అన్యాయంగా విధించబడిన ఆదనపు భూమిపన్ను చట్టాన్ని వ్యతిరేకంగా తమ నిరసనను రైతులు సమోదు చేయాలని సమావేశము అభిప్రాయపడినది. వివిధ జిల్లాలలో జరుగుతున్న సత్యాగ్రహ సన్నాహాలగూర్చి, ప్రస్తుతపు రాజకీయ, ఆర్థిక పరిస్థితులగూర్చి కార్యదర్శి సమర్పించిన వివేచికను సమావేశం చర్చించింది.

శాసనసభ్యులలో స్వతంత్రపార్టీ సాయుధులుగా శ్రీమతి భారతిదేవి రంగాను కార్యవర్గము ఎన్నుకున్నది. పునర్నిర్ణయించబడిన కర్నూలు, అనంతపురం, కడపజిల్లాల స్వతంత్రపార్టీ సంఘాలనుకూడా సమావేశం ఆమోదించింది.

మంత్రుల కార్యక్రమాలు

హైదరాబాద్, జనవరి 3 : విద్యుచ్ఛక్తి, ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, పబ్లిక్‌వర్క్సుశాఖ అదనపు కార్యదర్శి శ్రీ జి. ఎ. నరసింహారావు రాష్ట్ర ఇరిగేషన్ మంత్రుల సమావేశములో పాల్గొనుటకు జనవరి 1వ ఢిల్లీ వెళ్ళారు.

వైజాగు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. నిజలింగప్ప నిన్న రాత్రి ఢిల్లీ వెళ్ళారు.

వెండిమార్కెట్

హైదరాబాద్, జనవరి 4: సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబర్‌బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు 4890.

1. వెండి 1కిలోగ్రాము రు. 245-00
2. వెండి 10 గ్రాములు రు. 2-50

రాజధాని వార్తలు

ఖాదీ గ్రామోద్యోగ భవన్

ధర్మాదాయ మంత్రిణిచే ప్రారంభం

హైదరాబాద్, జనవరి 3 : ధర్మాదాయ శాఖ మంత్రిణి శ్రీమతి టి. సదాలక్ష్మి నిన్న కాచిగూడా చౌరస్తాలో ఆంధ్రప్రదేశ్ ఖాదీ, గ్రామోద్యోగ మండలివారి 'ఖాదీ గ్రామోద్యోగ భవన్'కు ప్రారంభోత్సవము చేశారు. పరిశ్రమల మంత్రి డా. అక్కి శ్రీ నరసయ్య ఉత్సవానికి అధ్యక్షత వహించారు. అనేక సుందరికి జీవనోపాధి కల్పిస్తున్న ఖాదీరు పరిశ్రమ గూర్చి ప్రచారము గ్రామగ్రామానికి అంద జేయాలని శ్రీమతి సదాలక్ష్మి అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఖాదీ గ్రామోద్యోగ మండలి అధ్యక్షుడు శ్రీ పి. లిమ్మారెడ్డి మంత్రులకు స్వాగతము చెప్పారు. కార్యదర్శి శ్రీ నరేంద్రజీ సందర్శనము సమర్పించారు.

రాష్ట్రస్వర్ణ నియంత్రణ ఉద్యోగి

హైదరాబాద్, జనవరి 3 : పరిశ్రమల శాఖ డిప్యూటీ కార్యదర్శి శ్రీ యస్. కె. సేన్ రాష్ట్ర స్వర్ణ నియంత్రణ ఉద్యోగిగా పనిచేస్తారు.

ప్రధాన కార్యదర్శి పాయి పర్యటన

హైదరాబాద్, జనవరి 3 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. పి. పాయి జనవరి 7వ కాకినాడ వెళ్ళి 11వ తేదీన తిరిగి వస్తారు. వారు పూర్తిలేని రాయంలో సాధారణ పరిపాలనాశాఖలో అర్జంటుపనిని డిప్యూటీ శ్రమకారులు నిర్వహిస్తారు.

టి.ఎస్.యల్.సి. పరీక్షకు దరఖాస్తులు

హైదరాబాద్, జనవరి 2 : 1963 లక్ష్యంలో ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలో ప్యాసయి టి. ఎస్. యల్. సి. (సెకండరీ గ్రేడు లేదా టెనిక్ సీనియర్ గ్రేడు) పరీక్షకు 1964 మార్చిలో హాజరు కావలసిన వారు రుసుమును జనవరి 18లోగా ఖజానాలో చెల్లించి 25వ తేదీలోగా సక్రమ మార్గములో అందజేయాలని ప్రభుత్వ పరీక్షల కమిషనర్ ప్రకటించి ఉన్నారు. పరీక్షలు పాసయ్యే గ్రాడ్ విధానము ప్రకారము జరుగుతాయి.

రాజభవన్ వార్తలు

హైదరాబాద్, జనవరి 3 : ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి రాజభవన్‌లో ఇవాళ ఉదయం గవర్నరును కలుసుకున్నారు.

క్రీడారంగం:

ప్రభాకరరాజు బౌలింగ్ ప్రతిభ

అయిదు మదరాసు వికెట్లు కైవసం: దక్షిణ మండల రంజీ క్రికెట్

అనంతపురం, జనవరి 4 : ఆంధ్ర, నుదరాసుల నుధ్య నిన్న యిక్కడ ప్రారంభమైన దక్షిణమండల రంజీ ట్రాఫీక్రికెట్ మ్యాచిలో, నుదరాసు టాస్ గెల్చుకొని ఎనిమిదివికెట్ల నష్టానికి 353 పరుగులు చేసింది.

ఎస్. వి. ఎస్. నుంచి 136, ఎస్. డి. బల్లాల్ 70 పరుగులు సాధించటం, ఎడమచేతి స్పిన్నర్ ప్రభాకర రాజు 107 పరుగులిచ్చి అయిదు మదరాసు వికెట్లు కైవసం చేసుకోవటం నిన్నటి ఆటలో ముఖ్యంగా పేర్కొనదగి ఉన్నది.

కొత్తగా నిర్మించబడిన అనంతపురం జిల్లా స్టేడియంవద్ద యీ మ్యాచి జరుగుతున్నది.

అధ్యక్షుని XI బ్యాటింగ్

బెంగుళూరు, జనవరి 4: ఎం. పి. పి. పి. భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు అధ్యక్షుని XI కు మధ్య నిన్న యిక్కడ ప్రారంభమైన క్రికెట్ మ్యాచిలో వేదు లంచినేళకు అధ్యక్షుని జట్టు ఒకవికెట్ నష్టానికి 102 పరుగులు చేసింది.

మెహ్రా, పోద్దార్‌లు బ్యాటు చేస్తున్నారు. నిన్నటి మ్యాచిలో ఎం. పి. పి. మూడు వికెట్లకు ప్రకటించిన 272 పరుగులకు సమానంగా బోర్డు అధ్యక్షుని జట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌లో నష్టమేమీ లేకుండా 26 పరుగులు పాధించింది. ఎం. పి. పి. వైస్‌కెప్టెన్ స్టీవార్ట్ సెంచరీ సాధించటం ఆటలో విశేషం.

బ్రిటిష్ హాకీజట్టుపై పాటియాలా గెలుపు

పాటియాలా, జనవరి 3 : పాటియాలా జట్టు, 2-1 గోలులతో బ్రిటిష్ హాకీ జట్టును నేడిక్కడ ఓడించింది.

పాటియాలాకు ఇందర్‌జీత్‌సింగ్, సంతోష్ సింగులు గోలులు సాధించిపెట్టారు.

1963 అఖిల ఆసియా కుస్తీ ఛాంపియన్‌షిప్

మదరాసు, జనవరి 1: జనవరి మొదటి వారంలో నగరంలో ప్రారంభం అవుతున్న అఖిల ఆసియా కుస్తీ పోటీలో (1963) మహామల్లుడు కింగ్‌కాంగ్ సవాలును జయప్రదంగా ఎదుర్కొనటానికి శాయశక్తులా యత్నిస్తానని భారత కుస్తీరంగంయొక్క ఆశాజ్యోతిగా భావించబడుతున్న యువక పస్తాదు అజిత్‌సింగ్ హామీ యిచ్చారు.

ఈ పోటీల సందర్భంలో, మదరాసు స్పోర్ట్ సర్కిల్ అధ్యక్షులు శ్రీ పి. టి. సంపత్కుమారన్, డిశంబర్ 28 వ మైలాపూర్ ఉడ్‌లాండ్స్ హోటల్‌వద్ద ఏర్పాటు చేసిన పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ఆయన పై విధంగా ప్రకటించారు.

తన పరిమాణ సుప్రసిద్ధ నటీమణి అయిన శ్రీమతి జి. వరలక్ష్మిలోకలిసి అజిత్‌సింగ్ యీ గోష్ఠికి విచ్చేశారు.

ఆరంభంలో శ్రీ సంపత్‌కుమారన్, అధిధురుడు స్వాగతంచెప్పి వివిధ వస్తాదులను పరిచయంచేశారు. సిమ్మట ప్రముఖ నుల్లుడు కింగ్‌కాంగ్ మాట్లాడుతూ సుప్రసిద్ధ భారతీయ వస్తాదు సినీనటుడు అయిన దారాసింగ్, రణ్‌ధావా, టైగర్ జోగిందర్‌లుగూడా యీ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనమన్నట్లు వెల్లడించారు.

కుస్తీని, స్పర్థిగా స్వీకరించినప్పుడు కొంత ప్రకర్షణ, హింసగూడా అవసరమవుతాయన్నారు. ఈ విధమైన పోటీలలో నాస్తికులకు స్థానం లేదనే వాదాన్ని తాను అంగీకరించనన్నారు.

అఖిల ఆసియా కుస్తీపోటీలు, (1963) త్వరలో యిక్కడ ప్రారంభమైనప్పుడు మదరాసు మహానగరం, ఉన్నత స్థాయి కుస్తీని మరొకసారి దర్శించగలుగుతుంది.

ఈ సందర్భంలో సింహబలులలాంటి అనేక మంది వస్తాదులు మద్రాసు నగరంమీద 'దండయాత్ర'కు సన్నద్ధులగుదురు. ఈ వస్తాదులు ఎడుదాయం, సుప్రజలందరు కనుగొనుటకు కాగలదనటంలో సందేహంలేదు. ఈ పోటీలో పాల్గొనే భారతజట్టుల బృందానికి, వారతలేశం నిర్వహించిన అప్రియదర్శనులు అజిత్‌సింగ్ నాయకత్వం వహిస్తున్నారు. పంజాబ్, తదితర రాష్ట్రాలనుంచి కొత్తగా ఎయిరైన యువవస్తాదు ఇంచార్ యూ బృందంలో పున్నారు. ఇక విదేశీ పోటీదారులలో నిత్యనూతనుడుగా ప్రసిద్ధికెక్కిన ప్రాచ్యదేశాల అజేయ సుల్తాను కింగ్‌కాంగ్, వెస్ట్‌ఇండీస్ ఛాంపియన్ వన్ ఆఫ్‌కాంగ్, బాల్‌కాన్ పాక్షి (ఆస్ట్రేలియా), ప్రభృతులు వున్నారు. అంతర్జాతీయ విఖ్యాతి నార్జించిన గొప్ప వస్తాదు జెబిగోల్డ్ స్టీన్, యీ పోటీలకు 'రెఫరీగా' వుంటారు.

భారతదేశపు అద్భుతబల సంపన్నులైన గోరాసింగ్, పాకిస్తాన్ వస్తాదులు నుజర్, యూసఫ్‌టు, భారతీయ సంప్రదాయానికి వెలకిన పూరన్‌సింగ్ మొదలైన యువక నుల్లుడు యీ పోటీలో పాల్గొనమన్నారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు : ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7.
ఆంగ్లంలో వార్తలు : ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

సోమవారం, జనవరి 6

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ. 6-30 సుప్రభాతం 6-45 భక్తిరంజని 6-55 సూక్తి ముక్తావళి 7-15 జె. నటరాజన్ 8-15 చేతభక్తిగీతాలు 8-30 పి. ఎస్. ఘంటీకర్ : హమోనిన్.

మ. 10-30 క్రికెట్ పోటీ వ్యాఖ్య 12-30 (విజయవాడనుండి రిలే) 1-00 పి.ఎస్. ఘంటీకర్ : హమోనిన్ 1-30 లలిత సంగీతం 2-20 బి వరె 2-30 క్రికెట్.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-20 కరంబకార్యక్రమం(హిందీ) 7-15 ఉర్దూలో కార్యక్రమం 7-30 బి వరె 8-55 ఢిల్లీ వరె 9-30 ఛోటేభాయ్ : తబ్లా 9-45 (మద్రాస్‌నుండి రిలే) 10-00 అఖిలభారత రూపక కార్యక్రమం 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

(89.42 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వరె 7-45 ప్రసార సమాప్తి.

(49.02 మీటర్లు)

8-00 ఎ వరె 9-00 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)

మ॥ 12-30 ఎ వరె. 2-00 జె. నటరాజన్ 2-30 ఎ వరె.

4-00 ఎ వరె.

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వరె 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఎస్. పినాకపాణి 8-30 ఢిల్లీ వరె 8-40 ఎస్. పినాకపాణి 8-55 ఎ వరె 9-15 ఢిల్లీ వరె 9-30 ఎ వరె 10-35 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ. 6-30 శుభోదయం 6-45 (హైదరాబాద్‌నుండి రిలే) 6-55 సూక్తి ముక్తావళి 7-15 చదురంగం 7-30 వాసా కృష్ణమూర్తి : వీణ 8-15 (హైదరాబాద్ నుండి రిలే).

మ. 10-30 (హైదరాబాద్‌నుండి రిలే) 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 వాసా కృష్ణమూర్తి : వీణ 1-30 ఫిల్మ్ సంగీతం 2-30 హైదరాబాద్ వరె.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-30 హైదరాబాద్ రిలే) 8-30 ఢిల్లీ వరె 8-40 (హైదరాబాద్‌నుండి రిలే) 8-55 ఢిల్లీవరె 9-25 వాద్యబృందము 9-30 ఆంగ్ల ప్రసంగం 9-45 (మద్రాస్ నుండి రిలే) 10-00 అఖిలభారత రూపక కార్యక్రమము 10-35 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 7-30 శకుంతల శ్రీనివాస్: వీణ 8-0 మధురగీతము.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలకు 1-0 మాదర్‌నిగిస్తా స్త్రీలకు 1-30 గానమంజరి 1-50 గీతమంజరి 2-10 ఉన్నత పాఠశాలకు.

సా॥ 5-30 శకుంతల శ్రీనివాస్: వీణ 6-05 ప్రాంతీయ కేయిదిగల్ 6-20 గ్రామస్థులకు (తమిళం) 7-30 మెట్రికూరిషిన్ 7-40 ఆంగ్లగోష్ఠి 8-0 సుందరి తంపి 8-40 వీణ, వేణువు 9-0 కదంబం 9-15 దేశభక్తి పాటలు 9-30 సద్దురు త్యాగరాజ సంగీతనాటిక 10-30 ప్రసారసమాప్తి.

మద్రాసు (బి)

(211.3, 60.98 మీ.)

ఉ. 6-45 ఎ వరె 7-15 వాద్యగోష్ఠి 7-30 ఎ వరె.

(211.341,90 మీటర్లు)

మ. 12-00 కార్మికుల కార్యక్రమం 12-30 ఎ వరె 1-00 కదంబం 1-40 గీత సుందరి 2-00 మధురగీతం 2-10 ఎ వరె.

(211.3 60-98 మీటర్లు)

సా. 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ వరె 6-20 స్థానిక ప్రకటనలు 6-35 సుందరి తంపి 7-15 సంగీతమాల 7-30 కోటీశ్వర అయ్యర్ కృతులు: 7-50 సమదు తపాల్‌పెట్టె 8-00 శ్రోతలు కోరిన పాటలు 8-30 ఆర్. రాజగోపాల్ 8-55 ఢిల్లీవరె 9-30 హరిశ్చంద్ర 9-45 రసమయి 10-00 అఖిలభారత రూపక కార్యక్రమం 10-35 ప్రసార సమాప్తి.

మద్రాసు వార్తలు

రమణ మహర్షి వీక్షణ ప్రభావం

జయంతి సభలో శ్రీనాగయ్య ప్రభృతుల ఉత్కర్షి

నుందరాసు, జనవరి 2 : శ్రీ రమణమహర్షి జయంతి ఉత్సవము డిసెంబరు 31 సాయంత్రము కోడంబాకంలోని శ్రీ వెంకటరమణ భక్తసభ యాజమాన్యాన జరిగింది. సెంట్

ప్రథమ డీసెల్ రైలుఇంజను

శ్రీ లాల్‌బహదూర్ చే ప్రారంభోత్సవం

(స్వకీయ విలేఖరి)

వారణాసి, జనవరి 4: స్థానిక డీసెల్ రైలు ఇంజన్ల కర్మాగారంలో తయారుచేసిన ప్రథమ రైలు ఇంజనుకు నిన్న మధ్యాహ్నం మాజీ దేశీయాంగమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ప్రారంభోత్సవం జరిపి, రైలుపట్టాలమీది తెక్కించారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు అధ్యక్షత వహించిన రైల్వేశాఖ మంత్రి శ్రీ దాస్పు మాట్లాడుతూ ఇలా అన్నారు: పారిశ్రామికాభివృద్ధి, ప్రస్ట్యా నానాటికీ పెరిగిపోతున్న రవాణా అవసరాలను తీర్చేందుకు భారత రైల్వేలకు ఈ ఫ్యాక్టరీ చాలావరకు సహాయపడుతుంది. స్వయం సమృద్ధమయ్యే విషయంలో భారత రైల్వేల లక్ష్యంలో ఇది మరొక మైలురాయి. దేశంలో తయారయ్యే రైలు ఇంజను విడిభాగాలను పెక్కింటిని రైలు ఇంజన్లు తయారుచేయడానికి ఈ ఫ్యాక్టరీ ఉపయోగించుకోవచ్చు గనుక ఈ ఫ్యాక్టరీ స్థాపనవల్ల దేశంలోని చాలా పరిశ్రమలు లాభపడుతుంది. ఈ ఫ్యాక్టరీ పూర్తి ఉత్పత్తి దశనందుకున్నప్పుడు రు 20 కోట్లు విదేశ ద్రవ్యం సాలీనా మిగులుతుంది.

ఫ్యాక్టరీ జనరల్ మేనేజరు శ్రీ చక్రవర్తి స్వాగతం చెబుతూ అనుకున్న కార్యక్రమం ప్రకారం ఈ ప్రథమ డీసెల్ రైలు ఇంజను తయారు చేయబడినదన్నారు. రైల్వే బోర్డు అధ్యక్షుడు శ్రీ బెజల్ డీసెల్ రైలు ఇంజన్ల ఫ్యాక్టరీ పుట్టు పూర్వోత్తరాలను వివరించి, డీసెల్ రైలు ఇంజన్ల అవసరతను నొక్కి వక్కాణించారు.

ఇంతవరకు ఆవిరితో నడిచే రైలుఇంజన్లను మాత్రమే ఉత్పత్తిచేస్తున్న చిత్తరంజన్ రైలుఇంజన్ల కర్మాగారాన్ని ఆదరంగా ఎలక్ట్రిక్ రైలు ఇంజన్లు తయారుచేయడానికి ఎంచుకోడమైనదని. 21 డి. సి. ఎలెక్ట్రిక్ రైలు ఇంజన్లను తయారుచేయడం పూర్తి అయినతరువాత ఎ. సి. ఎలెక్ట్రిక్ రైలు ఇంజన్లను తయారు చేయడం ఈ ఫ్యాక్టరీ ప్రారంభించబడని. మొదటి ఎ. సి. ఎలెక్ట్రిక్ రైలు ఇంజనుకు ప్రధాని నెహ్రూ 1½ నెలక్రితం ప్రారంభోత్సవం చేశారని రైల్వే మంత్రి శ్రీ దాస్పు తమ ప్రసంగంలో చెప్పారు.

శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి మాట్లాడుతూ, శీఘ్ర రవాణా దేశ పారిశ్రామికాభివృద్ధి ద్రుతగతిని సాగేందుకు తోడ్పడుతుందనీ, స్వయంసమృద్ధత విషయంలో రైల్వేశాఖ లక్ష్యాన్ని చేరుకుంటున్నదనీ అన్నారు. త్వరలోనే హావుడాలుండి కాన్పూరుకు విద్యుత్ రైళ్లు నడపటం ప్రారంభమవుతుందని శ్రీ శాస్త్రి చెప్పి ముగించారు.

రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ కమలాపతి (లోక్‌సభ, పలువురు పార్లమెంటు సభ్యులు, సీనియర్ రైల్వే అధికారులు, అమెరికన్ ఇంజనీర్లు, అమెరికాసంస్థ 'అల్కో' ప్రతినిధులు ఈ ప్రథమ డీసెల్ రైలు ఇంజను ప్రారంభోత్సవానికి హాజరయ్యారు.

'అల్కో' సంస్థ సహకారంతో, దిగుమతి చేసుకోబడిన విడిభాగాలతో ఈ రైలు ఇంజను తయారు చేయబడినది. ఈ ఏడాది ఆఖరుకు మరో రెండు ఇంజన్లను ఈ ఫ్యాక్టరీ తయారు చేస్తుంది. వచ్చే సంవత్సరం 26 ఇంజన్లు, 1967-68 లో 150 ఇంజన్లు ఈ ఫ్యాక్టరీ తయారు చేస్తుంది. చివరకు సాలీనా 250 ఇంజన్లు తయారు చేయడానికి వీలుగా ఈ ఫ్యాక్టరీ నిర్మించబడినది.

మైసూరు మాజీ మహారాజా కుటుంబసమేతంగా జనవరి 1 వ తేదీన తిరుత్తనిలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని సందర్శించి నప్పుడు పురోహితులు వేదోక్తంగా ఆయనకు ప్రసాదం ఇచ్చారు.

విద్యుచ్ఛక్తిరంగంనుంచే విద్యుత్ అభివృద్ధికి ధనం

రాష్ట్రమంత్రుల సభలో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుని సూచన

నాల్గవ ప్రణాళికలో అనుసరించవలసిన పద్ధతులపై డా॥ రావు వివరణ

న్యూఢిల్లీ, జనవరి 3:

విద్యుదుత్పత్తి కార్యక్రమాలు సుష్ఠుగా అమలుజరగాలిఅంటే, ఆ విద్యుత్ రంగంనుండే, ఆ అభివృద్ధికి కావలసిన ధనాన్ని సమకూర్చుకోవలసివుంటుందని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా నేడు వివిధరాష్ట్రాల నీటిపారుదలు, విద్యుత్ శాఖల మంత్రుల సమావేశంలో మాట్లాడుతూ సూచించారు.

శ్రీ మెహతా ఈ సందర్భంలో ఇంకా ఇట్లా అన్నారు: "ఇరిగేషను, విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులను గురించి ఇప్పుడు కొన్ని కొత్త సిద్ధాంతాలను కొత్త ప్రాధాన్యాలను నిర్ణయించుకోవలసిన అవసరం ఏర్పడుతున్నది. విద్యుదుత్పత్తి కార్యక్రమాలకు ఆ విద్యుత్ రంగంనుంచే డబ్బును సమకూర్చుకోవలసివుంటుంది. అయితే నీటిపారుదలకు వ్యవహారంలో మాత్రం ఈమాత్రం వసూలుచేయక పోవచ్చు, ఈ విషయంలో కేంద్రము, రాష్ట్ర ప్రభుత్వాలు గూడా సమైక్య నిర్ణయాలను చేసుకోవలసి వుంటుంది. నాల్గవ ప్రణాళికగనుక మనం ఇప్పుడు ఆలస్యం చేస్తున్నమోదాలులో జరగాలి అంటే, ఈ సమస్యను గురించి తీవ్రంగా ఆలోచించవలసిన ఆగత్యం వుంది."

ఈ సమావేశంలో కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్‌గూడా మాట్లాడారు. ఆయన ఇట్లా అన్నారు:

ఉత్పత్తి అయిన విద్యుచ్ఛక్తిద్వారా వ్యవసాయోత్పత్తిని పెంచడం ఎట్లాగో ఆలోచించవలసివుంది. అందుకు మార్గాలేమిటో అన్వేషించవలసివుంది. ఇది ఇంజనీర్ల బాధ్యత. రైతులకు పాంకేలికము, వ్యవస్థా సంబంధము అయిన ఏర్పాట్లను వీరు ఆలోచించి, అవి రైతులకు అందేట్లుచెయ్యాలి. రైతులు ఇప్పుడు అడగవు నీటిపన్నులు సమకూర్చబడినాయి. అవన్నీ ద్వారా రైతులు వంటలను అభివృద్ధిచేయగల పద్ధతులేమిటో గూడా ఇంజనీర్లు ఆలోచించాలి. చిన్ననీటిపన్నులు ఫలవంతం అయ్యేట్లు చూడాలి. నీరు ఇచ్చామనగాదు అంటేసరిపోదు. కొత్త ప్రాంతాలకునీటిపన్నులను సమకూర్చినంతమాత్రంచేత పనిపోదు. ఆ నీటి పన్నులవల్ల ఏర్పడిన పరిస్థితులను అవగాహన చేసుకొని, వంటలు పెయ్యడానికి, వంటల మార్పు పద్ధతిని అర్థం చేసుకోడానికి వారికి కొంతవ్యవధివదుతుంది. పెద్ద ప్రాజెక్టులు ముఖ్యమే అయినా, త్వరలో ఫలకారులయ్యే చిన్న ప్రాజెక్టులనుగూడా నిర్మించవలసివుంటుంది. గొట్టపుబావుల ప్రాధాన్యాన్ని గూడా గమనించాలి. బ్లాకులవద్దకాని గ్రామాలకు విద్యుచ్ఛక్తిని సమకూర్చి వ్యవసాయోత్పత్తి త్వరితగతిని అధికం అయ్యేట్లుగూడా చూసుకోవలసివుంటుంది.

డా॥ రావుప్రసంగం

కేంద్ర జలవిద్యుత్ మంత్రి డా॥ కే. ఎల్. రావు తమ ప్రసంగంలో ఒక కొత్తసూచన చేశారు. నీటిపారుదల సౌకర్యాలు తక్కిన ప్రాంతాలలో అధికోత్పత్తిని సాధించడానికి ప్రతిరాష్ట్రంలోను వ్యవసాయ మంత్రిత్వ శాఖలోను, లేకపోతే ఇరిగేషన్ శాఖలోను ప్రత్యేకమైన వ్యవస్థను ఏర్పాటు చేస్తే బాగుంటుందేమో ఆలోచించడం బాగుంటుందన్నారు.

[డా. రావుప్రసంగంలో కొంతభాగం నిన్నటే ప్రకటించాము].

డా. రావు తమ ప్రసంగంలో ఇంకా ఇట్లా అన్నారు: విద్యుచ్ఛక్తిరంగంలో మనం ఇతర దేశాలకన్నా ఎంతో వెనకబడివున్నాము. ఇప్పుడు మనదేశంలో 71 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతున్నది. కాని మన ఆర్థిక వ్యవస్థకు స్వయంభువత్వం సిద్ధించాలి, అంటే ఎట్లాలేదన్నా 450 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అయ్యేట్లు చూసుకోవలసి వుంటుంది. అంటే ప్రతి 5 సంవత్సరాలకు విద్యుదుత్పత్తి 100 కి 100 పాళ్లు అధికం అయ్యేట్లు చూసుకోవలసి వుంటుంది.

ప్రాంతీయ అసమానత్వం

మూడవ ప్రణాళికలో పూర్తికాక, నాల్గవ ప్రణాళికలోకి వచ్చే విద్యుత్ కార్యక్రమాల నిర్వహణకు 400 కోట్ల రూపాయలు ఖర్చవుతుంది. వాటివల్ల 47 లక్షల కిలోవాట్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. ఇదిగాక ఇంకో 70-80 లక్షల కిలోవాట్ల విద్యుత్తును ఉత్పత్తిచేసే కొత్త కార్యక్రమాలను నాల్గవ ప్రణాళికలో చేపట్టవలసి వుంటుంది. ఈ కొత్త కార్యక్రమాలను చేపట్టడంలో ప్రాంతీయ అసమానత్వం తొలగే పద్ధతులను గూర్చి గూడా ఆలోచించుకోవలసి వుంటుంది. వెనకటి బడివున్న రాష్ట్రాలలో అదనపు విద్యుత్తు ఉత్పత్తి కాగలవిధంగా ఈ పథకాలను తయారుచేయవలసి వుంటుంది."

గ్రామాలకు విద్యుచ్ఛక్తి

ప్రాంతీయ విద్యుత్‌కూడలుల ఏర్పాటుకు అయా రాష్ట్రాలు ఆమోదించినందుకు డా॥ రావు హర్షాన్ని వ్యక్తంచేశారు. దేశంలో అన్ని రాష్ట్రాలు ఈ ఏర్పాటుకు ఆమోదిస్తాయని అనుకున్నామన్నారు.

గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరానుగూర్చి మాట్లాడుతూ డా. రావు ఇట్లా చెప్పారు: 'మూడవ ప్రణాళిక అంతానికి 5 వేలు, అంతకుమించిన జనాభావున్న గ్రామాలకు, పట్టణాలకు విద్యుచ్ఛక్తి సరఫరాచేసే కార్యక్రమం పూర్తిఅవుతుంది. ఈ 5 వేలకన్నా తక్కువ జనాభావున్న గ్రామాలు 5 లక్షల 30 వేలదాకా వున్నాయి. ఈ గ్రామాలలో గూడా 22500 గ్రామాలకు మూడవ ప్రణాళిక కాలంలోనే విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడుతుంది. అప్పుడు ఇంకా దాదాపు 5 లక్షల గ్రామాలు మిగులుతాయి. ఈ గ్రామాలలో 500 మొదలు 5 వేలలోపు జనాభావున్న గ్రామాలు 1 లక్ష 40 వేలదాకా వుంటాయి. 5 వందలకు తక్కువ జనాభావున్న గ్రామాలు 3 లక్షల 60 వేలదాకా వుంటాయి. ఇప్పుడు 5 వందలు, అంతకుమించిన జనభాగల 1 లక్ష 5 వేల గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలి అంటే, 350 కోట్లు ఖర్చు అవుతుంది. అందుకు 50 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి కావలసి వుంటుంది. జాగ్రత్తగా పనిచేసుకుంటూ పోతే 5 వందలు పైబడిన జనాభాగల గ్రామాలలో చాలావాటికి విద్యుచ్ఛక్తి సరఫరా చేయడం అసాధ్యంకాదు."

ఆఫ్రికాలో చైనా అనుసరించే విధానం

చౌ వివరణ: కొలంబో ప్రతిపాదనలపట్ల పాతవైఖరి పునరుద్ఘాటన

రాజధాని, జనవరి 3: చైనా ప్రధాని శ్రీ చౌ-ఎన్-లై ఆఫ్రో-ఆసియా పర్యటనా సందర్భం పచ్చీసారం తిరిగి ఆఫ్రికా పర్యటనను కొనసాగించనున్నారు.

మొరాకో పర్యటన ముగిసిన తర్వాత ఒక మొరాకో దినపత్రిక ప్రతినిధితో ఆయన గోష్ఠి నిర్వహించారు. అది నేడిక్కడ ప్రకటింపబడింది.

చైనా-భారత సరిహద్దు వివాద పరిష్కారానికి ఉభయదేశాలమధ్య మధ్యవర్తుని సంప్రదింపులు జరగాలని శ్రీ చౌ మరొకసారి విజ్ఞప్తి చేశారు. ఈ వివాదానికి సత్వరం శాంతియుతమైన తుదిపరిష్కారాన్ని రాబట్టగలమని అనుకుంటున్నారా అని ప్రశ్నించగా జవాబిస్తూ ఆయన చైనాప్రభుత్వం అనేకసార్లు చర్చలు ప్రారంభించడానికి భారత్‌కు ప్రతిపాదనలు చేసిందని, చర్చలకు ప్రారంభదినాన చైనా కొలంబో ప్రతిపాదనలను అంగీకరించిందని తెల్పారు.

చర్చలకుముందు షరతుగా ఉభయపక్షాలలో ఏదీ కూడా కొలంబో ప్రతిపాదనను అంగీకరించడం, వ్యాఖ్యానించడం గూర్చి ఆలోచించరాదని చైనా ప్రభుత్వం అంటున్నదని ఆయన తెల్పారు. పెకింగ్ ఈ వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవాలనే ఆశ విధానాన్నిగట్టిగా అంటిపెట్టుకుని ఉన్నదని చెప్పారు. పరిష్కారం కుదిరేంతవరకు భారత, చైనా సరిహద్దులో ఎప్పటి పరిస్థితిని ఉంచాలని ఆయన అన్నారు. అయోధ్య సంక్షోభం తదనంతరం చైనా ప్రస్తుతంగా పూనికవహించి కృషి చేసిన కారణంగా చర్చలను ప్రారంభించడానికి అనుకూలమైన పరిస్థితులు ఏర్పడ్డాయని ఆయన తెల్పారు.

ఆఫ్రికాపట్ల చైనావైఖరి

ఆఫ్రికాకు సంబంధించిన చైనా విధానం ఈ దిగువ అయిదింటిని ఉద్దేశిస్తున్నదని ఆయన చెప్పారు.

(1) జాతీయ స్వాతంత్ర్యాన్ని సాధించడానికి ఆఫ్రికన్లు సామ్రాజ్యవాదులపై జరిపే పోరాటంలో సాయపడటం (2) ఆఫ్రికన్ ప్రభుత్వాలు శాంతి, తాటస్థ్య, విబంధ విధానాన్ని అనుసరించడానికి సాయపడటం (3) ఆఫ్రికన్ ప్రజల సమైక్యతా వాంఛను బలపరచడం ఆఫ్రికన్ రాజ్యాలు తమలోని అభిప్రాయభేదాలను శాంతియుత సంప్రతింపులద్వారా పరిష్కరించుకోడానికి చేసే ప్రయత్నాలకు సాయపడటం (5) ఆఫ్రికన్ రాజ్యాల సార్వభౌమాధికారాన్ని ఇతర రాజ్యాలు మన్నించాలి. ఎవరు జోక్యం కల్గించుకున్నా వారిని ఎదుర్కొనాలనే సూత్రాన్ని బలపర్చడం.

కొండశిలువకు శస్త్రచికిత్స

బ్రిస్బేన్, జనవరి 3: విన్న కంగారు సుగ్గాన్ని క్రింగడానికి ప్రయత్నించి బురదలను చీల్చుకున్న 16 అడుగుల పొడవు కొండశిలువను నిన్న ఆంబులెన్స్ మనుష్యులు దానికి దవుడలో, పొటలో 57 కుట్లువేసి అత్యవసరంగా శస్త్రచికిత్స జరిపారు.

వీరే మూడువారాల క్రితం 7 అడుగుల పొడవు కొండశిలువకు వీడు కుట్లు కుట్టి శస్త్రచికిత్స జరిపారు. దాని మీదుగా ఒక కారు వెళ్లినందున ఈ శస్త్రచికిత్సను చేశారు. శస్త్రచికిత్సతో ఆ పాము బాగా తేరుకుని క్రిస్మస్‌నాడు రెండు సిటిపాములను విందారగించింది.

ఆంధ్రకు శరావతి విద్యుత్ సప్లయి

నిజలింగప్ప హామీ: మైసూరు శాసనపరిషత్‌లో హేళన

(స్వకీయ విలేకరి)

బెంగుళూరు, జనవరి 4: కృష్ణజలాల వివాద పరిష్కారమైతే, శరావతి ప్రాజెక్టు నుండి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభమైనప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు 50 వేల కిలోవాట్ల విద్యుత్ సప్లయ్ చేస్తామని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప హైదరాబాద్‌లో మాటయిచ్చినందుకు నిన్న ఇక్కడ శాసనపరిషత్‌లో ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఈశ్వరప్ప హేళన చేశారు.

ముఖ్యమంత్రి లేనందున, సభలోవున్న ఆర్థికమంత్రి నుద్దేశించి విద్యుత్‌సరఫరా చేస్తామని ముఖ్యమంత్రి ఏలా మాటయిచ్చారో! అని శ్రీ ఈశ్వరప్ప అన్నారు.

కృష్ణజలాల వివాదపరిష్కారానికి మైసూరు పెద్ద అవరోధంగా వున్నదని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నాయక్ ఇటీవల అన్నారనీ; అందుకు మైసూరు తన సమాధానాన్ని యివ్వాలనీ శ్రీ ఈశ్వరప్ప కోరారు. ఈ విషయంపై స్వతంత్ర సభ్యుడు శ్రీ మల్లారాధన, కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ నరసింహన్ అనుబంధప్రశ్నవేశారు. అందుకు సమాధానమిస్తూ, కృష్ణాజలాల వివాదంలో మైసూరు ప్రభుత్వవాదం తో ఏలాటి మార్పులేదని శ్రీ జెట్టి చెప్పారు.

ప్రయాణికుల కార్ల ఉత్పత్తికి ఉత్తరోత్తరా ప్రభుత్వం పూనిక

నెహ్రూ వెల్లడి: ఖరీదులు తగ్గించి, నాణ్యత పెంచాలని పారిశ్రామికవేత్తలకు హితవు

న్యూఢిల్లీ, జనవరి 3: ఉత్తరోత్తరా ప్రయాణికుల కార్లు తయారు చేయడానికి ప్రభుత్వం పూనుకోవచ్చునని, అయితే అది ఎప్పుడు జరుగుతుందో తాము చెప్పజాలమని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు ఇక్కడ భారతీయ ఆటోమొబైల్ పారిశ్రామికవేత్తల సంఘం వార్షిక సమావేశానికి ప్రారంభోత్సవం జరుపుతూ సూచించారు.

కార్ల ఖరీదు తగ్గించి, వాటి నాణ్యతను అభివృద్ధిపరచాలని ప్రధానమంత్రి ఆటోమొబైల్ పారిశ్రామికవేత్తలకు సలహా ఇచ్చారు.

విదేశీద్రవ్యం కొరతవల్లనే ఆటోమొబైల్ పరిశ్రమ చిక్కులు ఎదుర్కోవలసివస్తోందనీ ఈ పరిశ్రమకు కొంతకాలంవరకూ పెద్ద పెట్టున విదేశద్రవ్యం లభ్యంకాకపోవచ్చునని శ్రీ నెహ్రూ అన్నారు.

విదేశీద్రవ్యం చిక్కులవల్లనే ప్రభుత్వం కార్లు తయారీకి ఒక కర్మాగారాన్ని వెంకొల్పాలన్న తన పథకాన్ని వ్రస్తుతానికి వాయిదా వేసుకున్నదని చెప్పారు.

బస్సులు, ట్రక్కుల తయారీకి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని సమర్థిస్తూ ప్రజల అవసరాల దృష్ట్యా స్కైలిట్ కార్బ్‌కంటే ఈ వాహనాలు ముఖ్యమైనవని శ్రీ నెహ్రూ అన్నారు.

కార్ల నాణ్యతను అభివృద్ధి పరచవలసిన అవసరతను పదేపదే నొక్కి చెబుతూ భారతీయ సాంకేతిక నిపుణులు సమర్థులనీ, అలాంటప్పుడు మనదేశం ఇతరదేశాల కార్లతో పోల్చదగినకార్లు ఎందుకు తయారుచేయలేక పోతోందో తమకు అర్థం కావటంలేదని ప్రధానమంత్రి అన్నారు. మనదేశంలో పోటీ లేకపోవటంవల్ల నాణ్యత అభివృద్ధి చెందలేదనీ, మన పారిశ్రామికవేత్తలు విదేశాలకు కార్లు ఎగుమతిచేస్తే విదేశీద్రవ్యం చిక్కులు తీరటంలోపాటు నాణ్యతకూడా అభివృద్ధి చెందగలదనీ ఆయన సూచించారు.

దేశం ఈనాడు టైసికిల్ యుగంలో ఉన్నదనీ, క్రమేణా అది ఆటోమొబైల్ యుగంలో ప్రవేశించగలదని తాము ఆశిస్తున్నామనీ ప్రధానమంత్రి చెప్పారు.

ఆటోమొబైల్ పారిశ్రామిక వేత్తల సంఘం ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధికిగాను రు 1 లక్షకు చెక్కు సమర్పించినందుకు శ్రీ నెహ్రూ కృతజ్ఞత తెల్పారు.

అంతకుముందు సంఘ అధ్యక్షుడు శ్రీ ఎ. ఇ. ఎఫ్. కోరిస్ ప్రసంగిస్తూ, ప్రయాణికులకార్ల ఎగుమతి విషయంలో తమసంస్థ చేసిన ప్రతిపాదనలను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించగలదని ఆశిస్తున్నామన్నారు.

భారతీయ ఆటోమొబైల్స్ పరిశ్రమ సాధించిన ప్రగతిని వివరిస్తూ మోటారు వాహనాల తయారీకి విదేశాలనుంచి దిగుమతి చేసుకుంటున్న విడిభాగాలను త్వరలోనే 10% కంటేకూడా తక్కువస్థాయికి తీసుకురాగలుగుతామని శ్రీ కోరిస్ చెప్పారు.

ఆహారధాన్య వ్యాపారానికి కొత్త లైసెన్సింగ్ పద్ధతి

~~ఫిబ్రవరి 1~~ నుండి అమలు: ఆంధ్ర, మద్రాస్ ప్రతినిధులతో థామస్ చర్చ

మద్రాస్, జనవరి 3: ధరలను సరళమైన స్థాయిలో వుంచే ఉద్దేశ్యముతో భారత ప్రభుత్వము వారు రాష్ట్ర ప్రభుత్వాలకు ఆహార ధాన్య వర్తకుల లైసెన్సుకు కొత్తపద్ధతిని సూచించింది. విల్లుపై తనిఖీని కట్టుదిట్టము చేసే ఈ పథకము ఫిబ్రవరి 1 నుండి అమలోకి రాగలదు.

కేంద్ర ఆహార సహాయమంత్రి శ్రీ ఎ. యం. థామస్ మద్రాస్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధులతో చర్చల అనంతరము ఈ విషయాన్ని వెల్లడించారు. 1963-64 వంట సంవత్సరములో సేకరణ కార్యక్రమము గూర్చికూడా చర్చించారు.

టోకు వర్తకులు వండే లెక్కలు, విల్పులు ఆహారధాన్య రవాణాలపై సరి అయిన అదుపు వుంచుటకుగాను సరిపోలావ యంత్రాంగాన్ని కట్టుదిట్టం చేయుటగురించి చర్చించినట్లు శ్రీ థామస్ చెప్పారు.

ఈ తనిఖీ నిమిత్తము, అదుపు నిమిత్తం అవసరమైన ఏర్పాట్లు రాష్ట్రాలు చేయాలని కేంద్ర, ఆహార వ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ వి. శంకర్ చెప్పారు. ఇందుకు అయ్యే వ్యయాన్ని కేంద్రము, రాష్ట్రాలు పంచరము అంగీకరించిన దామాషాలో భరించవచ్చని చెప్పారు.

శ్రీ థామస్ ఇరాత మధ్యాహ్నం సచివాలయములో ముఖ్యమంత్రిని కలుసుకున్నారు.

ప్రస్తుతపు లోటుతో రాష్ట్రంలోని టోకు వర్తకులు విల్లర్లనుండి లక్షటన్నులు బియ్యం సేకరించాలని నిశ్చయించినట్లు శ్రీ థామస్ వెల్లడించారు. నిర్బంధ లెవీ తంజావూరు జిల్లాలో 20%, మిగిలినజిల్లాల్లో 15% వుండాలని ముఖ్యమంత్రి సూచించినట్లు తెలియజేశారు.

"దక్షిణమండలంలో ఆంధ్రకు సంబంధించి సంతవరకు లెవీ పుత్తర్వు జారీ అయింది. మద్రాస్‌లోకూడా నిర్బంధ లెవీని ప్రవేశపెట్టాలని నిర్ణయమైంది. సేకరణ ధరలను పెంచే విషయంగూడా చర్చకువచ్చింది" అని శ్రీ థామస్ అన్నారు.

ఆంధ్రప్రతినిధులతో చర్చలు

కేంద్ర ఆహార సహాయమంత్రి శ్రీ థామస్ నేడు ప్రభుత్వ ఆతిథ్యంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయమంత్రి శ్రీ ఎ. బలరామ రెడ్డిని, ఉద్యోగులను కలుసుకొని ఆంధ్రలో ప్రారంభమైన సేకరణ సమన్వయం చర్చించారు.

ఆంధ్రప్రదేశ్‌లో 2.5 లక్షల టన్నులు సేకరించాలని నిశ్చయించబడిందని, మిల్లర్లు టోకువర్తకుల టల్లోవరులో 40% లెవీగా వుండాలనని సమాలోచనల అంతరము శ్రీ థామస్ తెలియజేశారు. టోకువర్తకులుగా వుండే మిల్లర్లపై రెండు లెవీలు వుండకుండా జాగ్రత్త తీసుకుంటామని చెప్పారు.

ఆంధ్రలో ఈ సంవత్సరము ఉత్పత్తి 4 లక్షల టన్నులు తగ్గవచ్చని, కేంద్రము కోరినట్లు 2.5 లక్షలు సేకరించడము ఎంతవరకు సాధ్యమో చెప్పజాలమని అంతకు పూర్వము విమానాశ్రయంలో శ్రీ బలరామ రెడ్డి చెప్పారు.

వివిధరాష్ట్రాలలో ధాన్యసేకరణ

సంతృప్తికరంగా సాగుతోందట

న్యూఢిల్లీ, జనవరి 2: వివిధరాష్ట్రాలలోను, కేంద్రం తరఫున ధాన్యసేకరణ తృప్తికరంగా కొనసాగుతున్నట్లు ఇక్కడికి చేరుతున్న వార్తలనుబట్టి తెలుస్తున్నది.

1963-64 లో పంజాబు, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, మద్రాస్, ఆంధ్రప్రదేశ్‌లలో కేంద్రం ఖాతాను 7 లక్షల 50 వేల టన్నుల బియ్యాన్ని సేకరించాలని అనుకున్నారు. ఈ మొత్తం మింజమలే 1 లక్ష, 59 వేల టన్నులు పంజాబు, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లలో అప్పటికే సేకరింపబడినాయి. మద్రాసు, ఆంధ్రప్రదేశ్‌లలోనిన్నటినేసేకరణకార్యక్రమం ప్రారంభమైంది. ఈ సేకరణకార్యాన్ని చురుకుగా సాగించే పద్ధతులనుగూర్చి ఈరెండు రాష్ట్రాలప్రభుత్వాలు ఆలోచిస్తున్నాయి. ఈ రెండురాష్ట్రాల ప్రతినిధులతో కేంద్ర మంత్రి శ్రీ థామస్ చర్చజరుపుతున్నారు. మద్రాసులో లక్షటన్నులు, ఆంధ్రప్రదేశ్‌లో 2 లక్షల 50 వేల టన్నులు సేకరించాలని ఆలోచన.

పంజాబులో ఈ ధాన్యసేకరణం అక్టోబరులో ప్రారంభమైంది. ఇక్కడ వసూలు చేయవలసిన 2 లక్షల టన్నుల మింజమలె అప్పుడే 1 లక్ష 5 వేల టన్నులు వసూలు పూర్తి అయింది. మధ్యప్రదేశ్‌లో 125 వేల టన్నులు వసూలు కావలసివుంది. ఇంతలో అప్పుడే 25 వేల టన్నులు వసూలైనాయి. రాష్ట్రంలో నవంబరులో ఈసేకరణం ఆరంభమైనది.

ఉత్తరప్రదేశ్‌లో గూడా నవంబరులోనే ధాన్యసేకరణ ప్రారంభమైంది. ఈరాష్ట్రంలో సేకరించవలసిన మొత్తం 75 వేల టన్నులు. ఇందులో 29 వేలటన్నులు వసూలు చేయబడింది.

1962-63 లో ఈ అన్నిరాష్ట్రాలలోను 469000 టన్నుల బియ్యం సేకరించబడింది. అప్పుడు ఈ ప్రమాణాల పద్ధతిలేదు.

బర్మాలో అధికారంకోసం విదేశంతో కుట్ర

ప్రతిపక్షాలపై నివిన్ ఆరోపణ

రంగూన్, జనవరి 3: దేశంలోని ప్రతిపక్షాలవారు ఒక విదేశంతో చేతులు కలిపి బర్మాలో అధికారాన్ని కైవసం చేసుకోవాలని ప్రయత్నిస్తున్నట్లు బర్మా విప్లవ మండలి అధ్యక్షుడు జనరల్ నివిన్ నిన్న వెల్లడిచేశారు.

మాంట్‌నూపా అనేచోట రైతులు సభలో మాట్లాడుతూ "ఇట్లా అధికారాన్ని చేపట్టడానికి ప్రయత్నిస్తున్న వారిలో వర్తకులు, పెట్టుబడిదారులు వున్నారని "కొన్ని ప్రతి పక్షాలు"గూడా వున్నాయని ఆయన తెలియజేశారు.

బర్మా చరిత్రలో పూర్వంగూడా ఇట్లాగే జరుగుతూ వచ్చింది. అయితే చివరికి ఈ "కీలుబొమ్మలు" దేశంలో స్థానంలేకుండా అంతరించిపోయారని ఇప్పుడుగూడా మనం ఈ కీలుబొమ్మలను, విద్రోహులను ఏరిపారవెయ్యాలి అని అన్నారు.

కృష్ణవేణి థియేటర్ - మద్రాసు
టెలిఫోన్ నెం. వుంగుపోయి. ఫోన్. 42151
తేదీ 5-1-64 ఆదివారం ఉ॥ 10 గంటలకు
వి. వి. వెంకట
'పదిన'
(తెలుగు)
ఎన్. టి. రామారావు, నాగేశ్వరరావు, సావిత్రి.

కామధేను, వెస్టుమాడా, మద్రాసు-4.
5-1-64 ఆదివారం ఉ॥ 10 గం.కు
ఎ. నాగేశ్వరరావు దయామయి, భానుమతి, రేలంగి, పద్మిని జంటగా నటించిన
'బాలసారి' (తెలుగు)



ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు: స్ట్రాండ్ రోడ్, 4 వ ఫ్లోర్, టస్‌షాబాదాడ్, బొంబాయి-1.
స్టైలిస్ట్/మద్రాస్
t.s.s. 'స్టేట్ ఆఫ్ మద్రాస్'
పై నౌక ప్రయాణీకులతో సింగపూరు, పోర్టు స్విటన్‌హాం మరియు పినాంగుల నుండి నాగపట్నము నకు 7-1-64 ఉ॥ 7 గం॥లకు మద్రాసునకు 8-1-64 ఉ॥ 7 గం॥లకు వచ్చిచేరును. నౌక రేవు చేరగనే ప్రయాణీకులు దింపబడెదరు. మద్రాసు ప్రయాణీకులు పార్టుక్వేరో దింపబడుదురు.
వివరములకు:
కే.పి.వి. షేక్ మహమ్మద్ రౌథర్ & కో
41, లింగనెట్టి వీధి, మద్రాసు-1.
ఫోన్:22761 తంతి:'SHIPINDIA'

కల్పతరు ఆయుర్వేద కంపెనీవారు తయారుచేసిన
"సోమాస్"
ఉబ్బస వ్యాధి నుండి త్వరగా ఉపశమనము పొందుటకై వాడండి
యితర వివరములకు, ఉచిత మందులకొరకు వ్రాయండి:
కల్పతరు ఫ్యాలెస్,
223, చిత్తరంజన్ అవెన్యూ, కలకత్తా-6.
స్థానికము: 1914
ఏజెంట్లు కావలెను

కావలెను
చెవిటివారికి సువార్త
స్పెక్టికల్ హియరింగ్ కరెక్టర్ మరియు పైంటిఫిక్ ఫిట్టర్స్
మీకుగల చెవిటి పోగొట్టుకొనుటకు అతి నవీనమైన, కంటిఅద్దాల్లో కలిసిన సాధనములు, తెప్పలవెనుక తగిలించుకొనే సాధనములు ట్రాన్సిస్టర్ మరియు అయిదు సాధనములు గలవు. మా క్రమశిక్షణగల సిబ్బందారు శ్రీ వి. మీ. రమణారావు ఈ క్రింద తేదీలలో ఆయా పట్టణముల

గంటల పంచాంగం

శ్రీ శోభకృత్ సం॥ పౌష మాస
షష్ఠి
ఆదివారం

1964 సం॥ జనవరి 5 ఆదివారం
అ॥ షష్ఠి ఉ. 7-36; ఉ. వ. రా. 10-5; వర్జ్యం లేదు.
బ॥ సప్తమి జనవరి 6 సోమవారం
పో॥ సప్తమి వ. 8-40; హస్త రా. 12-4; వర్జ్యం ఉ. 7-11 ల 8-55 కు.

ఆంధ్రపత్రిక
పదవేలవి యొవరించిన
పదవరి యప్రియము తన మనంబునకగు దు
ర్వారులకు నవి సేయకునికి
పదవతియగును పరమధర్మప్రభముంకెల్గన్.
(మహాభారతము)
శ్రీ శోభకృత సం॥ పౌష మాసము
షష్ఠి
ఆదివారం

కృశ్చేవ్ సూచన

ప్రాదేశికమైన వివాదాలను, సరిహద్దు తగాదాలను పరిష్కరించుకోవడంలో బలప్రయోగానికి దిగబోమని, చర్చల ద్వారా లేదా మధ్యవర్తిత్వం ద్వారా వివాదాలు తేల్చుకుంటామని ప్రకటిస్తూ అన్ని దేశాలు ఒక అంతర్జాతీయ ఒప్పందం కుదుర్చుకోవాలని సోవియట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ మౌనసూచన శ్రద్ధగా పరిశీలించగలిగితే. శ్రీ కృశ్చేవ్ ప్రతిపాదన ప్రకారం ఇటువంటి ఒప్పందం కుదిరినట్లయితే, రాష్ట్రాధినేతలు ఉపశమించి అంతర్జాతీయ రంగంలో సూత్న వాతావరణం ఏర్పడుతుంది; మరో ప్రపంచయుద్ధం రాదనే భరోసా కలుగుతుంది. అంతేగాక సమగ్ర నిరాయుధీకరణ సాధ్యాసాధ్యాలు కూడా [illegible] కృశ్చేవ్ ప్రతిపాదన [illegible] ఒప్పందం సాధ్యమవడ [illegible] తలకాదు. [illegible] ప్రభుత్వంవలెనే ఇది కూడా ఇంతలో ఆచరణకు రాదాలని బట్టి అదర్శం. ఏనో [illegible] ధర్మసూత్రాలు వల్లించి [illegible] ఒప్పందానికి [illegible] నిర్దిష్ట కార్యక్రమమో' లేదు. అదీగాక [illegible] తగాదాలు స్థానిక [illegible] లు ప్రపంచాన్ని [illegible] జ్వాలలలో దగ్ధంచేసి [illegible] యుద్ధానికి దారితీస్తాయన్న [illegible] ఉన్నప్పటికీ, [illegible] కృశ్చేవ్ ఇప్పుడి ప్రతిపాదనను, ముఖ్యంగా చైనా, జర్మనీ [illegible] ద్వేషాలలో పెట్టుకునే చేసినట్లు కన్పిస్తోంది. ఈ రెండు దేశాలు ఎంతవరకు ఒప్పుకుం[illegible] తాయో తెలియదు.

యూరప్‌కు సంబంధించినంత వరకు కృశ్చేవ్ పథకం అమలులోకి వచ్చినట్లయితే, జర్మనీ సమైక్యమవుతుందన్న ఆశకు కూడా అస్కారంలేదు. ఉభయ జర్మనీలను శాంతియుతంగా సంప్రతింపులద్వారా ఏకంచేయాలన్న ప్రయత్నం ఇంతవరకూ జరగకపోవడానికి, తూర్పుజర్మన్ ప్రభుత్వం రష్యాపిడికిలిలో నిగిసిపోవడం; అక్కడ అపారంగా రష్యన్ సైన్యాలు ఉండటం ముఖ్యకారణం. ప్రాచీన కాలంనుండి, పైనాలో అంతర్భాగమైన పైవాన్‌ను అమెరికన్ సేనలు అక్రమంగా ఆక్రమించుకుని ఉన్నాయి; ఆ సైన్యాలు అక్కడ లేకపోతే పైవాన్ పునరాక్రమణతో చైనాతో కలిసిపోయే దని కృశ్చేవ్ అమెరికాను నిందించారు. తూర్పుజర్మనీ విషయంలో [illegible] రష్యాను [illegible] ఎందించవచ్చుగదా? పైవాన్ నుంచి అమెరికన్ సైన్యాలు వైదొలగాలనేముందు తూర్పు జర్మనీ నుంచి, తమ సైన్యాలను ఉపసంహరించడానికి రష్యా సిద్ధంగా ఉండాలి; అలా ఉన్నదా అన్నదే ప్రశ్న.

ఇక చైనా తన చర్యలద్వారా ప్రాదేశిక, సరిహద్దు తగాదాలే గాదు, సర్వ ప్రపంచసమస్యల పరిష్కారానికి యుద్ధమే మార్గమని సిద్ధాంతీకరించింది; ఈ సిద్ధాంతం ప్రకారమే భారత్‌పై దురాక్రమణ జరిపి 50 వేల చ॥ మైళ్ళ భూభాగాన్ని కాజేసింది; అటు సోవియట్ సరిహద్దున కూడా సంఘర్షణలు ప్రేరేపిస్తోంది. అటు వంటప్పుడు చైనా విషయంలో కృశ్చేవ్ ప్రతిపాదన చెబితేవాని ముందు శంఖారవాన్లే తప్ప మరే ఫలితమూ ఉండదు.

కృశ్చేవ్ ప్రతిపాదనను భారతదేశం ఆమోదించగలగటమన్నది కూడా చాలా మటుకు పాకిస్తాన్, చైనాల పైఖరిలోవచ్చే మార్పుపైనే ఆధారపడి ఉంటుంది; ఈ రెండు దేశాలు భారత భూభాగాన్ని కబళించి తిష్ఠవేసుకుని ఉన్నాయి; అవశాశంచూచి కలసికట్టుగా మళ్లీ దెబ్బతీయడానికి పొంచి కూర్చున్నాయి. భారతదేశం శాంతి సామరస్యాలను కాంక్షిస్తూ తగాదాలను చర్చలద్వారా తేల్చుకోవాలని అభిలాషపడుతున్నా, అవతలి వారు కలసిరానిదే ఏకపక్ష సుముఖత్వంవల్ల లాభంఉండదు; సమితి తీర్మానాలను పాకిస్తాన్, కొలంబోరాజ్యాల ప్రతిపాదనలను చైనా తిరస్కరించాయి; దురాక్రమణకు గురియైన భూభాగం విముక్తం కాకుండా శాంతికోసమని ఎదుటిపక్షం షరతులపై భారతదేశం చర్చలకు సిద్ధపడటం ఆత్మగౌరవానికి హానికరం; దురాక్రమణ ప్రాంతాలు [illegible] మని భారతజాతిపట్టిన శపథానికి కూడా విరుద్ధం.

భారత్‌లో పెట్టుబడులు: అమెరికన్ల ఆసక్తి

త్వరలో బ్యాంకు రాక: పన్నుల వ్యవస్థ మారాలని బ్రిటిష్ ప్రతినిధి సూచన

న్యూఢిల్లీ, జనవరి 2: దేశంలో పెట్టుబడులు మళ్లీ పెట్టడానికి అమెరికన్ పెట్టుబడిదారులు ఇప్పుడు సుముఖంగా వున్నట్లు తెలుస్తున్నది. ఇటీవల వైస్ ప్రెసిడెంట్ సందర్భంలో వారు పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి లేదని పున్నారని, అయితే ఇక్కడి వ్యక్తివన్ను జేటులో మార్పులు చేయటం అవసరమని సూచించినట్లు తెలిసింది.

ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి పెట్టుబడుల మార్కెట్ పురోగతిగురించి, దేశంలో ఆర్థిక నిర్వహణకు, పెక్కు సర్వేలు తీసుకున్న ఫలితంగా దేశంలోని పారిశ్రామికవేత్తలు పెక్కు పథకాలను రచించారు. పైగా వారు విదేశీ పెట్టుబడిదారులతో మాటలకలం, సాంకేతిక నిపుణులు, గురించి, ఉత్తర ప్రత్యుత్తరాలు సాగిస్తున్నారు. అయితే పదేళ్ల ఆర్థిక సంవత్సరానికి ఆర్థికమంత్రి బడ్జెట్ ప్రతిపాదనలు ఎలా వుండగలవోనని ఎదురు చూస్తున్నారు. ముఖ్యంగా అభివృద్ధి పన్నులో మార్పులు రావచ్చునని, అప్పుడు తమ పథకాలకు విదేశీ పెట్టుబడులకు సంబంధించిన చిక్కులుకుతుది రూపం ఇవ్వగలని చూస్తున్నారు.

భారతదేశంలో పెట్టుబడులను బాగా వృద్ధి చేయుటకు పశ్చిమ జర్మనీ అధ్యక్షుడు పశ్చిమ జర్మన్ విదేశ వ్యవహారాల స్థానాలు సభ్యుడు శ్రీ ఎరికోర్న్‌హార్డ్ బ్లుమెన్‌షీల్డ్ నేడు ప్రపంచ వ్యవహారాల భారతీయులుండ లిలో ప్రసంగిస్తూ మాట్లాడారు. ఇవ్వటి నూర్కెట్ శక్తివంతమైనదని గమనించే మన దేశంలోని చిన్న, మధ్యతరగతి పారిశ్రామిక సేత్రలు భారత్‌లో మూలధనం పెట్టడానికి సిద్ధపడుతున్నారని, ప్రభుత్వంద్వారా తగు ప్రోత్సాహాన్ని స్తున్నదని చెప్పుకొచ్చారు. వివరంగా ముఖ్యమంత్రి పర్యటించకోవలసిన్నవారిచిక్కుసమస్యలన్నీ విడిపోగలవని తన్ పరిశీలనంగా పన్నులుపేటుల్లు, పోలీసు ప్రభావాలను గుర్తించి తగు ఏర్పాట్లు జరుగగలవని మన అభిప్రాయం తెలియజేశారు. జర్మనీ ఏకీకరణకై పశ్చిమ జర్మనీ వెల్లడిస్తున్న కోర్కె మూల సూత్రాలను సమర్పిస్తూ భారత్ ప్రకటిస్తే జర్మనీకి నైతికంగాను, రాజకీయంగాను, అండగా నిలిచినట్లు కాగలదన్నారు. జర్మనీ నూతన యువ నాయకులు ఈ ఏకీకరణ శాంతియుతంగాను, రాజకీయ స్థాయిలోను, జరగాలని వాంఛిస్తున్నట్లు తెలిపారు. అట్లాంటిక్ కూటమి విధానాన్నే తమదేశం కొనసాగిస్తుందని, స్వేచ్ఛాదేశాలతో [illegible] ప్రమాణాన్ని తమదేశం నిలబెడుతున్నదని పేర్కొన్నారు.

పెరిష్కోవారు గిల్టునగలు

మాస్కో, జనవరి 4: మాస్కోలో పున్న విదేశీ రాయబారుల భార్యలు శ్రీమతి వాలెంటీనా పెరిష్కోవాకు కంఠాభరాన్ని, కంకణాన్ని బహుమతిగా ఇచ్చారు.

ప్రపంచంలోని 46 దేశాల గిల్టు నాణాలతో ఈ నగలను తయారు చేయబడినాయి. సోవియట్ రష్యాతో దౌత్య సంబంధం కల్గిన 46 దేశాల నాణాలు ఈ నగల నిర్మాణంలో ఉపయోగించబడినాయి. స్వీడన్ రాయబారి భార్య శ్రీమతి హోల్మ్ ఈ నగలను శ్రీమతి పెరిష్కోవాకు సమర్పించారు.

ఈ ఉత్సవానికి శ్రీ కృశ్చేవ్‌గూడా హాజరైనారు.

పెద్ద ఉద్యోగి బర్తరఫు

అవినీతి నిర్మూలన చర్యల సందర్భంలో

న్యూఢిల్లీ, జన 3: సరఫరాలు, డిస్పోజల్స్ డైరెక్టరేటు లలోకు ప్రత్యేక పర్యవేక్షణ డైరెక్టరు బసుకు ఉద్యోగంనుంచి బర్తరఫు చేశారు. అవినీతిమూలాన కార్యక్రమం సంబంధంలో ఇది జరిగింది.

ఈ ఉద్యోగి కొన్ని కొన్ని ఫరంలో వివిధమైన వదబంధాలు పెట్టుకున్నాడు. చారిత్రల్ కొన్నికొన్ని లాభాలు పొందు తూనన్నాడు. ఒక బొంబాయివరంగర్గర మెయ్యి రూపాయలు పుచ్చుకున్నాడు. ఒక కారును కొని దానికి "ఎయిర్ కండిషన్" చేయించాడు. ఈ వసులన్నీ ప్రభుత్వానికి చెప్పకుండా చేశాడు. ఇటువ్యవహారాన్ని గురించి కేంద్రవిచారణాధికారి సంస్థలలోకు ప్రత్యేక పోలీసు విభాగంవారు దర్యాప్తు కొనసాగించారు. ఆ దర్యాప్తు ఫలితాలు ఆధారంగా ఈ ఉద్యోగిపై వేరం రుజా అయింది.

కాలేజి విద్యార్థులు నిరాహార దీక్ష

బెంగుళూరు, జనవరి 4: విధాన సౌధము ముందు 4 వ జట్టు కాలేజి విద్యార్థులు నిరాహార దీక్షకు [illegible] (స్వ.వి) [illegible]

ప్రజాస్వామ్యం: సోషలిజం

శ్రీ మాలవీయ ప్రత్యేక తీర్మానం

న్యూఢిల్లీ, జనవరి 1.

'ప్రజాస్వామ్యం – సోషలిజం' ముసాయిదా తీర్మానాన్ని భువనేశ్వర్ సమావేశాలకి ప్రతిపాదించబడ్డ శ్రీ కె. డి. మాలవీయా ఆమ తీర్మానంపై నేడు ఇలా వివరించారు.

"సోషలిజానికి సంబంధించిన కార్యక్రమంలో ఏదు ముఖ్యాంశాలు పొందుపరిచి. ప్రభుత్వరంగ విస్తరణ, అపార ధాన్యాలలో టోకు వ్యాపారం–ధరల నిర్ణయం, రైతులకు పరపతిసౌకర్యాలు, బ్యాంకుల జాతీయం, వ్యక్తులకివ్వే పారిశ్రామిక లైసెన్సులు రద్దుచేయటం, ఉద్యోగాల పునర్ వ్యవస్థీకరణ, పారిశ్రామిక వాణిజ్య సంస్థల ప్రభావంనుంచి సర్కారు వ్యవస్థను విముక్తి చేయడం."

"పథకాలలో వ్యవసాయ కార్యక్రమానికి అధిక ప్రాముఖ్యాన్నివ్వాలి. అందుకు గాను 1965 జూన్ నాటికి భూసంస్కరణలు పూర్తవాలి. ఆహారం, తిండిగింజలు ముఖ్యసరుకులలో ప్రభుత్వమే వాణిజ్యంచేయాలి. రెండేళ్లలో టోకువ్యాపారమంతా ప్రభుత్వపరంకావాలి. 1975 నాటికి 13 కోట్ల టన్నుల ఆహారోత్పత్తి జరిగేలా ప్రభుత్వం శ్రద్ధవహించాలి. రైతులకు అందుబాటులోవుండే చిన్న ట్రాక్టరువంటి 1966 లో ప్రారంభించాలి. 1972 నాటికి 20 లక్షల ట్రాక్టర్లు సమకూర్చగలగాలి."

"పెట్రో-కెమికల్ పరిశ్రమలు, ఆటోమొబైల్స్, ఇంజిన్ ప్రభుత్వరంగ కార్యక్రమాలకు సహాయంగావుండాలి. ఎరువులు, రవాణా పదుపాయాలు లేనిదే అవసరాలు తీరవు, అభివృద్ధి కార్యక్రమాలు సాగవేవు."

"ఈ వనులన్నీ జరగాలంటే కవన్సీస్తో అదుపు నిధిచాలి. బ్యాంకులు జాతీయం చేయాలి. సమాకారవ్యవస్థ చిన్నవైతులు తమ వాడకపు పన్ను వసులు పొందారు. పారిశ్రామిక విధాన తీర్మానం మరింతగట్టిగా నిర్వచించాలి. చెక్కెర, వస్త్ర పరిశ్రమలువంటివి ప్రభుత్వ రంగంలో చేరి తీరవలి. లవ్వుపై పన్నులు పెంచాలి. ప్రభుత్వపు జరగకుండా రాగలభాలు అభిస్తాయి. గ్రామీణపరిశ్రమలు విస్తరణ సహకారరంగంలో జరగవ్వాలి."

"ప్రపంచం అనివార్యమయ్యే ముఖ్యమయిన మందుబిల్లు సమాజ ఆధీనంగావాలి. భారీ ఎత్తు సగ్గుపాదిశ్రమలు లేనులజరగాలి. 1975 నాటికి 10 కోట్ల ఇండస్ట్రియల్ నిర్మాణం జరగాలి."

"దేశంలో పెట్రోలు పరిశ్రమ అవకరవకలుగా పెరుగుతున్నందున సరియైన ప్రజాస్వామిక, సామ్యవాద, వాతావరణస్థితి జరగలేదు. నీటిపై యూలమార్గం పాత్రులు వ్యాపారస్థులకు, పారిశ్రామికవేత్తలకు వుండరాదని నిషేధించారు. అది జరగకపోతే ప్రభుత్వస్వేచ్ఛకు సమాదం ఏర్పడి ప్రజాస్వామిక విధ్వాన్తి నిరోధించబడుతుంది. కనుక పారిశ్రామిక వేత్తలు, బ్యాంకర్లు, పెద్దవ్యాపారుల కబంధహస్తాలనుంచి ప్రభుత్వం విముక్తి కలిగించాలి. నిజాయితీని శంకించనవసరంలేని వ్యక్తులు, సంస్థల అభివృద్ధిలో ప్రభుత్వం నిర్వహించవలసిన పాత్ర ఉన్నది."

నిత్యజీవితంలో

అశోకమహాత్మా వ్యవహారం

* శ్రీ కృష్ణ భాటియా *

శ్రీలంకలో మహాత్మాకు ప్రణాళిక రచయితలు ఎంతో ప్రీతిపాత్రమైన వ్యాపంగం ఈ రంగంలో ఆయన ప్రశంసనీయమైన కృషి జరిపే అవకాశం కూడా లేక పోలేదు. అంటే రాక ప్రణాళికా సంఘానికి స్థైర్యం నూతన ప్రతిభ, ఆలోచనల ఆవిష్కరణ ఎంతైనా ఉంది. అయినప్పటికీ శ్రీ మహాత్మా చేసిన సేవన్ని త్రోసి పుచ్చడానికి ఏ ఎస్. పి. నాయకులకు ఇదేనీ కూడా అగిన కారణాలుగా కనిపించటం లేదు.

పార్టీ సహచరులలో శ్రీ మహాత్మా పట్ల గౌరవం కలవారు చాలా మంది ఉన్నారు. కాని ఆయన విషయంలో మెత్తదనం చూపితే, పార్టీలోని ఇతరులు కూడా మెతకవైపు వస్తుందని కొందరు పి. ఎస్. పి. నాయకులు భయం పడుతున్నట్లుగా కనిపిస్తోంది.

శ్రీ మహాత్మా పార్టీతో అమరు గల అనుబంధాన్ని కొనసాగించుకోవాలని ఆదుర్దా పడుతున్న విషయం అందరికీ తెలిసిందే. ఆయన మాటలలోనే చెప్పాలంటే ప్రజా సోషలిస్టు పార్టీ ఒక్కటే ఆయనకు తల దాచుకునేందుకు చోటు ఇస్తోంది. ఆ కాస్త ఆశ్రయం కోల్పోవటం ఆయనకు ఇష్టం లేదు. చిత్తన్నప్పటికీ కాంగ్రెసు ప్రభుత్వానికి దాదాపు ఒక అనుబంధ సంస్థగా పని చేస్తున్న ప్రణాళిక సంఘం అధిపతిగా ఉంటూ, ఒక ప్రతి పక్షంలో ప్రముఖ కార్యకర్తగా ఆయన ఎలా వ్యవహరించగలగాలో వూహించటం కష్టం.

ప్రణాళిక సంఘం సభ్యుని శ్రీ మహాత్మా స్వీకరించడానికి, భోపాల్ సమావేశంలో పార్టీ ఆమోదించిన తీర్మానానికి మధ్యగల నైరుద్యం విస్పష్టంగా గోచరిస్తోంది. అయినప్పటికీ ఈ నాడు దేశంలో సోషలిస్టు మవుతున్న రాజకీయ సామర్థ్యం దృష్ట్యా పరిశీలిస్తే, ఆయన చర్యను పి. ఎస్. పి. కార్య వర్గం అంతగా నిరసించ వలసిన పని లేదు.

భారత కమ్యూనిస్టు పార్టీలో పెకింగ్ అనుకూల వర్గం, మాస్కోను మాచి దక్షిణం పంచే వర్గంలో కలసి ఉండే అధిపత్యత వెంటుంటోంది. కాంగ్రెసు పార్టీలో శ్రీ మొరార్జీ దేశాయ్, శ్రీ ఎస్. కె. పాటిల్ శ్రీయుతులు కృష్ణమీనన్, కె. డి. మాలవియాలలో కలసి సహ జీవనం సాగిస్తున్నారు. ఈ పరిస్థితులలో క్రమ శిక్షణను బద్ధితంగా అమలు జరిపే ప్రత్యేక సంప్రదాయమేమీ లేని ప్రజా సోషలిస్టు పార్టీ, ఇందుకు భిన్నంగా వ్యవహరించటం విశేషంగానే కనిపిస్తోంది.

శ్రీ మహాత్మా విషయంలో ఔదార్యం చూపేందుకు పి. ఎస్. పి. కార్యవర్గానికి, ఇంత పార్టీలో వ్యక్తం చేస్తున్న ఈ వాన వైశాల్యం తగిన కారణంగా తోచకపోతే, దానికి ఒక్క సంగతి స్పష్టం చేయవలసి ఉంది. సాయవాద వ్యవస్థ స్థాపనకు తాము దశాబ్దం పాటు కృషిచేసి సాధించిన దానికంటే అధికతరమైన పరిణామం శ్రీ మహాత్మా ఈ నూతన పదవిలో ఒక్క సంవత్సరం పాటు ఉండి సాధించగలరని చెప్పవలసి ఉంటుంది.

* * *

పార్టీ ఎంత గట్టిగా మందలించినా శ్రీ మహాత్మా ప్రణాళిక సంఘంలో తమ పదవిని విడనాడక పోవచ్చునని అశించవచ్చు. ఆయన ఆ పదవిలో స్థిర పడిపోయి, దాని నిర్వహణలో సామర్థ్యం, ఉత్సాహం చూపుతున్నారని వార్తలు అందుతున్నాయి. ప్రధాన మంత్రి అప్పగాన్ని అంగీకరించే ముందే శ్రీ మహాత్మా ఈ విషయంలో తమ పార్టీ సహచరుల భావాలు ఎలా ఉంటాయో అంచనా వేసుకుని ఉండాలి. అందువల్ల తమ సహచరులు మందలించినంత మాత్రాన ఆయన ఆ పదవి పట్ల విముఖత్వం ప్రదర్శించే అవకాశం లేదని తెలుస్తోంది.

దీని అర్థం శ్రీ మహాత్మాకు పదవి వ్యామోహం పట్టి పీడిస్తోందని కాదు. పదవీ వ్యామోహమే ఆయనను ఈ నిర్ణయానికి ప్రేరేపించిందనటం ఆయనకు అన్యాయం చెయ్యటమే అవుతుంది. కాంగ్రెసు ప్రభుత్వంలో పదవే కావాలనుకుంటే శ్రీ మహాత్మా కొన్ని ఏళ్ల క్రిందటే సులభంగా దానిని సాధించ గలిగే వారు. నిజానికి ఆయన అడిగిందే తడవుగా కాబినెట్‌లో ఏ నాడో సీనియర్ హోదా లభించేది.

ఏమైనేసం ప్రణాళిక సంఘంలో శ్రీ మహాత్మా చేరడాన్ని బట్టి, ప్రజా సోషలిస్టు పార్టీలో కూడా జీవితం ఎంత నిరాశజనకంగాను, రాజకీయంగా ఎంత అసంతృప్తి కరంగానూ ఉంటుందో మారిత మవుతోంది. ప్రభుత్వాన్ని ఏర్పాటు చెయ్యగలమన్న ఆశాభావం ఆ పార్టీకి లేక పోవటమే ఈ నిస్పృహకు కారణ మనుకోవచ్చు. [illegible] ప్రతి పక్షంగా [illegible] పార్టీగా [illegible] కూడా శ్రీ మహాత్మా [illegible] కర్తలకు [illegible] మార్గాలు [illegible] ఎలుంది. సిద్ధాంతాలను ఛిద్రకరించుకొని అయితేనేమి, వ్యక్తి గత కారణాలవల్ల పైకేసి ఆ పార్టీలో ఎల్లప్పుడు అసంతృప్తి తగాదాలు జరుగుతూనే వున్నాయి. కాంగ్రెసుకే లక్ష్య శుద్ధి సోయంతి కుమక, కొత్తగా వచ్చేవారికి అది ఎట్టి మినహాయింపు కలిగించలేదు.

* * *

సంబాల్ కాంగ్రెసు తిరుగుబాటు దారులు, వారి అనుయాయులు ఇటీవల రాష్ట్ర రాజకీయ వేదం చేసుకున్నప్పుడు తాము రాష్ట్రప్రభుత్వాలు పాత్ర నిర్వహిస్తున్నామనుకుని కేరళలో కమ్యూనిస్టు మంత్రి వర్గాన్ని కూల్చివేసిన ప్రతిపక్షాల సమైక్య సంఘటనలో తమను తాము పోల్చుకున్నారు. ఇల్లు అలకగానే పని అన్నట్లు ఆదరాతిశయాన్ని సూచిస్తే సూచిస్తోందని వేరే చెప్పనవసరం లేదు.

పీలు పదవీద్యులను చేయదలచిన సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్, శ్రీ నంబూద్రిపాద్ కంటే ఎక్కువగా ప్రజాభిమానం మూటగొన్న వ్యక్తి కాక పోవచ్చును గాని, ఆ కారణం చేత ఈ తిరుగు బాటు దారులు కేరళలో కాంగ్రెసు పార్టీ సాధించినంత విజయం సాధించగలమనుకునే వీలులేదు. సర్దార్ ప్రతాప్‌సింగ్ (పత్యర్థులు తమ విజయావకాశాలను గూర్చి అంచనా వేసుకోనటంలో, కేరళలో ఆ నాడు (పతి పక్షాలకు వైతికంగాను, రాజకీయంగాను లభించిన కేంద్ర ప్రభుత్వం అండను విస్మరిస్తున్నారు. సమ్యోగసమ్మతిని పదవీ భ్రష్టుణ్ణి చేసింది కేంద్ర ప్రభుత్వం సుదీర్ఘ కాలమే కాని, ప్రతిపక్షాల అందోళన కాదు.

ప్రజల జ్ఞాపక శక్తి అనుకున్నంత పరిమితి మైంది కూడా కాదు. అందువల్ల ముఖ్యమంత్రిని దింపివేయడానికి ప్రజాతంత్ర పార్టీ చేస్తున్న ప్రయత్నం దెబ్బ తినవచ్చు. ఈ నూతన పక్షం నాయకులలో పలువురు విన్న మొన్నటి వరకూ సర్దార్ ప్రతాప్‌సింగ్‌కు సన్నిహిత మిత్రులు. ఆయన ఆశ్రయంవల్లనే వారిలో పెక్కుమంది రాజకీయ రంగంలో పైకి వచ్చారు. తాము ఈ నాడు విరసిస్తున్న పనులు చెయ్యటంలో వారు ఇదివరలో ఆయనకు తోడ్పడిన వారే. గతాన్ని కప్పివుచ్చటం వారు తేలికగా చేయగలిగిన పనాటా!

(స్టేట్స్‌మన్ సౌజన్యంతో)

లేఖలు

కొండ నుంకేసుల గ్రామానికి ఆస్పత్రి

ఆర్యా, మా కొండనుంకేసుల గ్రామం జిల్లా కేంద్రమైన కడపకు సుమారు 75 మైళ్ల దూరంలోను, తాలూకా కేంద్రమగు జమ్మలమడుగుకు సుమారు 22 మైళ్ల దూరంలోను వున్నది.

సుమారు 2000 జనాభాగలిగి ప్రాథమిక, మాధ్యమిక, ఉర్దూ పాఠశాలలు, బ్రాంచి పోస్టాఫీసు, ఎలెక్ట్రికల్ సర్కిల్ గ్రామ సహకారులు హెడ్‌క్వార్టర్స్‌గల పెద్దగ్రామం.

ఈ గ్రామానికి రోడ్డు సుమారు 5, 6 మైళ్లదూరంలో వుంది, మా గ్రామానికి చుట్టూ–ఊరే, కోనేరుకుంట్లతాలూకా సుజాతాపురం, కొన్నూరు గ్రామాలలో రూరల్ డిస్పెన్సరీలు వున్నవి. ఇవి మా గ్రామానికి 10 మైళ్లదూరం బండ్లబాట తప్ప లేదు.

మా గ్రామంలో వైద్యులు పొత్తిగాలేదు. గ్రామంలోని రోగులు, సర్వకాలంలో ఆస్పత్రికి వెళ్ళాలంటే ఎడ్లబండ్లు, దొర్లపుమంచాలమీద ఎత్తుకొని పోవాలంటే దారిలో మరణించినవారు కొందరు, ఒకవేళ ఆస్పత్రి చేరినను మందులులేకనో డాక్టరు లేకనో మరణించినవారు కొందరు. ఇక గర్భవతుల కష్టాలు చెప్పనలవికాదు.

ఇలాంటి కష్టాలను గురి అగుచూ, మా గ్రామంలో ఒక రూరల్ డిస్పెన్సరీ స్థాపించ వలసినదిగా జిల్లా బోర్డులకు కాంగ్రెసు ప్రయత్నం చేయుచున్నాము.

బోర్డులు పోయి, అధికార పరికేంద్రీకరణ ద్వారా పరిషత్ ఉపాధ్యాయతి సమితులు రాష్ట్రం మొత్తంగా మా కష్టాలు గుర్తెరిగి ఆస్పత్రి పెట్టినన్న మా ఆశ నిరాశకే నిరాశ అవుతున్నది. మా లాంటి కష్టమును గూర్చి పరిషత్‌కేసు, మండలాధ్యక్షులకేసు, ఎత్తిరా ముఖ్యంగా మేము ప్రభుత్వానికి విన్నవించుకొంటిమి. మండలాధ్యక్షులు మా గ్రామంలో అస్పత్రి అర్జంటుగా ఆస్పత్రిని ఏర్పాటు చేయుటకై గత రెండు మాసాలు సంవత్సరములుగా సమితిలో తీర్మానం చేయటం ప్రభుత్వముదాలి మంజూరుకై పంపటం జరుగుతుంది. అయితే 2 సంవత్సరములక్రితం హైదరాబాదువెళ్లి ఇండియన్ మెడికల్ డైరెక్టరుగారికి జమ్మలమడుగులో ఆస్పత్రి ఏర్పాటుచేశాము. ఈ సంవత్సరంకూడా పెట్టాలంటూ మా మండలాధ్యక్షులు తిరిగి పంపిన విన్నపం చేసి పనివలసినదిగా ప్రభుత్వంవారు కోరియున్నారు. మా మండలాధ్యక్షులు బిల్డింగు ఉచితంగా యిచ్చుటకు తీర్మానం పంపుచూ కోరగా మా మండలాధ్యక్షులు ఉచితంగా బిల్డింగు ఉచితంగా యిచ్చేదమని తీర్మానం పంపినారు. అందుకై మా గ్రామంలో ఆస్పత్రి స్థాపించవలసి వచ్చిన సమితివారు శిథిల్పు చేసారు.

గత ప్రభుత్వంవారు దయయుంచి జాప్యం లేకుండా యీ సంవత్సరం మా గ్రామమందు రూరల్ డిస్పెన్సరీని ఏర్పాటు చేయుటకుగల పత్రత్వ పంపవలెనని మనవి చేయుచున్నాము.

(కొండనుంకేసులగ్రామం, పి. వీరారెడ్డి. జమ్మలమడుగు తా.) సంచాయతీ ప్రెసిడెంట్.

కడప రేడియో కేంద్రం

ఆర్యా, భారత ప్రభుత్వం కడపలో హైదరాబాదుకు అనుబంధకేంద్రంగా 1963 జూన్ 17 వ తేదీన ప్రసార కేంద్రాన్ని స్థాపించినది. ఈ కేంద్రాన్ని ఆ రోజున ప్రారంభిస్తూ అప్పటి కేంద్ర రేడియో సమాచార శాఖా మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి త్వరలో యీ రిలే కేంద్రాన్ని స్వతంత్ర కేంద్రంగామార్చి రాయలసీమ శ్రోతలకు రాయలసీమ కళాకారులను, విద్యావంతులను, మేధావులను అందుబాటు చేయగలమని వాగ్దానం చేశారు. ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి శాఖామాత్యులు శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ఆ విషయంలో రాష్ట్ర ప్రభుత్వంకూడా సర్వవిధా తోడ్పడగలదని తమ ప్రారంభోపన్యాసంలో వాగ్రుచ్చారు.

దురదృష్టవశాత్తు శ్రీ గోపాలరెడ్డి యిప్పుడు మంత్రివర్గంలోలేరు. శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారైనా ఈ విషయాన్ని భారత ప్రభుత్వానికి రాయలసీమ రేడియో శ్రోతలకు సహాయపడగలరని ఆశిస్తున్నాను.

కడప కేంద్రం 20 కిలోవాట్ల శక్తివంతమైనది. 15 లక్షరూపాయలు ఖర్చుపెట్టి దీనిని స్థాపించారు. శాంతిప్రదేశం ఖర్చుపెట్టి ప్రజలకు ఉపయోగపడుతున్నదా అంటే అది శూన్యం. సాయంత్రం 6 గంటలనుంచి రాత్రి 9-30 గంటలవరకు హైదరాబాద్ 'బి' కార్యక్రమాలు రిలే చేస్తూ యున్నారు. 3½ గంటలు ప్రసారాలు. ఈ రిలేకేంద్రంకూడా పూర్తికాదు. కాని కడప కేంద్రంవారు హైదరాబాదు 3 ప్రసారాలు రిలే చేయటమేకాకుండా సొంతంగా ప్రసారంతోకూడా కత్తిరింపు చేస్తూయున్నారు. ఇది దొంగ ప్రసారమా!

ఏదయినా కేంద్రంకూడా 20 కిలోవాట్ల కేంద్రమే స్వతంత్ర కేంద్రంగా పనిచేస్తూ యున్నది. కడపమాత్రం యెందువల్ల అనుబంధ కేంద్రంగా వుండాలి? దీనిని ప్రకటించి రాయలసీమ శ్రోతలు తమ ప్రతినిధులద్వారా రాష్ట్రప్రభుత్వంపై పత్రిదిలెట్టి కడప కేంద్రాన్ని స్వతంత్ర కేంద్రంగా చేయకపోయే ముందు కనీసము హైదరాబాదునుంచి ఉదయం 6-30 నుంచి రాత్రి 10-30 వరకు లేక కనీసం 11 గంటలవరకు ప్రత్యేక కార్యక్రమాలన్నీ ప్రసారంచేయుటకు చేయమని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇ. నాగముని (కడప)

పంచదార పరిశ్రమ అభివృద్ధిమండలి

ఏటి కొప్పాకలో జనవరి 10 న సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 3: దేశంలో పంచదార ఉత్పత్తి పెంపుదలచేసే మార్గాలను గూర్చి చర్చించడానికిగాను పంచదార పరిశ్రమ అభివృద్ధిమండలి జనవరి 10 వ తేదీన ఏటి కొప్పాక (ఆంధ్రప్రదేశ్) లో సమావేశం కాబోతున్నది.

1954 లో ఈ మండలి వెంకొల్పబడింది. ఇందులో పంచదార పరిశ్రమనుగురించి బాగా తెలిసిన నిపుణులు, పంచదార కార్మికుల ప్రతినిధులు, మిల్లు యజమానుల ప్రతినిధులు, నిమిషయదార్ల ప్రతినిధులు సభ్యులుగా నియమితులైనారు. కేంద్ర లాభాల వ్యవసాయశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎల్. జి. రాజ్యాధ్యక్షులు ఈమండలి అధ్యక్షులు.

ఐ. ఏ. ఎఫ్. మిగ్ విమానాలకు ప్రమాదం

న్యూఢిల్లీ, జన 3: భారత విమానదళం లాలోకు రెండు మిగ్ విమానాలు ప్రమాదానికి గురయ్యి పాడయినాయి. ఈ సంగతుల ఆదివారం చండీగర్ నుంచివస్తూవుండగా డిశంబరు 21 న జరిగింది.

ఆ విమానాలలోవున్న పైలట్‌లు గాలి గుమ్మటాలు పారాచూట్‌లో బయటికి దూకి ప్రాణాలు రక్షించుకున్నారు.

ఏడెన్‌లో నిమ్మకాయలకు గిరాకి

హైదరాబాద్, జనవరి 2: ఏడెన్‌లో నిమ్మకాయలకు గిరాకీ బాగా ఉందని, అందువలన ఏడెన్‌కు నిమ్మకాయల ఎగుమతికి మంచి అవకాశాలున్నాయని ఏడెన్‌లోని

ఆంధ్రపత్రిక సాంస్కృతికోపబింధం

ఆంధ్రపత్రిక — ఆదివారం, జనవరి 5, 1964



టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్ భవనాల దృశ్యం: 9 అమెరికన్ విశ్వవిద్యాలయాలు కలసి దీని అభివృద్ధికి సహాయపడుతున్నవి. పౌర్వభాగంలోని అత్యుత్తమ ఉన్నత సాంకేతిక విద్యాలయంగా ఇది రూపొందుతున్నది.

ఉత్తరాది ప్రాజెక్టులు: అమెరికా సహాయం- 2

కాన్‌పూర్ ఇన్‌స్టిట్యూట్

ఎస్. రామచంద్రయ్య

భారత్‌కు అమెరికా విద్యారంగంలో పెద్దగా సహాయం చేస్తున్నది. విద్యారంగంలో అభివృద్ధికి అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ 1953 నుండి తోడ్పడుతున్నది. అఖిల భారత వైద్య విద్యా సంస్థ (న్యూఢిల్లీ— ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్), భారత సాంకేతిక విద్యా సంస్థ (కాన్పూర్— ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ) తదితర విద్యా సంస్థల అభివృద్ధికి ఈ సంస్థ ధనమును, నిపుణులను అర్పింపజేస్తుంది.

అఖిలభారత వైద్య విద్యాసంస్థ

దేశంలో— అర్హులైన డాక్టర్లు, నర్సుల అవసరం ఎంతైనా ఉంది.

భారత్‌లో ప్రముఖ వైద్య విద్యా సంస్థగా ఉంటుందనే ఉద్దేశ్యముతో ఈ కళాశాల 170 ఎకరాల స్థలంలో వెలకొల్పబడినది. వైద్య విద్యా ప్రాముఖ్యతను పెంపొందించే నిమిత్తము దీనితో సహా మూడు వైద్య కళాశాలలకు అమెరికా సహాయము చేస్తున్నది. ఈ కళాశాలలో విద్యార్థులకు అండర్ గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులను తత్సంబంధ విషయాలను బోధనావిధులను బోధిస్తున్నారు. అయితే వైద్యంలో పరిశోధనకు అధిక ప్రాధాన్యము ఇస్తున్నారు. అన్ని ప్రాంతాల [illegible]

ఈ కళాశాల భవనాలను చూచినప్పుడు, ఇవి నిర్మాణంలో అభివృద్ధి ప్రస్ఫుటంగా కన్పిస్తుంది. విద్యార్థులకు బోధించే బ్యాక్టు, "ప్రి— క్లినికల్ బ్లాకు, నర్సుల క్వార్టర్లు భవనాలు, సిబ్బంది తదితరుల నివాస గృహాలు నిర్మింపబడినవి; ఉపయోగించుకోబడుతున్నవి. "కాట్ పేషంట్" బ్లాకు నిర్మాణము జరుగుతున్నది. త్వరలో ఈ బ్లాకు ఈ కళాశాలలో పనిచేయడం ప్రారంభిస్తాయని తెలుస్తున్నది. 770 పడకలతో శాశ్వతంగా ఉండే ఆస్పత్రి భవనాల నిర్మాణము కూడా జరుగుతున్నది. నర్సుల క్వార్టర్స్ భవనాలు తదితర భవనాలలో 350 పడకలతో తాత్కాలికంగా ఒక ఆస్పత్రి నిర్వహించబడుతున్నది. ఇక అధ్యాపక వర్గము వారంతా ఉన్నత స్థాయిలో శిక్షణ పొందినవారే; వైద్య శాస్త్ర విభాగ అన్నిటిలో "స్పెషిస్టులు ఉన్నారు. సర్జికా వైద్యంలో గ్రాడ్యుయేట్ కోర్సు 50 మంది పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సు 250 మంది పడుపుకుంటున్నారు.

కాలేజి తాలూకు ఆస్పత్రి నిర్మాణానికి, దానికి కావలసిన పరికరాలను సమకూర్చేందుకూ అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ రు 2.9 కోట్లు గ్రాంటుగా ఇచ్చినది. ఆస్పత్రి పాలనా సలహాదారుగా శ్రీ ఇర్వింగ్ ఏ. పేలర్‌ను ఈ కళాశాలకు నియమించినది. కేంద్ర ఆరోగ్యశాఖ మాజీ మంత్రి రాజకుమారి అమృతకౌర్ ఈ కళాశాల పాలకవర్గం అధ్యక్షురాలు. డా. బి. బి. దిక్షిత్ డైరక్టరు. కల్నల్ ఆర్. ఎల్. మెహతాఆస్పత్రి సూపరింటెండెంట్.

కాన్పూర్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్

దేశ ఆర్థికాభివృద్ధి సాధనకు ఉన్నత విద్యావంతులైన ప్రజలు, సాంకేతికమైన పనులను నిర్వహించే నైపుణ్యము కలవారు చాలా మంది అవసరము. ఇలాంటి వారిని సమకూర్చుకునేందుకు ఇంజనీరింగ్ కళాశాలలు, సాంకేతిక విద్యా సంస్థల అభివృద్ధికి భారత ప్రభుత్వము ప్రాధాన్యము నిస్తున్నది.

ఇంజనీరింగ్ విద్యా నివ్వయంలో స్వయం సమృద్ధమయ్యేందుకు భారత్‌కు సహాయము చేయడమే అమెరికా ప్రధాన లక్ష్యము. సుశిక్షితులైన ఇంజనీరింగ్ టీచర్లను తయారు చేసేందుకు భారత్ ఎంచుకున్న 5 సాంకేతిక విద్యా సంస్థలకు అమెరికా నేడు తన సహాయాన్ని కేంద్రీకరిస్తున్నది. భారతీయులైన 'ఫ్యాకల్టీ' సభ్యులకు అమెరికాలో శిక్షణ నిచ్చేందుకు, భారత సాంకేతిక విద్యాసంస్థలకు అమెరికన్ ప్రొఫెసర్లకు, పరికరాలను, పుస్తకాలను సమకూర్చేందుకుగాను రు 79 లక్షలు అమెరికా గ్రాంటుగా ఇచ్చినది.

అమెరికా సహాయము పొందుతున్న అనేకంటిలో ఒకటైన ఈ కాన్పూర్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్ ఒకటి. 1960లో 1050 ఎకరాల స్థలంలో ఈ కాలేజి భవనాల నిర్మాణం ప్రారంభమైనది. ఇప్పుడీ కాలేజి అధ్యాపకవర్గంలో 100 మందికి పైగా పని చేస్తున్నారు. ప్రస్తుతము కెమికల్, ఎలెక్ట్రికల్, మెకానికల్, మెటలర్జికల్, ఇంజనీరింగ్‌లో మొత్తము 600 మంది విద్యార్థులు అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులు చదువుతున్నారు. విద్యార్థులు అక్కడే ఉంది చదువుకొనవలసి ఉంటుంది. గనుక 400 మందికి సరిపడే హాస్టలు భవనాలున్నారు. కాలేజి ఆవరణలోనే మాత నంగా కట్టిన ఇళ్లలో 40 మంది అధ్యాపకులు ఉంటున్నారు. 2వర్క్‌షాప్‌లు, ఇంజనీరింగ్ బ్లాకు, స్టోర్సు బ్లాకుల నిర్మాణం పూర్తయినవి. అవి ఉపయోగించుకో బడుతున్నవి.

దేశంలోని ఇంజనీరింగ్, టెక్నాలజీ కళాశాలలో ప్రముఖమైనదిగా ఉండేట్లు ఈ కాలేజి సమూలా రూపొందించ బడినది. దీనికి అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ రు 4.4 కోట్లు దాకా గ్రాంటు ఇచ్చింది. ఈ కళాశాల అభివృద్ధికి 5 అమెరికన్ విశ్వవిద్యాలయాలు, 4 సాంకేతిక విద్యా సంస్థలు సహాయము చేస్తున్నాయి. సాంకేతిక సలహా నివ్వటం, సైంటిఫిక్ పరికరాలను, పుస్తకాలను సమకూర్చుటం, అమెరికాలో ఉపాధ్యాయులైన వారికి 'ఫ్యాకల్టీ' సభ్యులుగా శిక్షణ నివ్వటం ద్వారా ఈ కళాశాలకు సహాయం అందుతున్నది.

ఈ కాలేజికి పంపిన పరికరాలను మే నెలలోనే అమెరికా 42 లక్షల డాలర్లు విలువ చేయగలుంచింది. 1966 లో డాలర్లలోను, రూపాయలలోను అటువంటి గ్రాంటు లభించవచ్చు. ప్రస్తుతము 20 మంది అమెరికనులు ఈ కళాశాలలో పనిచేస్తున్నారు. అమెరికాలో శిక్షణ పొందడానికి 1962 నవంబర్‌లో కళాశాల అధ్యాపక వర్గం నుండి ఒకరు వెళ్లారు. ఈ నెలలో మరో ఇద్దరు వెళ్లవలసి ఉన్నది. నేటికి ఈ కాలేజికి 10 లక్షల డాలర్ల విలువ చేసే పరికరాలు సైన్సు పుస్తకాలు అమెరికా నుండి కొనడమైనది. గత జూలైలో ఐ. బి. ఎం. 1620 'కంప్యూటర్' పనిచేయడం ఆగస్టు నుండి పని చేస్తున్నది. భక్కడ దొరకని పుస్తకాలను అమెరికాలో కొని, సబ్సిడీ రేట్లకు విద్యార్థులకు విక్రయిస్తున్నారు. కాలేజి గ్రంథాలయాన్ని అభివృద్ధి చేసే బాధ్యతను పర్డ్యూ యూనివర్సిటీ (అమెరికా) నిర్వహిస్తున్నది. ఇందుకు గాను పీరియాడికల్స్‌ను, పుస్తకాలను ఆ విశ్వ విద్యాలయం కొని పంపుతున్నది.

ఈ ఏడాదే ఈ కాలేజిలో పీహెచ్‌డి నాటికల్ ఇంజనీరింగ్ కోర్సు ప్రారంభించ బడుతుంది. ఒకటి, రెండేళ్లలో సైన్సులో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులు ప్రారంభింపబడుతవని తెలుస్తున్నది.

పారిశ్రామికాభివృద్ధిని సాధించాలంటే బొగ్గు, ఇనుము, తదితర ముడిపదార్థాలు ఫ్యాక్టరీలకు చేరాలి. ఆ ఫ్యాక్టరీలలోతయారైన వస్తువులు మార్కెట్‌లకు చేరుతుండాలి. ఇందుకు రైల్వేలు అభివృద్ధియైనవి గాను, సమర్థవంతమైనవి గాను ఉండాలి.

భారత్‌లో రవాణా వసతుల విస్తరణకు కూడా అమెరికా సహాయం చేస్తున్నది. ఈ సహాయంలో ఎక్కువభాగం రైల్వేలకు లభిస్తున్నది. ఈ సహాయముతోనే డీసెల్, ఎలెక్ట్రికల్ రైలు ఇంజనులు విదేశాలలో ఖరీదు చేయబడుతున్నవి. రైల్వేలను అధునికమైనవిగా చేసుకునేందుకు అమెరికా భారత్‌కు మొత్తము రు 106.9 కోట్లు సహాయము చేసింది.

గత ఏప్రిల్ 21వ వారణాశిలో అమెరికా మాజీ రాయబారి శ్రీ గాల్‌బ్రెత్ వారణాసి డీసెల్ ఇంజన్ల కర్మాగార నిర్మాణానికి, భారత రైల్వేలకు అత్యవసరమైన 54 బి. జి. డీసెల్ రైలు ఇంజన్లను అమెరికాలో ఖరీదు చేసేందుకు రెండు ఋణాల క్రింద మొత్తం రు 16.6 కోట్లు ఇస్తున్నట్లు ప్రకటించారు. రైలు ఇంజన్లు కొనేందుకు గాను 158.5 లక్షల డాలర్లను అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ సమకూర్చుతున్నది. ఈ ఏడాది ప్రారంభంలోనే ఈ ఇంజన్లు గ్రాంట్‌కు రాగలవని తెలుస్తున్నది. రెండవ ఋణము 190 లక్షల డాలర్లు ఎగుమతి దిగుమతులు బ్యాంకు నుండి ఇవ్వబడుతున్నది. ఫ్యాక్టరీ నిర్మాణానికి, ఉత్పత్తి ప్రారంభించిన రైలు ఇంజనులను తయారు చేయుటకు అవసరమైన విడి భాగాలను దిగుమతి చేసుకునేందుకు అమెరికా మధ్యే విదేశీద్రవ్యాన్ని సమకూర్చేందుకు కుదే శించబడినది ఋణము. ఈ ఋణాన్ని 53/4 ఎన్నిలేటులో 15 సంవత్సరాలలో చెల్లించవలసి ఉంటుంది.

వారణాశి డీసెల్ రైలుఇంజన్ల కర్మాగారంలో రు 20 కోట్ల ఖర్చుతో 220 ఎకరాల స్థలంలో అమెరికా సంస్థ 'అల్కో' సాంకేతిక సహకారముతో భారత రైల్వే శాఖ వారు నిర్మిస్తున్నారు.

ఈ ఫ్యాక్టరీలో ప్రథమదశ ఉత్పత్తి కార్యక్రమం ఇటీవలనే ప్రారంభమైనది. దిగుమతి చేసుకోబడిన విడిభాగాలతో ప్రథమ డీసెల్ రైలు ఇంజను తయారు చేయబడినది. (దీనికి ఈ నెల 3వ మాజీ రేలు యాంగ మంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి ప్రారంభోత్సవం చేశారు.) ఇది భారత రైల్వేల అభివృద్ధికి కారణలోను, సాంకేతికాభివృద్ధిలోను మరొక మైలురాయి వంటిది. దేశానికి భారత రైల్వేశాఖ ప్రసాదించిన నూతన సంవత్సర కానుక.

తృతీయ ప్రణాళిక కాలంలో 299

(9 వ పేజీ చూడుడు)



విద్యార్థి చేస్తున్న పరిశోధనను ఒక అమెరికన్ ఆచార్యుడు స్వయంగా పరిశీలిస్తున్న దృశ్యం. ఇక్కడ మొత్తం 20 మంది అమెరికన్ అధ్యాపకులు పనిచేస్తున్నారు.

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన

శాస్త్రవేత్తలు- 42

రిచర్డ్ బర్డ్

రచన: పాట్రిక్ : గెట్జ్

1921 లో బ్రిటిష్ నౌకాదళం ఇంగ్లండ్‌నుండి అమెరికాకు ఒక గాలిగుమ్మటాన్ని పంపటానికి ఏర్పాట్లుచేసింది. దాని నిబ్బందిలో రిచర్డ్ బర్డ్ ఒకరు. ఆయన గాలిగుమ్మటం ఎక్కడానికి లండన్ వెళ్ళారు. ఆయన ఎక్కడ. ఎప్పుడు పనికి హాజరు కావల్సినది అధికారులు ముందుగా ఆదేశించి యున్నారు.

లండన్‌లో ఆయనకు రైలు తప్పిపోవడంతో ఆయన లేకుండానే గాలిగుమ్మటం వెళ్ళిపోయింది. ఇంగ్లండ్ సముద్రతీరం సమీపంలో అది కూలిపోయింది. 46 మంది సిబ్బందిలో 42 మంది ప్రాణాలు కోల్పోయారు.

రిచర్డ్ బర్డ్ తన జీవితకాలంలో అనేకసార్లు మృత్యువుకు చేరువగా వెళ్ళివచ్చారు. అటువంటి అనేక సంఘటనల్లో పైన ఉదహరించినది ఒక్కటిమాత్రమే.

ఆయన 1888 లో వించెస్టర్‌లో అత్యంత ప్రాచీనమైన, ప్రసిద్ధమైన ఒక కుటుంబంలో జన్మించారు 1912 లో నౌకా అకాడమీ నుండి పట్టభద్రులైనారు. అటుపైన ఆయన ప్రపంచ ఉత్తర, దక్షిణ ధ్రువప్రాంత పరిశోధకుల్లో ఒకరుగా విశేషమైన కీర్తిని ఆర్జించారు.

అత్యంత సాహసోపేతమైన నౌకాయానాల్లో ఒకటి - కనీసం ఆరోజుల్లో అది అవిధంగా కనబడి ఉంటుంది - ఆయన 12 సంవత్సరాల వయస్సులో ఉన్నప్పుడు జరిగింది. కుటుంబ స్నేహితులను చూడటానికి ఆవయస్సులో ఆయన ఫిలిప్పీన్స్ వెళ్ళారు. అయితే అక్కడ కలరా వ్యాధి వ్యాపించడంతో రిచర్డ్‌ను ఒక సంరక్షక స్టీమర్ లో స్వదేశానికి పంపివేశారు.

స్టీమర్ చుట్టుదారిని వెళ్ళి హిందూమహాసముద్రం, మధ్యధరా సముద్రం, అట్లాంటిక్ మహాసముద్రాలమీదుగా అమెరికా తూర్పు తీరాన్ని చేరుకున్నది.

1926 లో, ఉత్తరధ్రువం మీదుగా విమానంలో విహరించి వచ్చిన మొదటి వ్యక్తి బర్డ్. మరో మూడేళ్ళ తర్వాత రెండు ధ్రువాలమీదుగా విహరించివచ్చిన మొదటి వ్యక్తికూడా ఆయనే.

అట్లాంటిక్ మహాసముద్రం మీదుగా అగడుండా విమాన విహారం సాగించిన మొట్టమొదటి వ్యక్తుల్లో ఆయనొకరు.

దక్షిణ ధ్రువప్రాంతానికి సంబంధించిన ఆయన పరిశోధనలవల్ల 20 లక్షల చ. మై. ప్రాంతంలో మానవులు నివసించడానికి వీలు ఏర్పడింది.

1934, 1935 సంవత్సరాలలో ఆయన రెండవమారు దక్షిణ ధ్రువప్రాంతాన్ని పరిశోధించడానికి వెళ్ళినప్పుడు ఆయన రాస్ ఐస్ షెల్ఫ్ (రాస్ సముద్రానికి దక్షిణ ప్రాంతంలో పేరుకున్న మంచు గోడ) మంచుతో కప్పబడిన ఒక చిన్న రేడియోసంకేతాలగదిలో ఏడు నెలలపాటు ఏకాకిగా గడిపారు. సంవత్సర కాలంలో అతి శీతలంగా ఉండే సమయంలో వాతావరణం ఎలా ఉంటుందీ పరిశీలించి రేడియో సంకేతాల ద్వారా బైటివారికి తెలియజేయటానికి ఆయన ఈప్రయోగం చేశారు. కాని ఈ ప్రయోగంలో ఆయనకు మంచిగాలి అందక చాలా నీరసించిపోయారు. చివరకు బైటికి సంకేతాలనుపంపే సాధనాన్ని కూడా పనిచేయించలేక పోయారు.

ఆ స్థితిలో ఒక ట్రాక్టరు బృందం ఆయనను రక్షించి తీసుకు రావడానికి వెళ్ళింది. కాని మొదటి రెండు ప్రయత్నాలు ఫలించలేదు. మూడవసారి బర్డ్ నీరసంతోను, విషపూరితమైన గాలివల్ల మరణోన్ముఖుడై ఉన్నస్థితిలో ఆయనను కనుగొన్నారు. ఈ నీరసంనుండి తేరుకోవడానికి ఆయనకు చాలా నెలలు పట్టింది.

ఆయన 1957 లో మరణించారు.

1964: విదేశాలు

వ్యవసాయ వాణిజ్యాలపై ప్రధాన నిర్ణయాలు

శ్రీ విలియం మెక్‌లాఘ్లిన్

ఐరోపా విదేశ వాణిజ్యరంగంలో 1964 కూడా సమూలమైన మార్పులు జరిగే సంవత్సరంగానే మిగిలిపోగలదు. 1963లో చేసిన పెద్ద నిర్ణయం ప్రకారం అర్థర్థ్రుడు జనరల్ డిగాల్ బ్రిటన్‌కు విదేశీ సభ్యత్వం నీటో చెయ్యడం. ప్రస్తుత ఐరోపా ఆర్థిక సమైక్యతకు మార్గాలు ఆ విధంగా సూచించేయ బడినవి. వచ్చే ఏడాది కూడా ఫ్రాన్సు అధ్యక్షుడే పెద్ద పెద్ద నిర్ణయం చేయడంలో ప్రముఖపాత్ర వహిస్తారు. ఎందుకంటే సమిష్టిగా ఒక వ్యవసాయ విధానాన్ని విదేశీ రూపొందించ లేకపోతే అసలు సంస్థనే రద్దుచేసివేయాలని డిగాల్ బెదరించారు.

ఇతర విధాల చూసినా 1964లో పెద్ద నిర్ణయాలు జరుగగలవు. రాజకీయంగా ఫ్రాన్సు, జర్మనీ, దేశాలు బ్రిటన్ అమెరికాలలో తమ సంబంధాలు ఇంకా క్లిష్టం చేట్లు వ్యవహరించాలి, కూడదా. అనే విషయమై నిర్ణయం చేయాలి. ఈ సత్వరతి పశ్చిమ జర్మనీ నూతన ప్రధాని శ్రీ లుడ్విగ్ ఎర్హార్డ్ వ్యతిరేకులు. డిగాల్ లంతగా లెక్క చెయ్యరు. దీన్ని గురించిన నిర్ణయం ప్రభావం గాబ్ అధ్యక్షుడు నెహ్రూ జరిగే బారిస్ సమావేశం పై ప్రభావం గలదు. రాజకీయంగా నిజానికి ఇతరులను ఎలాగైనా సమాంతర అర్థం చేసుకోగలదు. అన్న నిజమేమే ఈ సర్దం ఆర్థిక విధానాలను అదు విధంగా మార్పు చేయగలదు.

1964లో విదేశీ దేశాల అంతరంగిక ఆర్థిక పరిస్థితి మామూలు అభివృద్ధి స్థాయికి చేరగలదు. ఇటీవలి సంవత్సరాలలో ఈ ప్రగతి దారి పొడుగునా ఆటంకాలను ఎదుర్కొంటూ నచ్చింది. అసలు సంగతి ఏమంటే పశ్చిమ ఐరోపా అభివృద్ధి పూర్తి ఏకాన్ని పొందుతున్నది. పెట్టుబడి అవకాశాలు ప్రకటపత్రికలో రూపొందించబడుతున్నాయి. 1960లో పెట్టుబడులు ఏటా 10 శాతం చొప్పున వృద్ధి అయ్యేవి. నిరుడు 4 శాతం మాత్రమే. వచ్చే ఏడాది కూడా ఇదే పద్ధతి కొనసాగవచ్చు. నిర్మాణ, గృహనిర్మాణ, రంగాలలో పెట్టుబడులు మాత్రం తగ్గడంలేదు.

మొత్తంగా చూస్తే, వచ్చే ఏడు అనగా 1964లో ఐరోపా విదేశీ నుంచి అభివృద్ధి సాధిస్తుంది. దీని మొత్తం ఉత్పత్తి (సరుకులు సేవలు కలిపి) 4 శాతం అందగలదని కమిషన్ అంచనా వేస్తున్నది. బ్రిటన్ అభివృద్ధి రేటు 2½ శాతం, అమెరికా అభివృద్ధి 3 శాతం మాత్రమే గనుక పోల్చిచూస్తే, విదేశీ రేటు ఎంత మెరుగో తేలుతున్నది.

వచ్చే ఏడాదిలోను 4½ శాతం అభివృద్ధి రేటు సాధించాలని అదు సిఫార్సు చేయడం జరిగింది. విదేశీలో ప్రయివేటు రంగం వాడుక 1963 లో నికరటి కంటె 4½ శాతం అధిక మయినది. 1964లో 5 శాతం కాగలదని అశిస్తున్నారు.

1964 సంవత్సరానికి కమిషన్ వేసిన అంచనాలు చూడ ముచ్చటగానే ఉన్నాయి. ప్రపంచంలో ముఖ్యంగా ఐరోపాలో మరింత సుముఖ మయిన ఆర్థిక పరిస్థితి ఉండగలదని భావిస్తున్నది. విదేశీదేశాలు కొన్నిట్లో జీతాల పెంపుదలలో మాంద్యం కనుపించినా, ఎగుమతుల వృద్ధి బాగానే జరుగుతుందని వెల్లడి అవుతున్నది.

విదేశీ దేశాల మధ్య వాణిజ్యం 1963లో బాగా వృద్ధి అయింది. 1962 మీద ఈ వృద్ధి 20 శాతం దాకా కనుపించింది. ఇది ఐరోపా ఐక్యత ఉద్యమానికి తగు అశను, బలాన్ని కలిగిస్తున్నది.

అయితే ఫ్రాన్సు, ఇటలీల సంగతి ఏమిటన్న ప్రశ్న ఉన్నది. రెండు దేశాలను కమిషన్ హెచ్చరించింది. ధరలు సంతరం పెరగడం ద్వారా ద్రవ్యోల్బణ ప్రమాదం ఉన్నదని తెలిపింది.

ఏమయినప్పటికీ ఆర్థిక స్థితిగతులు దృష్ట్యా చూస్తే, విదేశీ వ్యవస్థలో ఆర్థిక రంగ విస్తరణ జరుగుతుందని, వస్తు గిరాకీకి సంబంధించిన ధోరణులు అంతగా నిరాశపరచవని కమిషన్ నమ్ముతున్నది.

ఉద్యోగాల కల్పన పరిస్థితి కొంచెం మెరుగుపడి, బయట బయటలో కార్మిక శక్తి కొరత ఇంకా అలానే ఉన్నదే. జర్మనీ 820 వేల మంది విదేశీ కార్మికులను స్పెయిన్, గ్రీస్, టర్కీ, రకీం నుండి పిలిపించి నియమించింది. భారత, పాకిస్తాన్ కార్మికులను కూడా పిలిపించే యోచనలో ఉన్నది. ఫ్రాన్సులో నిరుద్యోగం ఎక్కువ. ఇటలీలో 6 లక్షల మందికి ఉపాధి కల్పించేందుకు సిద్ధంగా ఉన్నారు. అందుకనే ఇటాలియన్ ప్రభుత్వం జర్మనీ నుంచి తన కార్మికులు 450 వేల మందిని, స్విట్జర్లాండు నుంచి 4 లక్షల మందిని, పిలిపించకుండామని చూస్తున్నది.

1964లో విదేశీ దూరాల చెల్లింపు పరిస్థితి లోటునే చూపుతుంది. ఇతర దేశాల నుంచి దిగుమతులు కొద్దిగా పెరుగుతాయి. అయితే ఎగుమతులు కూడా పెరుగగలవు గనుక ఆ లోటు మరింత అధ్వాన్నం కాకుండా సరిసమానంగా నిలిచి ఉండడం జరుగుతుంది. శ్రీ రాబర్టు మార్జిలిన్ చెబుతున్న దాన్నిబట్టి వాణిజ్యం— చెల్లింపుల లోటు ఇంకా ఎక్కువగానే అనగా 150 కోట్ల డాలర్ల వరకు ఉన్నట్లు తెలుస్తున్నది. 1964 లో ఐరోపాలో ఇట్టి లోటు ఉండగల మానవ ఉన్నా, బ్రెజిల్స్‌లోని కమిషన్ మాత్రం ఈ లోటు పాశ్చాత్య ఆర్థిక వ్యవస్థకు లాభకరమే నంటున్నారు. వాణిజ్య లోటు 50 కోట్ల డాలర్లు మాత్రమే.

1963 ప్రారంభమే నష్ట దాయకమయింది. 14 సంవత్సరాలు ఎరుగని మోర మయిన శీతాకాలం మూడు నెలల పాటు ఐరోపానంతా కదలించి వేసింది. అల్పకాలపు డాలర్ల ఆస్తి నష్ట మయింది. వేలాది జనం నిరుద్యోగులైనారు. పెక్కు దేశాలలో నిర్మాణ పనులు స్తంభించి పోయాయి. అయితే మార్చి తరువాత క్రమంగా కోలుకోవడం, అభివృద్ధి, గురించి కమిషన్ సన్నాహాలు ప్రారంభించింది. దేశాలవారీగా చూస్తే ఈ క్రింది వివరాలు తెలుస్తున్నాయి:

జర్మనీ: 1963లో మొత్తం జాతీయోత్పత్తి విలువ 9 వేల కోట్ల డాలర్లు. 1964లో మరో 500 కోట్లు పెరుగుతుంది. ఏడాది ఆఖరు నాటికి విదేశీ నిల్వలు 1500 కోట్ల డాలర్ల విలువకు అధికమవుతుంది. ఏటా 2 శాతం పెరుగుతున్నది. జర్మన్ పెట్టుబడులతో భవనాలలో అభివృద్ధి అవుతున్నది. దేశంలో వస్తు వినియోగం కూడా బాగా పెరుగుతున్నది. జర్మన్ మార్కు ప్రపంచంలో అత్యంత శక్తివంతమయిన, కరెన్సీలలో ఒకటిగా స్థిరపడిపోతున్నది. (ఫ్రాంక్‌ఫర్ట్ స్టాక్ మార్కెట్ చాలా ప్రాముఖ్యం పొందింది. విదేశీ పారిశ్రామికోత్పత్తిలో జర్మనీ వాటా 45 శాతం.

(9 వ పేజీ చూడుడు)



[1] నెమ్మదిగా నృత్యం:

నైజీరియాలోని (ఆఫ్రికా) ఏక్ తెగవారిలో ఒక విచిత్రమైన నృత్యం కనిపిస్తుంది. తెగలోకెల్లా పెద్దవారి బలవంతుడైన వ్యక్తి చుట్టూమీద ఇద్దరిని ఎక్కించుకుని గంటల కొద్దీ గంతులు వేస్తాడు.

[2] నడిచే స్తంభం:

చికాగో నగరంలో ఎడిల్‌వుడ్ పార్కులో సుప్రసిద్ధమైన "పిసా టేలింగ్ టవర్" ను పోలిన స్తంభం ఒకటి ఉంది. ఈ రెండు స్తంభాలకు ఉన్న తేడా అల్లా ఎత్తులోనే. అసలు స్తంభం ఎత్తులో సగం మాత్రమే ఉంటుంది.

[3] మూడు అడుగుల నాణెము:

మూడువేల సంవత్సరాలకు పూర్వం గ్రీస్‌లో ఎద్దు తోలును పోలిన ఆకారంలో మూడు అడుగుల పొడవున కంచు నాణాలు వాడుకలో ఉండేవి. ఒక్కొక్క నాణెం విలువ ఎద్దు ఖరీదుతో సమానం.

[4] మొక్కకు కొమ్ములు:

మలయాలో ఒక రకం మొక్కలు ఉన్నాయి. వీటి ఆకులు దుప్పి కొమ్ముల మాదిరిగా ఉంటాయి.

[5] అస్థికల కోటు:

మంగోలియాలోని లామా మాంత్రికుడు విధిగా ఒక కోటు వేసుకోవాలి. ఆ కోటుకు అంతకు పూర్వం చనిపోయిన మాంత్రికుని అస్థికలు లేకుండా అలంకరించబడి ఉంటాయి.

[6] విచిత్ర 'ఒయాసెస్':

ఇటలీ, యుగోస్లావియా దేశాలలో వ్యాపించిఉన్న కార్సో ఎడారిలో కరాటు ఆకారం గల "ఒయాసెస్" కనిపిస్తాయి. ఇవి సుమారు 10 అడుగులలోతు ఉంటాయి. వీటిలో ఎల్లప్పుడూ పచ్చని గడ్డి, చెట్లు దొరుకుతాయి. లోపల పరిశుభ్రమైన చల్లని గాలి వీస్తుంది.



అంధ్రప్రదేశ్ ప్రభుత్వముతో రేడు కాంట్రాక్టు గందు

ప్రత్తి, బంగాళాదుంపలు, మిరపనూలులు చెందిన వీధులు, తెలుగు ఆమ్మలో ఉంచుకు—నేడు ఆదరూ కోరుకొనే స్పెషియల్.

తయారు చేయువారు :

అమెరికన్ స్పిన్నింగ్ & వీవింగ్ వర్క్స్ స్పెషియల్ లిమిటెడ్, నులాల్, బాంబే – 64.

ఆంధ్రకు పిబెంట్లు :

శ్రీ రామా కార్పొరేషన్

పి. బి. నెం. 31	పి. బి. నెం. 303
రాజమండ్రి	విజయవాడ–2

SUVARNA

శ్రీ బృహత్పోత్రరత్నాకరం

దైవానుగ్రహము ఆశీస్సిద్ధులు త్వరలో పాఠకులకు దేవ ఋషి మహర్షియులు గ్రంథించిన 264 దివ్య స్తోత్రపాఠ్యములు. గోపాలపుర్ణ శ్రీరామశ్రీదేవి సహస్రనామములు. సర్వము మేలు ప్రతి560 పేజీలుతో వారంరు. 7-15 పోస్టు ఫ్రీ

M. G. Subbaraya Sastri & Sons, 18, Krishna Agraharam, Madras-1.

మీ తికాంతరమ్ము ఆలంబిస్తాను

నడుము బలహీనతకు, అనేక రకములైన పిటమ్ముల లోపము వలన కలుగు బాధలకు రామ బాణము. 10 మి. లి. వరులు రు. 3–50. పోస్టేజి రు. 1–25.

ఇండియన్ మెడిసన్ హౌస్, విజయవాడ – 2.

CALCUTTA ELECTRIC LAMP WORKS LTD., CALCUTTA-1.

సుగంధ నమ్మేళన ★ సుదూరపు నోల్డాసిని

సంధ్యా దూప్ వత్తులనుపయోగించండి

B. Velu & Co., Madras-1.

నాణ్యతకు పెట్టింది పేరు

శ్రేష్ఠమైనది — మేలైనది, నిర్మాణ, నిస్సత్తువను హరించి నీర్జీవస్థితిని, బలము లక్షవృద్ధినికలిగించును. 20 తు. రు.3–50

రోజాపుష్ప లేహ్యం

లబీర్లం, గర్భవాతం, మూలబద్ధకం హరించి శక్తిగా నిలేటట్టు శీఘ్రశక్తిని కలిగించును. 15 తు. రు. 1–25, పోస్టేజి ప్రత్యేకం. క్యాట్లాగు ఉచితం. వి. సి. ఎ. అండ్ కో, అయుర్వేద సమాజం, సికింద్రాబాద్, సర్వత్రా దొరకును.



బలముగల, భద్రతగల

ఓరియంట్ ఇంపోర్టుమార్ కార్పొరేషన్ లిమిటెడ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, సికింద్రాబాద్ 20

Interads

మందుల దొంగలు

రచన : జె. పి.

చీకటి బాగా అలుముకుంది. దట్టంగా కురిసే మంచుతెరల మాటునబడి నక్షత్రాలు అసలు కనబడ్డమేలేదు. చలిగాలి గిలిగింతలుపెడుతూ పెరల్ రివర్ ప్రాంతంలో మెల్లిగా విస్తోంది.

బాగా శ్రమ చివరినుంచి ఆ చివరి వరకూ పరుచుకున్న ఆ పరిశోధనాశాల పనివేళ ముగియడంతో మూసివేయబడింది. కాని నడి యస్కుడైన శాస్త్రవేత్త ఒహాయన, ఒక హాలు దాటి మరొకటి, అదీ కడచి ఇంకొకటి— చురుగ్గా, చప్పుడు కాకుండా, ఒక "సొంతపని"మీద భవనంలో ప్రవేశించాడు. పిల్లిలా నడుస్తూ రిఫ్రిజిరేటర్‌ను సమీపించాడు. ఒక్కసారి నలుమూలలా కలయజూశాడు. తెరచి, ఓ చిన్నపెట్టెను తీసుకున్నాడు. కళ్లు మిలమిలా మెరుస్తూండగా, లాగు జేబులో దాన్ని భద్రం చేశాడు.

ఎంత తొందరగా లోపలికి ప్రవేశించాడో, అంత చురుగ్గానూ ఇవతలపడ్డాడు. తన కారు డ్రైవ్‌చేసుకుంటూ మంచు తెరలలోనికి అదృశ్యమైపోయాడు. ఆయన సంగ్రహించినది, మానవజాతిని రోగభయాన్నుంచి విముక్తిచేయగల విధంగా, ఆశీష్ధన ప్రయాసలకోర్చి, ఆ కంపెనీ రూపొందించిన ఒక మందు నమూనా.

కొన్ని వేల తర్వాత, ఈ రహస్యమంతా బట్టబయలు అయేసరికి, ప్రపంచంలోని మందుల తయారీదారూ, వారి కంపెనీలకి చేరివున్న పరిశోధనాశాల అధికారులూ కంపించిపోయారు. తమలో ఏ ఒక్కరికైనా ఇట్లా జరగవచ్చుననే తలపు వారిని కదిలించివేసింది.

ప్రపంచ మంతటినీ, కనీ వినీ ఎరుగనంతగా కదిలించిన ఈ నాటకంలో ప్రధాన పాత్రధారి, లెడర్లీ లాబొరేటరీస్‌లో ఒకప్పటి డెవలప్‌మెంట్ కెమిస్ట్, డాక్టర్ సిడ్నీ మార్టిన్ ఫాక్స్. అమెరికన్ సయానమిడ్ కంపెనీ వారూ లెడర్లీ డివిజన్‌లో ఎంత కట్టుదిట్టాలున్నా, వాటి నన్నిటినీ తొలిగించి తప్పించుకుని, మందులతయారీకి సంబంధించిన సమూనాలను, తయారీవిధానాలను ఈ బట్టతల పెద్దమనిషి దొంగిలించ గలిగాడంటే ఆశ్చర్యమే!

లెడర్లీలో ఉద్యోగం మానుకున్న ఒక సంవత్సరం తర్వాత, 1959 లో ఫాక్స్, లెడర్లీలో తన సహోద్యోగి అయిన జాన్ కేన్సెలరిన్ అనే ఆయన్నుకూడా తన ముఠాలో చేరమని ప్రోత్సహం చేశాడు. మైక్రో బయాలజీ లాబొరేటరీలోని "డిమితిల్ క్లోరో టెట్రా సైక్లిన్" – దీన్నే DMCTC అంటారు.– అనే అత్యంత ఆధునిక అంటిబయాటిక్ ఔషధం నమూనాలను తస్కరించమని ప్రోత్సహించాడు. డబ్బుకి ఆయన, పనుపువచ్చిన డబ్బులో భద్రం చేయబడ్డ శాంపిల్స్‌ను సంగ్రహించి ఫాక్స్‌కి అందజేశాడు.

పథకారు సంవత్సరాలబాటు నిరంతర క్రమను లక్ష్యంచేయక, అపార ధన వ్యయాన్ని గమనించక లెడర్లీ ఈ మందును కనుక్కొంది. బ్రాడ్ స్పెక్ట్రమ్ ఆంటిబయాటిక్స్‌లో దీనిని మించినది లేదని పేరుపొందింది. దీని తయారీ విధానాలూ, [illegible] అక్కడ పనిచేసే శాస్త్రజ్ఞులకు కూడా తెలుసు.

ఫాక్స్ అంతటితో ఆగలేదు. సమానా అయితే లభించేదిగాని, దాన్ని తయారు చేయడ మెల్లాగో తెలియాలి. ఫాక్స్ వేసిన గాలంలో కేన్సెలరిన్ అమాయికమైన చేపలా చిక్కుకున్నాడు. కర్ర ఎటు వూపితే అటు ఆడాడు. లెడర్లీ లాబొరేటరీస్‌లోని ఓ సూత్రగ్రంథాన్ని బొడ్డున దాచుకుని ఇవతలపడ్డాడు. ఆ గ్రంథానికి ఫోటో కాపీ తీసి ఫాక్స్‌కి అందజేశాడు. మర్నాడు రెండో కంటివాడికి తెలీకుండా గ్రంథాన్ని యథాస్థానంలో ఉంచేశాడు. ఫాక్స్ పాచిక పారింది; ఎత్తు పూర్తిగా ఫలించింది.

ఫాక్స్, కేన్సెలరిన్, లియొనార్డ్ ఫైన్ అనే మరో కెమిస్టూ కలిసి 'కిమ్ లాబొరేటరీస్' అనే కంపెనీ నెలకొల్పారు. రసాయనాలూ, లాబొరేటరీ పరికరాలూ అమ్మడం, ఇటలీ, ఇజ్రేల్ దేశాల కంపెనీలకు ఆంటిబయాటిక్స్, స్టెరాయిడ్స్ సంబంధమైన విషయాలలో సలహా సహాయాలు అందజేయడం ఈ కంపెనీ పని అన్నారు.

ఏదో ఒక కుంటిసాకు చెబుతూ, ఇంచుమించు నిత్యమూ పనివేళల తర్వాతకూడా లాబొరేటరీలో ఉండిపోతూ వచ్చిన ఫాక్స్, మందులతయారీకి సంబంధించిన అనేక రహస్య నివేదికలను గ్రహించి, నకళ్ళు వ్రాసుకున్నాడు.

ముస్సోలినీ హయాములో, మందుల తాలూకు పేటెంటు హక్కులన్నిటినీ ఇటాలియన్ ప్రభుత్వం రద్దుపరచింది. అందుచేత ఫాక్స్ ముఠాకి ఇటలీ యాత్రాస్థలమైంది. ఇటాలియన్ మందుల ఉత్పత్తిదార్లకు రహస్య సమాచారాన్నీ, అపూర్వమైన సమూనాలనూ అమ్మ సంకల్పించింది. "పీయెరెల్" అనే ఇటాలియన్ ఔషధ ఉత్పత్తి సంస్థ DMCTC తయారీకి అవసరమైన మైక్రో ఆర్గానిజమ్‌లనూ, సాంకేతిక వివరాలనూ అందజేసినందుకుగాను 50 వేల డాలర్ల పారితోషికమూ, ఒక్కో సీసాకి 25 పైర్లు (ఇటాలియన్ నాణాలు) రాయల్టీ తీసుకుదానికి అంగీకరించింది.

"బాపెటిట్" అనే మరో ఇటాలియన్ కంపెనీకూడా DMCTC తయారీ సమూనాలను అమ్మడంద్వారా, ఫాక్సూ మరో అమెరికావాసీ 55 వేల డాలర్లు జేబుల్లో నింపుకున్నారు.

ఈ మందుల తయారీకి సంబంధించిన అన్ని వివరాలూ 'పీయెరెల్' కంపెనీ ప్రతి సభ్యుడు న్యూయార్కు హోటల్లో వ్యక్తిగతంగా అందజేయబడ్డాయి. రోమ్ నగరానికి చేరువలో 'కాపువా' దగ్గర ఉత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పడంలో సర్వసహకారమూ అందజేయగలనని ఫాక్సూ, అతని సహచరులూ అంగీకరించారు.

1960 అంతిమపాదంలో ఫాక్స్ కేన్సెలరిన్ లిబ్బరూ జోళ్లపెట్టెల్లోనూ, చుట్టల డబ్బాలోనూ దాచిఉంచిన మందుల శాంపిల్స్‌లో రోమ్ వెళ్ళారు. ఇటాలియన్ సాంకేతికజ్ఞులకు తయారీ వివరాలను ప్రత్యక్షంగా చూపించారు.

మధ్య మధ్య అమెరికా దర్శించినప్పుడల్లా మరింత రహస్య సమాచారాన్ని ఈ ముఠా సంగ్రహిస్తూనే ఉంది. ఈలోపుగా తయారీ పద్ధతులనూ, మందుల శాంపిల్స్‌నూ ఫాక్స్ మరో ముగ్గురు ఉత్పత్తిదార్లకు అమ్మి, మరికొంత సొమ్ము చేసుకున్నాడు.

ఇన్నాళ్లూ కేన్సెలరిన్ లెడర్లీవారి కొలువులో ఉద్యోగం చేస్తూనే ఉన్నాడు. అయితే 1961 ఆరంభంలో ఇటాలియన్ కంపెనీలో చేరే ఉద్దేశంతో, ఈ ఉద్యోగానికి రాజీనామా చేశాడు. ఫాక్స్ ఇటలీ, ఇజ్రాయేల్ దేశాల మధ్య పిడాపుడిగా తిరుగుతూండే సమయంలో అతని సహచరులకి అతన్ని గూర్చి సందేహం కలుగ బొచ్చింది. అన్నప్రకారం ఒప్పందం షరతులను ఫాక్స్ అంతవరకు కాగితంమీద పెట్టలేదు. 1960 ఆఖరున, తమలో ఒక్కొక్కరికి మూడేసంతు వాటా ఉంటుందని ఫాక్స్ మాటిచ్చాడు. కాని కొద్ది వారాలలోనే మనసు మార్చుకుని, వత్రాలు వ్రాయడానికి నిరాకరించాడు. తాను వేస నేల డాలర్లు చేసుకుంటూ, కిమ్ కంపెనీ ఖర్చుల నిమిత్తం కూడా బహుకొద్దిగా ఇస్తూ, సతిపెట్టేశాడు.

ఇది ఇలా ఉండగా ఫాక్స్ చెప్పినంతగా ఉత్పత్తులు ఉండడం లేదని ఇటాలియన్ కంపెనీలు ఫిర్యాదుచేశాయి. ఫాక్స్‌కి ఇలా ఫిర్యాదులు రావడం అంత మంచిదికాదని పించింది. తక్షణం కేన్సెలరిన్‌ని మరోసారి ఇటలీ పంపాడు, ఉత్పత్తి పద్ధతులు పరిశీలించమని.

తమంతతాముగా పరిశోధనలు నిర్వహిస్తూండేదానికన్న అతి స్వల్పమొత్తం రహస్యపద్ధతుల సంగ్రహానికి ఖర్చు చేయడం వల్ల ఇటాలియన్ కంపెనీలకి మందుల తయారీ ఖర్చు అతితక్కువయింది. పెట్టిన పెట్టుబడి కాస్తా అతిత్వరలో వారికి తిరిగి వచ్చింది. దీనితో సంతృప్తిపడక, అదనపు సరుకునూ అమెరికాకు, బ్రిటన్‌కు ఎగుమతి చేసి, సమ్మతక్కంకానంత తక్కువ వెలకు ప్రభుత్వ శాఖలకు అమ్మటం ఆరంభించారు.

ఒక్క రెండేళ్లలో తమ అమ్మకాలు బాగా పడిపోవడంతో నయానమిడ్‌కి అనుమానం కలిగి, ప్రయివేట్‌గా పరిశోధనలు జరిపించిగాని, తగినంత సాక్ష్యాధారం లేనందువల్ల ఆ ప్రయత్నాన్ని అంతటలో విరమించింది.

ఫాక్స్ చేసే అన్యాయాన్ని కేన్సెలరిన్ మరి సహించలేకపోయాడు. మిలన్ (ఇటలీ)లో ఉన్న అమెరికన్ ప్రభుత్వ రాయబార కార్యాలయానికి వెళ్ళి, తన కడుపులో ఉన్నది కాస్తా చెప్పేశాడు. సిడ్నీ మార్టిన్ ఫాక్స్ వేసిన ఓ పథకం ప్రకారం, లెడర్లీ లాబొరేటరీనుంచి మందుల శాంపిల్స్, తయారీ

డా॥ సిడ్నీఫాక్స్.

విధానాల ప్రతాలు అత్యంత రహస్యంగా సంగ్రహించటంలో తానుకూడా దోషిననీ వాజ్మూలం మిచ్చాడు. లాభాలను సమంగా పంచటానికి ఫాక్స్ అంగీకరించకపోవడం వల్లనే, ఈ దొంగతనాన్ని బట్టబయలు చేయాల్సివచ్చినట్టుగా కేన్సెలరిన్ ప్రకటనబట్టి తెలుతుంది.

కేన్సెలరిన్ ప్రకటన ఆధారంగా, సయానమిడ్ కంపెనీ ఫాక్స్‌మీద, అతని అనుచరుల మీద కేసు పెట్టింది. 1962 లో న్యూయార్కు సుప్రీంకోర్టులో పెట్టబడ్డ ఈ కేసులో సయానమిడ్ కంపెనీ ఒక్కొక్కరినుంచి అయిదు మిలియన్ డాలర్ల పరిహారం లభించాలని కోరింది. మారు పేర్లతో న్యూయార్కు హోటల్లో జరిగిన సంప్రతింపులూ, ఇటాలియన్ కంపెనీలకు మందులతయారీకి సంబంధించిన రహస్య పత్రాలు, సమూనాల చేరవేత అన్ని వివరాలూ ఈ కేసులో ఉటంకించబడ్డాయి. ఇటాలియన్ పార్లమెంటు సభ్యు లొకరికికూడా దీనితో సంబంధం ఉన్నదని పేర్కొనబడింది.

ఆ తర్వాత అక్టోబరులో ఫాక్స్‌ను అరెస్టు చేశారు. విచారణకు ముందు అతన్ని ప్రశ్నించినప్పుడు, అమెరికన్ రాజ్యాంగం అయిదవ సవరణ సూత్రాల ప్రకారం 62 ప్రశ్నలకు జవాబివ్వడానికి ఫాక్స్ నిరాకరించాడు. సమాధానం ఇచ్చినందువల్ల తనకు పని కలుగుతుందనే అనుమానం ఉన్నప్పుడు, అయిదవ సవరణ ప్రకారం నిందితులు జవాబీయ నిరాకరించవచ్చును.

అయితే కోర్టువారి ఆజ్ఞమేరకు రహస్య పత్రాలనూ, సమూనాలనూ వాపసుచేయు లేకపోయినందున కోర్టుధిక్కార నేరాని 1963 జూలైలో ఫాక్స్‌ను మళ్లీ అరెస్టు చేసి, జైలులో పెట్టారు.

ఈ కేసు ఈ నాటికీ నడుస్తూనే వుంది. దీని పర్యవసానం ఎట్లా ఉన్నా, ఒక్క సమస్య విధానాల ప్రతాలు అత్యంత రహస్యంగా సంగ్రహించటంలో తానుకూడా దోషిననీ వాజ్మూల మిచ్చాడు. లాభాలను సమంగా పంచటానికి ఫాక్స్ అంగీకరించకపోవడం వల్లనే, ఈ దొంగతనాన్ని బట్టబయలు చేయాల్సివచ్చినట్టుగా కేన్సెలరిన్ ప్రకటనబట్టి తెలుతుంది.

ఏ తరహా కవిత కయినా తక్కువ పదాలలో ఎక్కువ స్ఫురింప చెయ్యడము, నిగ్రహము, సహజంగా ఉండ వలసిన సుగుణాలు. ఈ సంచికలో వాలా శీర్షికలలో ఇవి కనిపించవు. అయితే కవిత మెరుపు మెరుపు మెరిసినట్టు అక్కడక్కడ రెండు మూడు పంక్తులలో తళుక్కు మంటుంది.

'కల్లబొల్లి కావ్యాలు రాసే నీకంటే ఎవరికి తెలివిమాలిన చలిమంటలో చలి కాగే నేనే నయం ! ?' ఇది ఆరిసిరం విశ్వం 'సినిక్ సుభాషితాలు' లోనిది. 'రాత్రి గర్భ

కెన్యా ప్రధాని కుమారై మిస్. మార్గరెట్ కెన్యాటా జనవరి 1 న ఢిల్లీకి సమీపంలోని బగపేత్ సమాజ వికాస కేంద్రాన్ని సందర్శించి, అక్కడ ప్రదర్శించిన ఒకరాట్నం వడకడానికి ప్రయత్నించారు.

గ్రంథసమీక్ష

నవత

త్రైమాసిక సాహిత్యపత్రిక. ప్రధాన సంపాదకులు శ్రీశ్రీ, సంవత్సర చందా : మామూలు రూపాయలు, విడిప్రతిక వెల : ఒక రూపాయి. కాపీలకు : (Seven slras syndecate విద్యానగర్, హైదరాబాద్–7, ఆంధ్ర.)

ఇది 'అభ్యుదయ కవితకి, ఆధునిక ప్రక్రియలకి' అంకితమయిన పత్రిక అని లోపలి ముఖ చిత్రం మీద కనబడ్తున్నది. 'నవత' కవిత్వం నిమిత్తం జనించిందని' శ్రీశ్రీ తమ సంపాదకీయంలో తెలియజేశారు.

మార్క్సిజానికి పరస్పరవిరుద్ధమయిన వక్రభాష్యాలు వెలువడుతున్న ఈ రోజుల్లో 'అభ్యుదయం' అంటే ఏమిటో విస్పష్టంగా నిర్వచించిన వానాటికి క్షీణిస్తుంటమో పోతున్నది. ఇందుచేత సంపాదకులు తమ సంపాదకీయంలో కొంతవరకయినా ఈ నాటి అభ్యుదయ కవిత నిర్వచనం చేసి ఉండవలసినది. ఇది ముందు ముందయినా జరగగలదని ఆశిస్తున్నాను.

ఈ పత్రికకి అజంతా, ఆరుద్ర, గోపాలచక్రవర్తి, కుందుర్తి, కేశవరావ్, బోయి భీమన్న సహాయక సంపాదకులు, వీరి రచనలతో బాటు శ్రీశ్రీ బాలగంగాధరతిలక్, వీరాజీ విద్వాన్ విశ్వం, అరిపిరాల విశ్వం, రమణారెడ్డి, సోమసుందర్, కైవల్య మొదలయిన 16 గురు అభ్యుదయ కవుల రచనలిందులో చేర్చారు.

ఈ కవితా రచనలన్ని చాలా పరుగు స్పేస్వాళంలో మయాలు. మిగిలినవి మొత్తం మీద మాత్రాచ్ఛందస్సులోనే జేరతాయి.

ఈ పత్రిక శీర్షికలలో బాలగంగాధరతిలక్— నీడలు, కేశవరావ్— అనిమిషులు, గోపాలచక్రవర్తి— అగ్నికీలర్, కె. వి. రమణారెడ్డి— అవస్వర్గం, అరిపిరాల విశ్వం సినిక్ సుభాషితాలు, కైవల్య— గండసంధి, భాగి— అవక్రతి, కొంత ఎన్నదగిన కవితా రచనలు.

ఈ పత్రికలో కవిత్వమే కాక రెండు కవిత్వ విమర్శనాత్మక వ్యాసాలు కూడా ఉన్నాయి. వీటిలో ఆరుద్ర వ్రాసిన 'అంత్యప్రాస చరిత్ర' అనుమగ్ర మయినా కొంత జిజ్ఞాసనేకెత్తిస్తుంది. శ్రీశ్రీ వ్రాసిన 'నా తొలి రచన' ఇదివరకు ప్రతిభలో 1941లో రాసిన దానికి పునర్ముద్రణం. ఇది చాలా చిన్నదయినా చారిత్రక దృష్టిలో ఎన్నదగినది.

మాత్రం తీరకుండా, మందుల తయారీదార్ల పరిశోధకులను వేధిస్తూనే ఉంటుంది. ఎందుచేతనంటే, పరాయి దేశస్థులకు రహస్య సమాచారం అందజేశారనే నేరంప్రకారమే వారిని శిక్షించవచ్చును గాని, ప్రస్తుత చట్టం ప్రకారం, సర్వ హక్కులూవున్న రహస్య సమాచారాన్ని సేకరించి దుర్వినియోగంచేసినందుకు ఫాక్స్‌ను, అతని అనుచరులనూ శిక్షించ వీలులేదు.

దొంగతనాలు కేవలం డబ్బు, దస్కం సంగ్రహించడానికే కానక్కరలేదనీ, శ్రమదమాల కోర్చి, నిర్విరామంగా పరిశోధనలు సలిపి కనుక్కున్న మందుల తయారీ విధానాలనూ, సమూనాలనూ వాపసుచేయు లేకపోయినందున కోర్టుధిక్కార నేరాని పీడించే లోగాలనుంచి విముక్తి కల్గించడానికి జరిగే బ్రహ్మాండమైన కృషిని ఈనాటి మందులదొంగలు ఎంతగా కుంటుపరచగలరో ప్రత్యేకించి చెప్పనక్కరలేదు.

కురుగంటి వ్యాసలహరి

(కురుగంటి సీతారామయ్య, ప్రతులకు శ్రీ కురుగంటి రచనల ప్రచురణ సంఘము గద్వాల. సుబాబూబ్‌నగరు బిల్డ్, లంగ్రప్రదేశము. వెల : రెండున్నర రూపాయలు.

స్వర్గీయ శ్రీ కురుగంటి సీతారామయ్య గారు పూర్వపుతరంలో చరిత్ర భాషా పరిశోధనలు కొనసాగించిన వారిలో చిరస్మరణీయులు. వారు అనేక గ్రంథాలు వ్యాసాలు రచించారు. ఆ వ్యాసాలలో ఎనిమిది ఈ చిన్న సంపుటిలో చేర్చారు.

దీనిలో ప్రాచీనాంధ్రులు— గుణశీలములు, ఆంధ్రుల విస్తరణము, ఆంధ్రుల జీవిత విధానము, ఆంధ్రుల సమాజస్థితి, శైవము, ఆంధ్రభేరము, కోరుమిల్లి శాసనము— ఒక శ్లోకము, మాధవ విద్యారణ్యుడు, తంజావురాంధ్ర నాయకుల రాజ్యము అన్న వ్యాసాలు కలవు.

మొదటి నాలుగు వ్యాసాలలోను గ్రంథకర్త చరిత్ర సాహిత్యాది ఆధారాలను బట్టి ఆంధ్రజాతి గుణగణాల అభివర్ణన కొనసాగించారు. అయితే ఈ పరిశీలన కొంత తల పస్త్రగా అయిన పరిశీలన జరిగింది. మొత్తం వ్యాసాలన్నిటిలోను ఇది ముఖ్యమయినది. కోరుమిల్లి శాసనము— ఒక శ్లోకము. అన్న వ్యాసంలో శ్రీ సీతారామయ్యగారు 'పాత్రిం కాటయ వేమయక్షితి పతే!' అన్న శ్లోకానికి ఒక సమంజస మయిన వ్యాఖ్యానం ప్రతిపాదించారు. తంజావురాంధ్ర నాయక రాజ్యము అన్న వ్యాసంలో సంగ్రహంగా తంజావురాంధ్ర రాయకరాజులచరిత్ర సమీక్షించారు.

ఈ వ్యాసాలలో కొన్నిటిలో వస్తున్న పునరుక్తి సంపాదకులు పరిహరించి ఉండవచ్చును. ముముక్షుదయినా ఆ ప్రయత్నం జరగగలదని ఆశిస్తున్నాను.

—'శాస్త్రి'

ఆఫ్రికన్ దేశాలకు రష్యా సహాయం

శ్రీ ఎన్. ప్రాప్ డి విత్రేత్

అభివృద్ధిచెందుతూన్న ఆఫ్రికన్ దేశాలు స్వతంత్ర ఆర్థిక వ్యవస్థను నెలకొల్పుకోడానికి సోవియట్ యూనియన్ సహాయం చేస్తోంది. తన అంతర్జాతీయ కర్తవ్యాన్ని అనుసరించే అది అనని చేస్తోంది. ఇటీవల చేసుకున్న ఉభయతారక ఒడంబడికలలో లిబి, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్, ఘనా, గినీ, మాలి, సొమాలియ, సూడాన్, టునీషియా, ఇథియోపియా, సెనెగాల్, కామరూన్ దేశాలతో ఆర్థిక, సాంకేతిక సహకార ఒడంబడికలు చేసుకుంది. గత అక్టోబరులో అల్జీరియాతో కూడ ఒప్పందం కుదుర్చుకుంది.

ఈ ఒడంబడికల ప్రకారం సోవియట్ యూనియన్, అయాదేశాలలోని వ్యవసాయాన్ని అధునికపద్ధతులలో అభివృద్ధి చేయడానికి, విద్యుచ్ఛక్తిని, పరిశ్రమలను నెలకొల్పడానికి సహాయం చేస్తూంది. దీర్ఘకాల రుణాలు ఇచ్చింది. వాటిలో మాటికి 70 వంతులు పరిశ్రమలను, భవనసంపదను అభివృద్ధి చేయడానికి వినియోగించబడుతుంది. వడ్డీ రేటు మాటికి 2½—3 మాత్రమే. ఈ రుణం 12 సంవత్సరాలలో తీర్చాలి. సాధారణంగా అవి, సోవియట్‌యూనియన్ వారిచ్చే సాధనసామాగ్రి అందిన ఒక సంవత్సరానికే ఆఫ్రికన్ ఎగుమతులతో తీరిపోతాయి.

సోవియట్ సహాయాన్ని అభ్యర్థించేలా చేయడానికి సామ్రాజ్యవాదు లెంత మిక్కిలి ప్రయత్నం చేసినాకూడ, ఆఫ్రికన్ దేశాలు సోవియట్ యూనియన్‌తో ఆర్థిక, సాంకేతిక సహకారసంబంధాలు నెలకొల్పుకొని, వాటిని పెంపొందించుకోడానికి ఎక్కువ ఆసక్తిని చూపుతున్నాయి. ఇది యాదృచ్ఛికంగా జరుగుతున్నదికాదు. సోవియట్ యూనియన్‌లోను, ఇతర సోషలిస్టు దేశాలలోను ఆర్థికవ్యవస్థను రూపొందించడంలో సంపాదించిన అనుభవమే ఆఫ్రికన్ దేశాలను ఆకర్షించింది. సూడాన్ సమాచార, కార్మిక శాఖా మంత్రి, మహమ్మద్ ఎల్. ఉస్మాన్ ఇలా అన్నారు: "సోవియట్ సహాయాన్ని మేము చాలా ఘనంగా ఎంచుతాం. మొట్టమొదటి విషయం దానికి షరతులేమీ లేవు. ఆ సహాయంలో పట్టు ప్రత్యేకప్రాముఖ్యత ఏమిటంటే, మాకున్న అవసరాలను, మా ప్రయోజనాలను అది గమనిస్తుంది. మా అర్థికాభివృద్ధిలో అది గొప్ప పాత్ర వహిస్తుంది."

ఆఫ్రికాదేశాలతో సోవియట్ యూనియన్ చేసుకునే ఈ ఒడంబడికలు ఆ యా దేశాలకున్న ప్రత్యేక లక్షణాలపై ఆధారపడి ఉంటాయి. సాంకేతికంగా వెనుకబడివున్న ఆ దేశాలు దానినుండి బయటపడడానికి, స్వతంత్ర ఆర్థికవ్యవస్థను నెలకొల్పుకోడానికి లోబ్రపడడం కోసమే సోవియట్ సహాయం ఉద్దేశింపబడింది.

సోవియట్ సాంకేతిక సహకారంతో ఈనాడు ఆఫ్రికాలో 60 పరిశ్రమలకు పైగా నెలకొల్పబడ్డాయి. వాటిలో యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌లోని బిన్నింగు ఫ్యాక్టరీలు, నూనెపరిశుద్ధ కర్మాగారాలు, కేబుల్స్, ఎలెక్ట్రోనిక్సుచేసే ఫ్యాక్టరీ, రేడియో ప్రసార కేంద్రం, ఒకసాంకేతిక పాఠశాల, విమానాశ్రయం, గినీలోని పోలీ టెక్నికల్ కాలేజి, ఘనాలోని ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రం ముఖ్యమైనవి.

సోవియట్ యూనియన్ ఇచ్చే ఈ సహాయంలో ఆఫ్రికన్ దేశస్థులకు తర్ఫీదిచ్చడం ప్రధాన పాత్ర వహిస్తుంది. పైన్సూక్ళు, పోలీటెక్నికల్ కాలేజీలు వగైరా 40 విద్యాసంస్థలను నెలకొల్పడంలో సోవియట్ యూనియన్ సహాయం చేస్తోంది. ఆస్వాన్ అలకట్టు నిర్మాణంలో 5 వేలకు పైగా నిపుణులైన కార్మికులు తర్ఫీదు పొందారు. అంతేగాక, సోవియట్ యూనియన్‌లో వివిధ విద్యాసంస్థలలో చాలామంది ఆఫ్రికన్లు, విద్యల నభ్యసిస్తున్నారు.

ఆఫ్రికాదేశంతో సోవియట్ యూనియన్ నెలకొల్పుకున్న ఆర్థిక, సాంకేతిక సహకారసంబంధాలు కొత్తరకమైన అంతర్జాతీయ ఆర్థిక సంబంధాలు. అవి సమానత్వం, పరస్పరలాభం, ఒండొరుల స్వాతంత్ర్యాన్ని గౌరవించడం అనే సూత్రాలపై ఆధారపడి ఉన్నాయి.

వారఫలాలు

1964 జనవరి 5 వ తేదీ మొదలు 11 వ తేదీవరకు

గ్రహస్థితి

రవి—పుష్య బుధుడూ (ధనుస్సు) కుజ—శుక్ర—శనులు (మకరం) గురుడు (మీనం) రాహువు (మిథునం) చంద్రుడు (7 మధ్యాహ్నం 1 గం. 16 ని. నుండి (తుల) 9 రాత్రి 1 గం. 48 ని. ల నుండి (వృశ్చికం).

గ్రహరాశ్యంతర యోగములు

5 గురు—రాహు (కేంద్రం) 6 బుధ—రాహు (ప్రతియుతి) 10 శుక్ర—శని (యుతి) 11 బుధ—శని (కేంద్రీయుపగ్రహం ఉత్తర శరము.)

వ్యాపార భవిష్యం

అంతర్జాతీయ, విదేశీయ రాజకీయ పరిస్థితుల ననుసరించి అన్ని విధములగా వాణిజ్యాక్రిందికి పైకి పూగుతూంటుంది. 5, 6 లలో ప్రత్తి, విత్తనములూ కొంత హెచ్చు. 7, 8 ల్లో తగ్గి 9 నిలకడగా ఉండి 10, 11 ల్లో కొంత హెచ్చును. 6, 9 సరుకుల ఎడు దలకు అనుకూలం.

మీ లగ్న (రాశి) ఫలం

మేషం (అశ్విని, భరణి, కృత్తిక, 1 వ పాదం)

ఈ వారంలో కుజుడు మాత్రం కొంత అనుకూలుడు. ప్రతి ప్రయత్నంలోనూ పూర్వాపరాలు గమనిస్తూ, మానసిక స్థయిర్యాన్ని నిలుపుకొని జాగ్రత్తగా ప్రవర్తించేకొలదీ పరిస్థితులు కొంత అదుపులో ఉంటవి. ఇతరుల తప్పుడు ప్రచారాలకు చెవి మొగ్గవద్దు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు వారాంతంలో ఉన్నంత ప్రోత్సాహకరంగా ఉండవు. మంచీ చెడూ గమనించకుండా ప్రవర్తించడంవల్ల మాటలు పడవలసిన సంఘటనలు ఏర్పడుతవి. ఉద్యోగ వృత్తుల్లో కూడా స్వయంబుద్ధి నుపయోగించడంవల్ల మేలు కలుగుతుంది. 7, 8, 9 ల్లో చేయు ప్రయత్నాలు ఎక్కువ ప్రోత్సాహకరంగా ఉంటవి. పూర్వ ఫల్గుణి వారి స్థితి ఎక్కువ ప్రోత్సాహకరంగా ఉంటుంది.

కన్య (ఉత్తర 2, 3, 4, పాదాలు హస్త, చిత్త, 1, 2, పాదాలు)

ఈ వారంలో బుధ, శుక్ర, శనులు అనుకూలురు. వారం ప్రథమంలో పరిస్థితులు అంత ప్రోత్సాహకరంగా ఉండకపోవచ్చు. అంత మాత్రంతో నిరుత్సాహపడవలసిన అవసరం ఉండదు. త్రిప్పట ఎక్కువగా ఉంటుంది. భోజన శయన సౌఖ్యాలకు అంతరాయాలు ఎక్కువగా ఉంటవి. ఉద్యోగ వృత్తుల్లో క్రమదాయకమైన మార్పులు ఏర్పడవచ్చు. మేధావంతులైనవారి సలహాలూ, సహాయాలు లభించగలవు. ఈ రాశి ఉత్తర హస్తం వారికి స్త్రీల వారికన్నా శుభయోగం ఎక్కువ. 10, 11 ల్లో ఈ రాశివారు తలపెట్టి సాధింపదలచినదేమీ ఉండదు.

తులా (చిత్త 3, 4, పాదాలు, స్వాతి విశాఖ 1,2,3 పాదాలు)

ఈ వారంలో రవి, శుక్రులు అనుకూలురు. మీ పరిస్థితులు, మీ శక్తి సామర్థ్యాలమీద ఆధారపడి ఉంటవి. పరిక్రమా, కార్యదీక్షా అత్యవసరం. వృత్తిరేక వాతావరణంలో సామర్థ్యము చూపి గౌరవంగా క



ప్రాచీన మహమ్మదీయ వైభవానికి సంకేతంగా నిలిచిన

చార్మినార్

—కొన్ని ముచ్చట్లు

చరిత్ర ముహ ప్రవాహం లాంటిది. ఎక్కడో పుట్టి, ఎక్కడెక్కడో ప్రవహిస్తూ ఉంటుంది. చరిత్ర ప్రవాహం ముందుకు అరవేగంతో సాగిపోతూ ఉంటే, వెన్నెన్నో సంఘటనలు, వక్తుల వ్యక్తిత్వాలు వెనుక బడి పోతూ ఉంటాయి.

కాని, అవే చరిత్రకు చిరకాలమూ నిలువగల కొన్ని ఆనవాళ్లు ఉంటాయి. వాటి ఆధారం చేసికొని కొందరు చరిత్రకారులు, పాత చరిత్రకు కొత్త కొత్త రంగులు అద్ద వస్తూ ఉంటారు.

హైదరాబాదు సామ్రాజ్యాన్ని, గోల్కొండ దుర్గాన్ని పరిపాలించి, చరిత్రలో చక్కటి స్థానాన్ని సంపాదించుకొన్న మహమ్మదీయులు కూడా అటువంటి వారే. వారు నిర్మించిన కట్టడాలు, వారి పాలనకు సంకేతాలు, చిహ్నాలు వారు నిర్మించారు. కాలప్రవాహంలో నవాబులు, దానితోపాటు నవాబుల పరిపాలన కలిసిపోయినా, వారికి సంబంధించిన చరిత్రాంశాలు ఎలా పోతాయి?

రాజధాని నగరమైన హైదరాబాదులో కాలుపెట్టిన పరప్రాంతీయుడు ముందుగా చూచేది చార్మినార్. అందమైన కెమెరాలతో 'చార్మినార్'ను హృదయంగమంగా చిత్రించే బాటసారులు లెక్కకు మించి నంత మంది ప్రతిరోజూ కానవస్తూ ఉంటారు.

ఏ కోణం నుంచి పరిశీలించినా 'చార్మినార్'కు ఎంతో ప్రాముఖ్యం ఉన్నది. ఈ సందర్భంలో, కొన్ని ముచ్చట్లు చెప్పుకుందాం.

గోల్కొండను పరిపాలించిన ఐదవ నవాబు కులీకుతుబ్‌షా నిర్మించిన అమూల్య కట్టడాలలో ఇదీ ఒకటి. ప్రేయసీ భాగ్యమతిని పెళ్లాడిన అనంతరం, ప్రియురాలి సంతోషార్థం ఆయన దీనిని నిర్మించాడని ఒక వాదన.

చార్మినార్‌నిర్మించిన తరువాతనే హైదరాబాదు నగరం వెలుగులోకి వచ్చింది. అయినా వందల సంవత్సరాల నాట ఈ కట్టడం నేటికీ నిత్యనూతనంగా ఉన్నది. మాటలోనే అర్థం అంతా ఇమిడి ఉన్నది— చార్, మినార్— అంటే నాలుగు స్తూపాలు కలదన్న మాట. వాటి గింటికీ వేరువేరు ద్వారాలున్నాయి. ఈ స్తూపాలన్నీ అంతస్థుల్లాగా ఉన్నాయి. చివరి వరకూ వెళ్లటానికి మెట్లు కూడా ఉన్నాయి.

ఈ నాడే కాదు, మహమ్మదీయులు పరిపాలించిన ఆ నాడు కూడా 'చార్మినార్'కు ఎంతో గౌరవం ఉండేది. హైదరాబాదును పాలిన నిజాం నవాబు తన నాణేములమీద ప్రధాన చిహ్నంగా 'చార్మినార్'ను తీర్చి దిద్దినాడు. తపాలా బిళ్లల మీద కూడా ఈ చిహ్నం ఉన్నదంటే అశ్చర్యపడ నవసరం లేదు. ఈ కట్టడం ప్రపంచ ప్రసిద్ధి పొందటానికి, కారణం ఇదేనేమో!

శత్రుసేనల రాకను గుర్తించటానికి, 'చార్మినార్' నాలుగు బురుజులూ ఉపయోగించేది. సైన్యాధిపతులు బురుజుల చివరకు వెళ్లి దృష్టిని నలువైపులా సారించి, పాంచి పాంచి ఉండేవారు. అవసరమున్నప్పుడు నగరమంతా ఆవరించివున్న సేనలకు ఇక్కడి నుంచే 'ఆజ్ఞ'లను ఇచ్చేవారని కూడా ప్రతీతి.

1591లో 'చార్మినార్' నిర్మాణం కొనసాగుతున్న లోజుల్లో, ఉత్తర భారత దేశాన్ని అక్బర్ ప్రభువు పాలించేవాడు. ఈ నాటి కథా సాహిత్యంలో 'పేశాఖ నట్టణం లీన్', హైదరాబాదు 'పల్లిక్ గార్డెన్స్' ఎలాంటి ప్రాశస్త్యమిచ్చాయో, ఆ నాటి కథలో 'చార్మినార్' కూడా అదేస్థానం కలిగి ఉండే దనటానికి నేటికీ చిరస్థాయిగా ఉన్న పెక్కు ఉర్దూ రచనలే ప్రత్యక్ష నిదర్శనాలు.

ఈ మహోన్నతదం గురించి, లోకమంతా కథలు, గాథలు చెప్పుకొంటూ ఉన్నది. కాని, దీనిని నిర్మించవలసిన అవసరం ఏమిటో, ఇంతవరకూ చాలా మందికి తెలియదు. చరిత్రకారులు, పరిశోధకులు ఎవరికి తోచిన, అభిప్రాయాలు వారు చెబుతూ ఉన్నారు. చదివేవారూ, వినేవారు, ఏది సత్యమో— అది నమ్ముతున్నారు.

ఒక వాదన ప్రకారం, ఆ కాలంలో ఒక పెద్ద వ్యాధి ఒకటి సర్వత్రా వ్యాపించి, ప్రజలను విశేషంగా బలిగొన్నదట. ప్రభువు ఎన్నో జపాలు, తపాలు చేయించాడు. ఈ ఈ వ్యాధి నివారించమని మహమ్మదీయులు మసీదుల్లో ప్రార్థనలు చేశారు. చివరకు, ఎలాగైతేనేం, ఈ వ్యాధి దేశంలో అంతరించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని, 'చార్మినార్' నిర్మించటం జరిగిందని కొందరు వ్రాశారు.

కొంత కాలం, ఈ 'చార్మినార్' ఒక కళాకళాలాగా ఉండేదని, విద్యార్థులు పై అంతస్తులో కూర్చొని నగర జీవితాన్ని పరిశీలించే వారని అంటారు. ఎంతవరకు నిజమో, మరి?

ఈ అభిప్రాయాలన్నింటినీ, పేకరించిన అనంతరం— పీటర్సిన్‌టిలోనూ ఏ మాత్రమూ నిజం ఉన్నట్టు కనుపించదు. ఆ లోజల్లో నవాబు కులీకులుబ్‌షా సింహాసనం అధిష్ఠించిన కీర్తత్లో, భాగ్యమతి సన్నిధిన పరవశించి ఉండేవాడు. మంచి కళాకారుడు. ఇంచుమత కూడా. కళపట్ల గల మమత కొద్దీ, భాగ్యమతి మాటల్లో గల మాధుర్యాన్ని ధిక్కరించలేకనూ, నవాబు ఈ కట్టడం నిర్మించాడని మనం ఆశించవచ్చు, వూహించవచ్చు.

'చార్మినార్' ఈ నాడు వెలవెల పోతున్నదనీ, కళ తగ్గుముఖం పట్టిందని కొందరి భావన.

హైదరాబాదు పురపాలక సంఘం ఈ సుందరమైన కట్టడాన్ని అతిలోక సుందరంగా తీర్చి దిద్దాలని ఒక ప్రణాళికను రూపొందించింది. చుట్టూ ఉన్న నివాసాలను అవరణాన్ని సుందరమైన ఉద్యానంగా మార్చి, పాంథులు సేదదీర్చుకొనే అవకాశాలు కల్పించాలని, ప్రభుత్వ స్థానాలు యత్నాలు జరుగుతున్నాయి. ఈ ప్రయత్నాన్నీ, కార్యరూపం సాధించిన తరువాత, ఈ మహోన్నత చిహ్నం ఎలా ఉంటుందో? ఆ విషయం ప్రస్తుతం వూహించటం, తొందరపడి నట్లే అవుతుంది.

ఒకవైపు 'చార్మినార్' సౌందర్యాన్ని చూచి, విదేశీయులు స్వేచ్ఛ ముగ్ధులవుతూ ఉంటే, కొందరు నిరాశావాదులు ఈ కట్టడాన్ని తమ జీవితాలను అంతం చేసికోడానికి వినియోగిస్తున్నారు. మొన్న మొన్నటి వరకూ, ఆత్మహత్యలు ఎన్ని జరిగాయిక్కడ.— వరికట్టలు స్థానాయి ఆనందగా ఇక్కడ విహరించే వారు కొందరయితే, అదే పరీక్షలు తప్పి పరలోకపు అనందాన్ని అన్వేషించుకొంటూ పోయేవారు మరి కొందరు. ప్రియురాలి సాంగత్యాన్ని 'చార్మినార్' నెంత శోభాయమానం చేసికొంటున్న వారిలోపాటు, ఆ ప్రియురాలి సాంగత్యమే అభిలషక, విరహమే శరణమయి, కొరవడిన ప్రేమతో, అందనిద్రమాని వండ్లకు విఫలంగా ఆర్రులు చాచి— నేటి నిట్టి తదుపరి ఘట్టంగా అనంత విశ్వంలోకి నిరీక్షమయి పోయినవారు కూడా అసంఖ్యాకులు.... మనవాళ్లు చెప్పినట్లు, మంచి— చెడూ, ఒకే చోట ఉంటాయన్నది వాస్తవమే కాబోలు!!!

ఆధునిక జర్మన్ యువతి.

యువతీయువకులు స్వతంత్రంగాను, ఇతరుల ప్రభావానికి లొంగకుండా వుంటారు. యు. పి. ఎస్.]

1964

అమెరికాలో ఎన్నికలు

1964 లో అమెరికాలో ఒకే ఒక విషయానికి ఎంతో ప్రాధాన్యం వస్తుంది. అది అమెరికాలో రెండేళ్లదాకా చివరలో అధ్యక్షుని ఎన్నిక. కొన్నివారాలకుపూర్వం, మాజీఅధ్యక్షుడు శ్రీ కెనెడీ తిరిగి ఎన్నుకోబడడం తథ్యమనీ, ఇందుచేత అధ్యక్షుని ఎన్నిక లాంఛనప్రాయముగా జరిగిపోగలదనీ అనుకున్నారు. కాని శ్రీ కెనెడీ విషాదాంత మృతి రాజకీయమలయిన ఊహలన్నీ అకస్మాత్తుగా మార్చివేసింది. రాబోయే ఎన్నికలలో రిపబ్లికన్ పార్టీ ప్రతినిధులకు వచ్చే నెలలలో వాస్తవంగా అధికారం హస్తగతం చేసుకునే గట్టి అవకాశం లభించింది.

ఇందుచేత సూతన సంవత్సరంలో అమెరికాలో ఒక వినూతనమయిన రాజకీయ వాతావరణం ఏర్పడింది. క్రమ క్రమంగా జాలై నవ్వేనాటికి దేశంలో ప్రధానమయిన రిపబ్లికన్ డెమోక్రటిక్ పక్షాల ప్రధాన సమావేశాలు జరుగుతాయి. ఈ రెండు పక్షాల సభ్యులు ఆ సమావేశాలలో ఎన్నికలలో తమ అభ్యర్థిత్వాలకోసం రాయి శక్తులా ప్రయత్నిస్తారు. ఇందువల్ల అమెరికాలో అంతటా అనిశ్చిత పరిస్థితులు, ఆవేశాలు, ఆందోళనలు ఆనాటి కానాటికి బాగా పెచ్చుపెరుగుతాయి. ఈ ఉభయ పక్షాల సమావేశాలలోను 12 వందల మంది ప్రతినిధులు, వచ్చే ఎన్నికలలో తమ పక్షాల అభ్యర్థుల పెన్నుకొంటారు. ఆ స్థానే రాబోయే నవంబరు నాటికి ఎన్నికల జ్వరము ఒక అవధికి వెళ్ళిపోతుంది.

డెమోక్రటిక్ పక్షం పరిస్థితి బాగా స్పష్టంగానే ఉన్నది. అధ్యక్షుడు లండన్ జాన్సన్‌కు ఇంతకుపూర్వం ఒకసారి గుండె జబ్బు వచ్చింది. అనారోగ్యం కలిగితే తప్ప అయిన్నే తమకి డెమోక్రటిక్ పార్టీ ఎన్నికలలో అధ్యక్ష పదవికి నిర్ణయిస్తుంది. అధ్యక్షుడు అయిన తరవాత గత కొంది వారాలలో శ్రీ జాన్సన్ అమెరికాలో ప్రజాభిమానం చూరగొన్నారు. అదీగాక, డెమోక్రటిక్‌పార్టీ

శ్రీ

ఎర్నెస్ట్ బ్లూమ్

సాధారణ పరిస్థితులలో ప్రస్తుతం ఉన్న అధ్యక్షుణ్ణి కాదని ఆ పదవికి ఇంకొక అభ్యర్థిని ఎన్నుకోవడం జరగదు.

ఇక ఆశిస్తున్నస్థితి అంతా రిపబ్లికన్‌పార్టీకే ఏర్పడింది. దానికి తగినట్టు అందంగా ఒక స్థితిగా ఏర్పడాలా లేదా అన్నట్టుగా ఉన్నాయి. అధ్యక్షపదవికి అభ్యర్థిని నియమించడంలోనే ఒక పెద్దది అధిగమించినట్టుగా అయితే ఈ పక్షం ఎన్నికల వ్యూహం అంతా ఒక్కసారిగా మారిపోయింది. అదీగాక రంగంలో అధ్యక్ష పదవికి అన్నివిధాల తగిన అభ్యర్థి లేకపోవడం వల్ల కూడా పరిస్థితులన్నీ మరింత రంగుగా అయిపోయాయి.

1960 లో రిచర్డ్ నిక్సన్ రిపబ్లికన్ పార్టీ ప్రతినిధిగా అధ్యక్ష పదవి ఎన్నికలలో పోటీ చేసి ఓడిపోయారు. అప్పటి నించి కొన్ని నెలల పూర్వం దాకా రిపబ్లికన్ పక్షం అధ్యక్షస్థానానికి గవర్నర్ నెల్సన్ రాక్‌ఫెల్లరుకు ఎక్కువ అవకాశాలున్నట్టు అయిన సమర్థుడు. పరిణతమయిన దృక్పథం కలవాడు. ప్రజాసీకంలో ఆదరాభిమానాలున్నవాడు. అయితే ఇటీవల ఆయన విడాకులిచ్చి తిరిగి వివాహం చేసుకొన్నారు. అందుచేత అధ్యక్ష పదవికి ఆయన అవకాశాలు బాగా క్షీణించాయి. ఆయన నైతికక్షీణ జీవితం మీద దేశంలో చాలామంది ఓటరులకు అరుచి జయులు దేరింది. అయితే అధికారికంగా అధ్యక్ష స్థానానికి పోటీకి తమ నిర్ణయము నెల్లడించిన అభ్యర్థి ఆయన ఒక్కరే.

కెనెడీ మృతి సమయానికి రిపబ్లికన్ పార్టీ తరఫున అధ్యక్ష పదవికి ఎక్కువ అవకాశాలున్న వ్యక్తి బరిజోనాకు సంబంధించిన సెనెటర్ బారీ గోల్డ్ వాటర్. గవర్నర్ రాక్‌ఫెల్లర్‌తో సరిపోల్చినప్పుడు ఆయన ఎక్కువగా రిపబ్లికన్ పార్టీలో మితవాద వర్గానికి ప్రతినిధి. నిజానికి ఆయన అమెరికాలో మితవాద వర్గాల నాయకుడు. సుప్రసిద్ధ గ్రంథకర్త. ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పాల్పడుతూ అయినంత తక్కువగా ఖర్చు పెట్టాలనీ, ఆర్థిక పరిస్థితి యుద్ధావరణం ఉంటానీ, రష్యాతో సామరస్యం తగ్గించాలనీ ప్రతిపాదించే సిద్ధాంతానికి ప్రతినిధి. ప్రస్తుతం అమెరికాలో ఇది అల్పసంఖ్యాకుల వైఖరి. అయితే ఒకప్పుడు ఈ అభిప్రాయం రిపబ్లికన్‌పార్టీలో అత్యధికుల అభిప్రాయంగా ఉండేది. ఇందుచేత పార్టీలో ఈ ధోరణి యెడల కొంత అభిమానమున్నది. కనక కెనెడీ జీవించి ఉన్నప్పుడు రిపబ్లికన్ పార్టీకి ఎన్నికలలో ఎలాగా విజయావకాశం అంతగా లేదు కనక, ఓటరులకు తమ పార్టీకి సంబంధించిన సరిఅయిన ఆదర్శ సిద్ధాంతం ప్రకటించాలన్న అభిప్రాయం కలిగింది. అంతేగాని ఊరికే డెమోక్రటిక్ పార్టీని అనుకరించడంవల్ల ప్రయోజనం లేదని నిశ్చయించారు. అదీగాక దీనిలో అతి వాస్తవికమయిన ఒక రాజకీయపు మెత్తు కూడా ఇమిడి ఉన్నది. సెనెటర్ గోల్డ్ వాటర్ పారిశ్రామిక మయిన అమెరికా ఉత్తరాది ఖండంలో ఓడిపోయినా, నత్రిమండలోను దక్షిణంలోను చుట్టు ఎక్కువగా సంపాదించకుని గెలిచే అవకాశం కనబడింది. ఈ ప్రాంతాలలో కెనెడీ నీగ్రో ఏకీకరణ పద్ధతులవల్ల బాగా అసంతృప్తి చెలరేగడమే దీనికి కారణం.

కాని కెనెడీ హఠాన్మృతివల్ల ఈ ఎత్తులన్నీ తారుమారయినాయి. ఇప్పుడు రిపబ్లికన్‌లకు విజయావకాశాలు కనిపిస్తున్నాయి. అందుచేత ఈ పార్టీ ఇప్పుడు గోల్డ్ బిల్డ్ వాటర్‌వంటి గొడ్డుమితవాది దూర ధోరణి అనుసరించవలసిన అక్కర బహుశః లేనట్టే కనబడుతున్నది. అదీగాక అధ్యక్షుడు జాన్సన్ అమెరికాలో దక్షిణ పాశ్చాత్యాల సమైక్యవాత్మక వ్యక్తి. ఇందుచేత ఆయన ప్రత్యర్థుల కీ ప్రాంతాలలో ఎక్కువ అవకాశాలుంటాయని అనుకోవడం పొరబాటే కాగలదు. కనకనే రిపబ్లికన్ పార్టీ ఎన్నికల వ్యూహం ఇప్పుడు తిరగదోడారు.

ఇప్పుడా పార్టీలో బయలుదేరుతున్న ఆలోచన ఇది: రిపబ్లికన్ పార్టీ కిప్పుడు బాగా ముందు చూపు కల అభ్యర్థి కావాలి. అయినకు అంతరా లీయనటు దృక్పథం ఉండాలి. కెనెడీ ప్రఖ్యాతివంటి ప్రఖ్యాతి కోసం ఆ అభ్యర్థి ఉత్తరాదివాడయితే మరీ మంచిది. ఈ పరిస్థితితో మాజీ అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ అధ్యర్థాన నడుస్తున్న రిపబ్లికన్ పార్టీ అధ్యుదయ వర్గానికి విశిష్టమయిన ప్రాముఖ్యం లభించింది.

ఇలాగ రిపబ్లికన్ పార్టీకి ఒక ఎన్నికల వ్యూహం ఏర్పడినదే గాని దీనికి తగిన అభ్యర్థి లేడు. 1960 లో కెనెడీ ప్రత్యర్థిగా నిలిచిన రిచర్డ్ నిక్సన్‌కి ఇప్పుడంటే అభ్యర్థిత్వానికి పనికిరాని అర్హతలేదు. అదీగాక ఆ తరవాత జరిగిన ఎన్నికలలో ఆయన కాలిఫోర్నియా గవర్నరుతో పోటీ చేసి ఓడిపోయారు. దానితో ఆయన ప్రభుత్వం బాగా క్షీణించింది. అయితే ఇంకా ఇద్దరు అభివృద్ధి దృక్పథం కలిగిన యువకు లున్నారు. వీరు పదేపదే కలగవర్నరులు. వీరిలో మొదటివారు ఫెన్సిల్వేనియాకు చెందిన విలియం స్క్రాంటన్. రెండవ ఆయన మిషిగన్‌కు చెందిన జార్జి రోమనీ స్క్రాంటన్. 1964 లో జరిగే ఎన్నికలకు సంబంధించి ఎలాగ ఉండాలో ఇంకా నిర్ణయించుకోలేదని ప్రకటించారు. రెండవ ఆయన తన రాష్ట్ర శాసన సభలో అనేక కరమలయిన చిన్న చిన్న అంశాలలో చిక్కుకొన్నారు.

ఈ గొడవల్లో జనవరి 20 వ తేదీ నాటికి అధ్యక్షుడి నవడికి రిపబ్లికన్ పార్టీ తరఫున అభ్యర్థిగా శ్రీ హెన్రీ కాబట్ లాడ్జ్ అనుకూలంగా ఉన్నట్టు తెలిసింది. ఆయన ప్రస్తుతం దక్షిణ వియత్నామ్‌లో అమెరికా రాయబారిగా పని చేస్తున్నారు. 1960 లో జరిగిన ఎన్నికలలో రిపబ్లికన్ పార్టీ తరఫున ఉపాధ్యక్ష పదవికి అభ్యర్థిగా ఉన్నారు. వచ్చే ఎన్నికలలో అధ్యక్ష పదవికి అభ్యర్థిత్వం నిర్ణయం పొందడానికి అనుకూలంగా ప్రచారం చేయకోవడానికి తమ ప్రస్తుత పదవికి రాజీనామా ఇవ్వాలని శ్రీ జాన్సన్ అభిప్రాయపడ్డారు.

కొందు నెలలకు పూర్వం ఈ విషయంలో శ్రీ జాన్సన్ తమ అభిప్రాయం నివేదించడానికి పూర్వం సరి కొంతమందికి శ్రీ లాడ్జి అభ్యర్థిత్వం వ్యవహారంలో ఇదే విధమయిన అనుకూలాభిప్రాయం కలిగింది. ఈయనకు కూడ నిర్మాణ రంగంలోను, దౌత్య వ్యవహారాల రంగంలోను బాగా పనిచేసి అనుభవ సంపత్తి ఉన్నది. పూర్వం ఈయన కొంత కాలం గవర్నరుగా పనిచేశారు. ఆ తరవాత యుక్తరాజ్యాలలో అమెరికా తరఫున రాయబారిగా పని చేశారు. రిపబ్లికన్ పార్టీలో ఈయన అభివృద్ధి దృష్టికల వారి పక్షానికి చెందినవారు. మాజీ అధ్యక్షుడు రూజవెల్ట్ అభిప్రాయం ఏంటి ఈ వర్గం అనిపించింది. అమెరికా ఓటరులలో చాలామంది డెమోక్రటిక్ పార్టీ భావాలు కలవారు. కనక శ్రీలాడ్జి వారిలో చాలామంది ఓట్లు సంపాదించగలరని అనుకోవచ్చును. అధ్యక్షుడు లిండన్ జాన్సన్‌తో పరిపోలినప్పుడు శ్రీ లాడ్జి కొన్ని గొప్ప ఆకర్షణలు కనిపిస్తున్నాయి. వ్యవహారాలలో రాయబారిగా వ్యవహరించడంవల్ల శ్రీ లిండన్ జాన్సన్ కన్నా ఈయనకు ఎంతో ఎక్కువ అనుభవం ఉన్నది. శ్రీ జాన్సన్ కన్నా లాడ్జి మాజీ అధ్యక్షుడు కెనెడీతో ఎక్కువగా సరిపోలగలరు. శ్రీ కెనెడీ శ్రీ లాడ్జికి కూడా బోస్టన్ పూర్వ రంగమున్నదని. వాగ్విషయమైన స్థైర్యం కూడా ఇద్దరికీ సరి సమానమే. శ్రీ లిండన్ జాన్సన్ కేవలం తమ ప్రాంతానికి పరిమితమయిన వ్యక్తి. శ్రీ లాడ్జికి శ్రీ జాన్సన్‌కు ఉన్న లేదా ఇది. వీరుగాక లోకపరిచయం కలిగి కెనెడీలాంటి వ్యక్తి కావలసుకుంటే శ్రీ లాడ్జిలో అటువంటి మూర్తి లభించగలదు.

అయితే శ్రీ లాడ్జి అభ్యర్థిత్వానికి గట్టి అడ్డంకులు కొన్ని ఉన్నాయి. అధ్యక్ష పదవికి పోటీ తెయ్యడానికి ప్రజలకు కూడా ఆయన మొమ్మందుగా తమ పార్టీ రాజకీయ క్షేత్రంలో ప్రచారం కొనసాగించు కోవాలి.

అయితే శ్రీ లాడ్జి తామున్న పదవిని విడిచి పెట్టడానికి ఇష్టపడనట్టు నూహించారు. ఈయన డెమోక్రటిక్ పార్టీ ప్రభుత్వంలో దక్షిణ వియత్నామ్‌లో అమెరికా రాయబారి పదవి స్వీకరించారు. ఇందుచేత ఆయన భావాలు రిపబ్లికన్ పక్షంలోనివారి కెక్కువగా మొమ్మందుకు పోతున్నట్టు అనిపించవచ్చును. అయితే జూలైలో జరిగే రిపబ్లికన్ పార్టీ సమావేశ సమయానికి పిర్యాదే నత్తర పరిస్థితులలో ఎటువంటి పరిణామాలయినా ఏర్పడవచ్చును. ఆ సమయంలో శ్రీ లాడ్జి రాజకీయ ధోరణి హెచ్చరికకు అధిగమించరానిది కావచ్చును. దీని భవిష్యత్తు సమయము వచ్చే రెండు మూడు నెలలో బాగా విస్పష్టంకావచ్చును.

భారత చరిత్రపై కొత్త వెలుగు

సేగర్ జనవరి 3: ఇక్కడికి 47 మైళ్ళ దూరంలోవున్న ఏరాన్‌లనేచోట కొనసాగించబడుతున్న త్రవ్వకాలమూలంగా భారతదేశ చరిత్రపై కొత్త వెలుగు ప్రసరించే అవకాశం ఏర్పడుతున్నది. ఈ త్రవ్వకాల మూలంగా—బి. సి. 2000 మొదలు 600 వి. డి;—వరకు నడిచిన ఉత్తర భారత చరిత్ర రహస్యాలు చాలా వెల్లడి కాగలవని తెలుస్తున్నది.

ఈ ఏరాన్‌నుగురించి చరిత్రలో ఒకకథ వుంది. గుప్త రాజులు భారతదేశాన్ని ఏలుతున్నకాలంలో హూణుల దండయాత్ర జరిగింది. అప్పుడు రామగుప్తుడు వారిని సంతృప్తి పరచడానికి తన భార్య అయిన ధ్రువస్వామిని వారివశం చేయడానికి అంగీకరించాడు. అప్పటిలోని ఈ దౌర్బల్యాన్ని కడిగి వెయ్యడానికి చంద్రగుప్తుడు అతనిని హత్యచేశాడు.

రామగుప్తుడు చంద్రగుప్తుని అన్న. ఈ చంద్రగుప్తుడే తర్వాత రెండవ చంద్రగుప్తుడుగా భారతదేశాన్ని పాలించాడు.

ఈ ఉదంతం ఈ ఏరాన్‌లో జరిగిందని చరిత్ర చెబుతున్నది. ఇప్పుడు ఇక్కడ త్రవ్వి ఎత్తిన అవశేషాలను పరీక్షనిమిత్తం పెన్‌సిల్‌వేనియా విశ్వ విద్యాలయానికి పంపించారు.

సేగర్ విశ్వ విద్యాలయం ఆర్కియాలజీ విభాగపు ఆధ్వర్యంలో ఈ త్రవ్వకాలు కొనసాగుతున్నాయి. రేపు మార్చిలో ఇవి పూర్తి అవుతాయి. (వాఫెన్)



పశ్చిమ జర్మనీ హార్జ్‌రామిక ప్రాంతాలలో వాతావరణాన్ని పరిశుభ్రంగా వుంచడానికి సాలీనా కొన్ని లక్షల మార్కులు వ్యయ పరస్తున్నారు.

పరిశ్రమల ప్రాంతం

—వాతావరణ పరిశుభ్రత

పశ్చిమ జర్మనీలో పరిశ్రమలు. జన మంచి 430 లక్షల మార్కులు ఖర్చు అట్టి పెట్టు, దుమ్ముమలను, ప్లాస్టరీల చేశారు. మరి 490 లక్షల మార్కులు ఖర్చు పొందగలదని నుంచివచ్చే పొగలవల్ల గాలి దూళి ధూళరితం, చేయడానికి ఉద్దేశించారు. ఇంకా పెక్కు విపరీతం అవుతుంది. అందువల్ల గాలిని పరిశుభ్రం చేయడానికి కొత్తరకం పద్ధతులు పశ్చిమజర్మనీలో జరిగింది. వాతావరణంలో అసాధారణమైన మార్పులు (ఉష్ణోగ్రత హఠాత్తుగా తగ్గడం, గాలి లేకపోవడం) వల్ల దుమ్ము విపరీతంగా చేస్తుంది. అంతా ఇబుకుమయం అవుతుంది. దీనివల్ల రకరకాల వాసనలతో కూడిన ఆవిరి ఉంటుంది. దీనికి "తల క్రిందులు వాతావరణం" అని వాతావరణ శాస్త్రజ్ఞులు నామకరణం చేశారు. ఇందులో పలిగాలి, వేడిగాలికూడా విలువుగా వీస్తూ ఒకవిధమైన గోడగా ఏర్పడుతుంది. దీనిలోనుంచి గ్యాస్, 'స్మాగ్' వస్తుంది. ఈ'స్మాగ్' గుండె జబ్బులు, ఊపిరి తిత్తుల వ్యాధులు కలవారి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. అందువల్ల వాతావరణంలో ఇలాంటి మార్పు వచ్చినప్పుడు ఆవిరి, పొగ విపరీతంగా వెళ్లగక్కే ఫ్యాక్టరీలకు తగు హెచ్చరిక చేస్తారు. వారు వెంటనే వానిలో పనులు తగ్గిస్తారు. ఇది తాత్కాలిక నివారణోపాయంగా ఉంది. మరీ క్లిష్టమైన సందర్భాలలో పిల్లలను, రోగులను మరొకచోటికి తరలించే ఆలోచన కూడా జరుగుతుంది.

పశ్చిమజర్మనీ ఆరోగ్యమంత్రి ప్రవేశపెట్టిన— ఏర్పాటు ద్వారా వాతావరణంలో ప్రమాదసూచనగా ఒక అలారం ఇస్తారు. ఇంతకంటె, వాతావరణం చెడిపోకుండా చేయడానికి కొత్త మార్గాలకోసం చూస్తున్నారు. రయిన్— రూర్ నదుల మధ్యఉన్న పారిశ్రామిక ప్రాంతంలోని వాతావరణం హెచ్చుగా విషకలుషిత మవుతున్నది. ప్రతివేలా నూరు చదరపు మీటర్ల ప్రాంతంలో పడే పది కిలోగ్రాముల దుమ్ము మామూలు మనుషుల ఆరోగ్యానికి అయిదు రెట్లు ప్రమాదకారి అని శాస్త్రజ్ఞులు అభిప్రాయపడుతున్నారు. జర్మనీలోని ఇతర ప్రాంతాలలో కంటే పారిశ్రామిక ప్రాంతాలలో ఊపిరి తిత్తులలో కేన్సరు వ్యాధి అయిదు రెట్లు అధికంగా ఉండే ప్రాదాలు తేస్తున్నది. అందువల్లనే ప్రభుత్వం, పారిశ్రామికులు, శాస్త్రజ్ఞులు కలిసి కలుషిత వాతావరణ ప్రమాద నివారణకు శ్రద్ధ చూపుతున్నారు.

అయితే ఇందులో ఖర్చుల సమస్య ఉంది. ఫ్యాక్టరీల నుంచి వచ్చే లవిరిని, దుమ్మును నివారించడానికి సాంకేతికమైన చిక్కులు లేవు. పాత ఫ్యాక్టరీల మార్చు కొత్తవాని అమరిక వంటి వాటికి అమోదం రావడమే తరువాయి. ఇందుకు ఖర్చు అవుతుందనే సమస్యే లేదు. ఈనాడు పారిశ్రామిక ప్రాంతాలలో వచ్చే దుమ్ములో నూటికి 70 వంతులు పాత ఫ్యాక్టరీల నుంచి వస్తుంది. వీనిని వెంటనే మూసి వేయడానికి వీలులేదు. మెరుగు పరచడానికి వీలులేదు. ఇలాంటి సందర్భాలలో వీనినుంచి ధూళి రాకుండా నివారించే ఫిల్టరులను వీటికి అమర్చడానికి అధికారులు కొంత వ్యవధిని ఇస్తారు. అందుకు అవసరమైన సొమ్మును చవకగా అప్పు రూపంలో అందజేస్తారు. ఇందు క్రింద ఈ సంవత్సరం 250 లక్షల మార్కులను ప్రభుత్వం ఇచ్చింది. పారిశ్రామికులు కూడా ఈ విషయంలో శ్రద్ధ చూపుతున్నారు. ఒక కంపెనీవారు వాతావరణాన్ని శుభ్రంగా ఉంచడానికి గాను 1956 పెద్ద కంపెనీలు భేదంగా తలపెట్టినాయి. ఇందిగా ప్రయత్నాలు జరిగినప్పటికీ పశ్చిమజర్మనీలో వరిశుభ్రమైన గాలితో నీరాకారం కనిపించడానికి ఇంకా చాలా కాలం పడుతుంది. బహుశా పది పన్నెండేళ్లకి రయిన్—రూర్ నదుల చుట్టూ ఉన్న జిల్లాల ప్రజలు నీలాకాశాన్ని, సూర్యుని పూర్తి వెలుతురును ప్రకృతిసిద్ధమైన రీతిని పొందగలరని శాస్త్రజ్ఞులు అంటున్నారు.

(యు. పి. ఎస్.)

బుతుక్రమం అలస్యమైతే?

ఎవారపడవద్దు ప్రఖ్యాతిగాంచిన దేవి పిల్లు వాడండి

ప్రత్యేకోత్పత్తులు 2 మాత్రలు వెల, 4 మాత్రలు వెల రూ.1-8-0

దేవి పిల్లు ముఖ్యంగా అలస్యమైన, క్రమముగా కాక పోయిన, బాధతోకూడిన, లేక అగవయిదబడుగుకు దేవి పిల్లు వాడుట గురుతు చిహ్నము

1 అన్నిసంవర్గములలోను స్త్రీ క్రమముగా, దయిపుగా గాను మలచేయుటకు 2 ప్రత్యేకోత్పత్తులు

MANUFACTURED BY BEENU & CO., MADRAS-21 Selling Agents:- DEVI AGENCIES, MADRAS-21

చర్మవ్యాధులను పోగొట్టి చర్మమును ఆరోగ్యంగాను, పరిశుద్ధంగాను ఉంచడానికి ఎల్లప్పుడు

చంద్రికా ఆయుర్వేదిక్ టాయిలెట్ సబ్బు

వాడండి. ఇది అసలైన ఆయుర్వేద మూలికలతోను, ఉత్తమమైన కాకాహారనూనెలతోను తయారుచేయబడింది. 'చంద్రిక' శరీర సౌందర్యమును, ముఖ వికాసమును పెంపొందించును.

S. V. PRODUCTS,
IRINJALAKUDA (KERALA)

దాదాపు 84 సం.లు పేరు పొందిన

రాణిమార్కు పెంకులు

మాత్రమే వాడండి
మీ ఇంటికప్పు భద్రంగా ఉంటుంది

పూర్తివివరములకు

కాలికట్ టైల్ కంపెనీ ఫారోక్ (మద్రాసు ఇలాకా)

మీకు

బెంగాల్ కెమికల్స్ "కాంథర్‌డైన" హెయిల్

ఒత్తుగా, మెత్తగా, నల్లగా, అందమైన పెంట్రుకలకై కావలసియున్నది

బెంగాల్ కెమికల్
కలకత్తా * బాంబే * మద్రాసు

అదనపు భూశిస్తు చట్టం చెల్లదని హైకోర్టులో రిట్ దరఖాస్తు

అర్జీదారులనుండి వసూలు నిలుపుచేస్తూ న్యాయమూర్తి ఉత్తర్వు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 3: ఆంధ్రప్రదేశ్ అదనపు భూమిశిస్తు చట్టము చెల్లదంటూ 1963 డిసెంబరు 30 న ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో శ్రీకాకుళము జిల్లా సోంపేట, తెక్కలి తాలూకా గ్రామాలకు చెందిన 515 నుంది రైతులు వేసిన రిట్ దరఖాస్తును న్యాయమూర్తి మనోహర వర్మద్ దాఖలు చేసుకొని పై అర్జీదారులనుండి అదనపు శిస్తును వసూలుచేయకుండా 1963 డిసెంబరు 31 న ప్రభుత్వాన్ని తాత్కాలికముగా నిరోధించారు.

ఈ అర్జీ దాఖలుచేసిన 515 మంది రైతులు అలంపురం, కొత్త అంపురం, బారువ, కంటుగడ, రెంటికోట, అల్లుకోల, పెదంచల రిత్తపాడు. చినబడం, పెద్దబడం, అంబుకుడ్డ, పొల్లాడ, రైతువురం, పాతజగదేవపురం, అయోధ్యాపురం, రావివలస, రాంపురం, చినలక్ష్మీపురం, వెబ్బారు, నరసింగపురం. జయదేవపురం, నరసాపురం, గూడెం, వడ్డి తాండ్ర, బయరామసంగ్రపురం, నీలాపురం, పల్లిభద్రి గ్రామాలకుచెంది వున్నారు.

లోగడ, 1963 డిసెంబరు 24 న న్యాయమనోహర వర్మద్ శ్రీకాకుళములో శ్రీకాకుళము, సరుబుజ్జిలి తాలూకాకు చెందిన కొన్ని కొర్లాం, అంపోలు, పూసర్లపాడు, ఉర్లాం మొదలయిన గ్రామాలు, సాలకొండ తాలూకా రామభద్రపేటకు చెందిన 430 మంది రైతులు పెట్టుకున్న రిట్‌దరఖాస్తులు కూడా ఇలాగే తాత్కాలిక ఇంజక్షన్ ఇచ్చి వున్నారు.

అర్జీదారుల తరపున శ్రీ సి. ఎ. చౌదరి హాజరయ్యారు.

ఆంధ్రప్రదేశ్ అదనపుభూమిశిస్తు విధింపు చట్టము రాష్ట్రశాసనసభ అధికారానికి లోబడి మూనా వున్నదని, భూసారమునుబట్టి తరము నిర్ణయ సూత్రాన్ని ఈ చట్టము నిర్మూరించిందని ఈరెండుదుట్లు రిట్ దరఖాస్తుల ద్వారా ఈ రైతులు వాదించారు. బ్రిటిష్‌పాయాలో సర్వేసెటిల్‌మెంటు ఆధారముగా మునదుభూమి సారమును తేల్చి దాని ఆధారముగా సమానవంటి విలువగలవాని గ్రూపుగాతేల్చి భూమిశిస్తు విధించేవారని అయితే ఈచట్టము క్రింద సీటి వసరుమాత్రము ఆధారముగా తీసుకోబడిందని వీరివాదమునావుంది. ఈ విధంగా వస్తువ్రేత్రేచే తాపాతకు ఆధారమైన భూసార సిద్ధాంతము సకు నస్సి చెప్పబడిందని వాదించారు.

రాజేంద్రసింహ్‌జీ మృతి: నెహ్రూ సంతాపం

న్యూఢిల్లీ, జనవరి 2: జనరల్ రాజేంద్ర సింహ్‌జీ మృతికి వివారం తెలుపుతూ ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నవనగర్ జాంసాహెబ్‌కు ఒకసందేశం పంపారు.

"బొంబాయిలో రాజేంద్రసింహ్‌జీ మృతి చెందినట్లు విని చాలా దుఃఖించాను. నా సంతాపాన్ని సిమభూతిని ఆయన భార్యాబిడ్డలకు అందజేయండి" అని ఆ సందేశంలో నెహ్రూ కోరారు.

జనరల్ రాజేంద్రసింహ్‌జీ భారతదేశాన్ని ఇవాళ ఉదయం భారతవిమాన బలానికిచెందిన విమానంలో బొంబాయినుంచి జాంనగర్‌కు పంపారు.

ఉదయం కొలాబాలోని సైనిక ఆస్పత్రి నుంచి శవాన్ని త్రివర్ణపతకంలో కప్పి బయటికి తీసుకొనిరాగా, దక్షిణమండలసేనాని లెఫ్టినెంట్‌జనరల్ ఎల్. పెన్ గౌరవ పురస్సరంగా పుష్పగుచ్ఛాన్ని ఉంచారు. ఆ తరువాత తతిమ్మా సైనికాధికారులు పుష్పగుచ్ఛాలు సమర్పించారు. శవపేటికను సైనికవాహనంలో పెట్టి శాంతాక్రుజ్ విమానాశ్రయానికి తీసుకొనివచ్చిన తర్వాత, సైనికులు ఊరేగింపుతో శవపేటికను విమానంవద్దకు తీసుకొనివెళ్లారు.

ఆ విమానంలో లెఫ్టినెంట్‌జనరల్ ఎల్. పి. సెన్, మేజర్‌జనరల్ చాంద్ ఎస్‌దాన్ జాంనగర్ వెళ్లారు.

కలకత్తా రైల్వే సర్వీసు కమిషన్ ఫలితాలు

కలకత్తా, జనవరి 2: వాల్తేరు డివిజన్‌లో 11 స్టేషన్‌గార్డ్ ఉద్యోగాలకు అభ్యర్థులను ఎన్నికచేసే నిమిత్తము కలకత్తా రైల్వే సర్వీసు కమిషన్‌వారు జరిపిన పరీక్షలలో, ప్రతిభాను క్రమంగా క్రిందినంబర్లుగల అభ్యర్థులు ఎంచుకోబడినారు.

అభ్యర్థిపేరు బ్రాకెట్స్‌లో నంబరు శ్రీయుతులు ఉలిమిరి గోపాలకృష్ణ (14), వెంకటకామేశ్వరశర్మ (7), వజ్రపోల లక్ష్మీ నరసింహం (88), సరోజానుందరం (34), ఉపాధ్యాయుల రామచజరం (15), బొన్నల గడ్డ సీతారామాంజనేయులు (74), చేరిసీతారామయ్య (81), తోలేటి బాలభాస్కర భగవంతరావు (87), కంబయ్యగారి శ్రీనివాసులు (121), భమిడిపాటి నరసింహారావు (22), భావరాజు సత్యనారాయణ (38).

సైప్రస్‌కు మరికొన్ని బ్రిటిష్ సేనల తరలింపు

లండన్ సమావేశానికి సైప్రస్ అంగీకారం

నికోషియా, జనవరి 3: సైప్రస్‌లో శాంతిస్థాపన కావిస్తున్న గస్తీదళాలను పటిష్ఠం చేయడానికి నేడు మరికొంతమంది బ్రిటిష్ సైనికులు విమానంలో వస్తున్నారు. ఈ నెలా ఖరున సైప్రస్ సమస్యలను గురించి చర్చించడానికి లండన్‌లో సమావేశాన్ని ఏర్పాటుచేసే పథకాలు కూడా ముందుకు సాగుతున్నాయి.

లండన్ సమావేశానికి బ్రిటన్, గ్రీస్, టర్కీ, ప్రతిపాదన చేశాయి. బ్రిటిష్ కామన్వెల్త్ వ్యవహారాల మంత్రి శ్రీ డంకన్ సాండిస్ ఇక్కడినుండి తిరిగి లండన్ చేరుకోగానే సైప్రస్‌ప్రభుత్వం నిన్నరాత్రి ఈ ప్రతిపాదనకు తన ఆమోదాన్ని తెల్పింది.

లండన్‌సభ తలూకు ప్రారంభసమావేశం పూర్తికాగానే బ్రిటిష్ ప్రతినిధి అధ్యక్షునిగా సైప్రస్‌లోని టర్కీ, గ్రీకు ప్రతినిధులతో ఒకసంఘం ఏర్పాటు చేయబడుతుందని ప్రభుత్వప్రకటన తెల్పింది. ఈ సంఘం సైప్రస్ రాజ్యాంగసమస్యను యావత్తు పరిశీలిస్తుంది. పూర్వీకత్తు, కూటమి ఒప్పందము కూడా పరిశీలిస్తుంది.

ఈ సమావేశం జనవరి మూడవవారంలో ప్రారంభం కావచ్చునని అనుకుంటున్నట్లు ఇక్కడి బ్రిటిష్ హైకమిషనర్ సర్ ఆర్థర్ క్లార్క్ నిన్నరాత్రి పత్రికాగోష్ఠిలో వెల్లడి చేశారు. ఈ సమావేశానికి బ్రిటన్ 'మంత్రి స్థాయిలో ప్రాతినిధ్యం వహిస్తుందని ఆయన చెప్పారు.

బ్రిటిష్ సైన్యాలు వీలైనంత త్వరలో ఇక్కడినుండి వెళ్లిపోగలవని అశిస్తున్నామని ఆయన అన్నారు. ఇందుకుమార్గం సమావేశంలో ఒక ఒప్పందం జరిగేట్టు చూడటమేనని ఆయన చెప్పారు.

బ్రిటిష్ ప్రధాని శ్రీ డగ్లస్‌హోం నేడు లండన్‌లో శ్రీ సాండిస్ తదితర మంత్రులతో సంప్రతింపులు జరుపుతారు.

నిన్న పారిస్‌లో నాటోసంఘం సైప్రస్ సమస్యనుగురించి గ్రీకులు చేసుకున్న విన్నపాన్ని విన్నది. అవసరమైతే సంఘం మళ్ళా అత్యవసరంగా సమావేశం కావచ్చునని తర్వాత నాటోవర్గాలు తెల్పాయి.

1964 లో కూడా శాంతి అన్వేషణ తేలికకాదు

డీన్‌రస్క్ ఉద్ఘాటన: ఆగ్నేయ ఆసియా పరిస్థితులపై వ్యాఖ్యానం

వాషింగ్టన్, జనవరి 3:

1964 లో శాంతిగూర్చిన అన్వేషణ తేలిగ్గా జరిగిపోయేపని అని భావించవద్దని అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డీన్‌రస్క్ నిన్న ఇచ్చట పత్రికా విలేఖరుల గోష్ఠిలో హెచ్చరించారు.

అయితే ప్రపంచంలో పూర్వంతన్నా ఎక్కువశాంతి ఏర్పడేందుకు [illegible] శాంతికి సంబంధించింది. అందువల్ల ఈ శాంతికోసం 1964 లో నిరాయుధీకరణ వ్యవహారంలో కొంత అభివృద్ధిని, హేతుబద్ధంగా రాయబారులు జరుక్కుండుపుండేందుకు కొన్ని ముఖ్యమైన చర్యలను సాధించాలని చూస్తున్నట్టు' అన్నారు.

ప్రపంచంలో అత్యంత ప్రమాదకరమైన పరిస్థితులు (వనర్లిల్లుతున్న ప్రాంతాలు) కొన్ని వున్నాయని, అయినా అమెరికాకు సంబంధించినంతవరకు వీటిని నర్దుబాటుచేయడం పెద్దప్రశ్నగా కన్పించడంలేదని ఆయన చెప్పారు. ఉదాహరణకు ఆగ్నేయాసియాయే వుంది. అక్కడ శాంతిలేదు లేదంటే అందుకు అమెరికా కారణంకాదు. అక్కడ తమ ఇరుగు పొరుగుదేశాలను సుఖంగా బ్రతకనీయనివారు కొందరు వుండటమేనని శ్రీ రస్క్ విశదం చేశారు.

ఆగ్నేయ ఆసియాకు భౌతికమీదుగా ఎటువంటి భయమూలేదు. ఉన్నభయం అంతా ఉత్తరపు వైపునుంచే వస్తున్నది అన్నారు.

పెద్ద రాజ్యాలకు అంతగా ప్రత్యక్షంగా సంబంధంలేని తగాదాలు ప్రపంచంలో చాలా వున్నాయని, అది అదేశాం ప్రబలో శాంతి అన్నది నునుకులేకుండా చేస్తున్నాయని ఇట్టి ప్రమాదాలలో పెద్ద రాజ్యాలు కూడా ప్రమేయం పెట్టుకోగల అవకాశం వుందనుటం అమెరికకు ఆందోళన కల్గిస్తున్నదని ఆయన చెప్పారు.

ఇటువంటి తగాదాలలో ఆయన భారత్ పాకిస్తాన్ తగాదా సైప్రస్ వ్యవహారం, యెమెన్ వివాదం ఇండోనేషియా మలేషియా సంబంధాలు, బహరేయిన్ సైనిక్ సంబంధాలు. సోవియటియాదాదాపుగురు పొరుగుదేశాల్యాతగాదాలు మొదలైన వాటిని ఉదహరించారు.

కృశ్చేవ్ ఆకాంక్ష

న్యూఢిల్లీ, జనవరి 2: భారత, సోవియట్ యూనియన్ మధ్యగల అత్యంతమైన స్నేహ సంబంధాలు మరింత పెంపొందించ జేయటంలో నూతన సంవత్సరం కొంగ్రొత్త విజయాలను సిద్ధింపచేయగలదనే ఆశిస్తున్నానని, సోవియట్ ప్రధానమంత్రి శ్రీ కృశ్చేవ్, ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూకు పంపిన నూతన సంవత్సర సందేశంలో వ్యక్తంచేశారు.

దీనికి శ్రీ నెహ్రూ సమాధానం పంపుతూ ఈ ఉభయదేశాలమధ్య పరిఢవిల్లుతున్న సహకార, సామరస్యాలను బారత ప్రజలు ఎంతో ఘనంగా ఎంచుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ బంధాలు గత సంవత్సరం నుండి విస్తరించి పటిష్ఠం కావటం తమకు సంతృప్తి కలిగించిందని ఆయన చెప్పారు.

నూతన సంవత్సరారంభంలో శ్రీ కృశ్చేవ్, సోవియట్ ప్రజల పక్షాన, ప్రభుత్వంతరఫున, తమతరఫున, ప్రధానమంత్రి శ్రీ నెహ్రూకు భారతప్రజలను అభినందించారు.

భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్‌కు ఆంధ్రప్రదేశ్ హరిజన సేవక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ పూటుకూరి నరసింహారావుగారు ఇటీవల ఢిల్లీలో సందర్శించినప్పటి చిత్రం.

మంత్రివర్గ నిర్ణయం: నాగేశ్వరరావు హర్షం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 3: "ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరమైన భాగ్యనగరములో చలనచిత్ర పరిశ్రమ వర్ధిల్లడానికి రాష్ట్రప్రభుత్వము ఇచ్చిన సౌకర్యాలను ఫిలిం పరిశ్రమ తరపున, కళాకారుల తరపున నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను. భారతదేశములో అన్ని రాష్ట్రప్రభుత్వాలకన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఈ విషయంలో ముందడుగువేసి అందరికీ దారిచూపినందుకు గూడా నా అనందాన్ని వ్యక్తము చేస్తున్నాను. ప్రభుత్వముఇచ్చిన ఈ సౌకర్యాలు చలనచిత్ర పరిశ్రమను సంబంధించిన వారంతా సద్వినియోగము చేసుకోగలరని విశ్వసిస్తున్నాను" అని శ్రీ అక్కినేని నాగేశ్వరరావు మంత్రివర్గము నిన్నచేసిన నిర్ణయాలుగురించి ఆంధ్రపత్రిక ప్రతినిధికి తెలియజేశారు.

శ్రీ నాగేశ్వరరావు ఇంకా ఇలా అన్నారు: "ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధి పొందాలని మేము కాంక్షిస్తున్నాము. అందులో చలనచిత్ర పరిశ్రమ రాజధానినగరములో ముస్థిరముగా వెలకొని వృద్ధిలోకిరావాలని అభిలషిస్తున్నాము ఇందుకోసము చాలాకాలముగా కృషి చేస్తున్నాము. ఈ సందర్భముగా నేను రాష్ట్రప్రభుత్వానికి ఒక పథకాన్నికూడా సమర్పించాను, మంత్రివర్గంవారు ఈవిషయమై ఆలోచనకుఒక ఉపసంఘాన్ని నియమించారు. ఆఉపసంఘం వారికి నా అభిప్రాయాన్ని వెల్లడించాను. ఆ ఉపసంఘం నివేదికపైనే మంత్రివర్గమువారు నిన్న చలనచిత్ర పరిశ్రమ ప్రోత్సాహానికి కొన్ని నిర్ణయాలు చేశారు. వారు చేసిన నిర్ణయాలకు ముఖ్యమంత్రికి, మంత్రివర్గ ఉపసంఘం సభ్యులైన అర్థిక మంత్రి శ్రీకాసు బ్రహ్మానందరెడ్డికి, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి శ్రీ నరసారెడ్డి, నరసింగరావుగార్లకు ఇతర మంత్రులందరికీకూడా నా ధన్యవాదాలు.

చలనచిత్ర పరిశ్రమ ప్రోత్సాహానికి ప్రభుత్వము ఇచ్చిన సౌకర్యాలు అన్నీగూడా ఈ పరిశ్రమకు సంబంధించినవారు వినియోగించుకోగలరని, ఇంతవరకు ఎదురు చూచిన అవకాశము లభించినప్పుడు దానిని పరిశ్రమకు సంబంధించిన వారంతా అన్నివిధాల వినియోగించుకోగలరనడానికి నాకెట్టి సందేహం లేదు. చలనచిత్ర పరిశ్రమకు ప్రోత్సాహమిస్తున్న ప్రజలు, ప్రభుత్వానికీగూడా నా ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఇకముందు ఇతోధికమైన ఆదరాభిమానములను చూపగలరని గాఢముగా విశ్వసిస్తున్నాను."

రాజధానిలో స్టూడియో ఏర్పాటుకు సన్నాహాలు

—నూతన సంస్థ ఏర్పాటు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 3: రాజధాని నగరములో సర్వసౌకర్యాలతో ఆదర్శప్రాయమైన స్టూడియో నిర్మించే లక్ష్యంతో లక్షుపరిశ్రమగా 'ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఇండస్ట్రీస్' అనే పేరుతో ఒక నూతనసంస్థ రిజిస్టరు చేయబడినది.

బాబా ప్రేమ్‌కన్నన్ ఆధ్వర్యాన ఈసంస్థను ఏర్పాటుచేసిన కడప పారిశ్రామికవేత్త శ్రీ ఎస్. సులేమాన్ ముడి ఫిలిము ఫిలిము పరికరాలకు అవసరమైన సర్టిఫికెట్లు రెండు తమసంస్థకు ఇచ్చివున్నట్లు పత్రికా ప్రతినిధులకుచెప్పారు.

"ఈసంస్థ 25 వేల రూపాయలు విలువగల ముడి ఫిలిం దిగుమతికి అనుమతిప్రత్యుకోసము ఢిల్లీలోని ఎగుమతి, దిగుమతుల చీఫ్ కంట్రోలరుకు దరఖాస్తుపెట్టి వున్నది. రాష్ట్రంలో ఫిలిం పరిశ్రమాభివృద్ధికి అత్యంత ఆసక్తి చూపుతున్న రాష్ట్ర ప్రభుత్వము దిగుమతి లైసెన్సు మంజూరు అవుటకు తమ పలుకుబడిని ఉపయోగించగలరని ఆశిస్తున్నాను." అని శ్రీ సులేమాన్ చెప్పారు.

తమ పథకమును వివరిస్తూ హైదరాబాద్-మహబూబ్‌నగర్ రోడ్డులో, జూలాజికల్‌పార్కు దగ్గర స్టూడియో నిర్మాణమునకు 40 యకరాల స్థలం ఎన్నిక చేయబడినట్లు అస్థలమును స్టూడియో నిర్మాణముకోసము విక్రయించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరినట్లు శ్రీ సులేమాన్ చెప్పారు.

తమ సంస్థలక్ష్యాలను వివరిస్తూ ఆయన ఇలా అన్నారు: "హైదరాబాద్‌లో ఆదర్శప్రాయము, సర్వసౌకర్యాలుగల స్టూడియో నిర్మించబడుతుంది. సినిమా ఔత్సాహికులకు శిక్షణ ఏర్పాటుచేస్తాము. మాటాడేచిత్రాలు, మూగనిచిత్రాలు, డాక్యుమెంటరీలు, ప్రబోధ చిత్రాలు విద్యావిషయకచిత్రాలు తయారుచేయదలచాము. పాఠశాలలకు కొత్తకథలుకూడా తయారుచేస్తాము."

ఉత్తరోత్తరాభివృద్ధిరకులను కూడా ఈసంస్థలో చేర్చుకోదలచుకున్నట్లు శ్రీ సులేమాన్ చెప్పారు. తమ సంస్థ ఒకవిధంగా నిర్మాణము, వంపిణీ ఫలస్థగా వుండగలదని వారాయ రాష్ట్రంలో ప్రదర్శనకు ఏజన్సీగా పనిచేస్తుందని చెప్పారు.

తాము రు 3 లక్షలు పెట్టుబడిపెట్టి ప్రభుత్వాన్ని అల్ప ఇప్పించవలసిందిగా కోరినట్లు తెలియజేశారు.

పెద్ద, చిన్న ప్రాజెక్టులు

—కె. ఎల్. రావ్ వివరణ

న్యూఢిల్లీ, జనవరి 3: ఇవ్వాళ్ల ఇక్కడ ప్రారంభమైన వివిధ రాష్ట్రాల నీటి పారుదలల, విద్యుచ్ఛక్తి శాఖలమంత్రుల సభలో మాట్లాడుతూ కేంద్ర జలవిద్యుత్ శాఖామంత్రి డా॥ కె. ఎల్. రావు ఇంతవరకూ దేశంలో ఈరెండు విషయాలకు సంబంధించిన ప్రాజెక్టులను గూర్చిన కొన్ని ముఖ్యమైన వివరాలను ప్రకటించారు.

జరిగిన మూడు ప్రణాళికలలోను 537 ఇరిగేషన్ ప్రాజెక్టులు పెద్దవి, మధ్యరకానివి—చేబట్టబడినవని, ఇందులో తృతీయ ప్రణాళిక అంతానికి 333 ప్రాజెక్టులు పెద్దవి, మధ్యరకానివి—పూర్తికాగల అవకాశం వున్నదని ఆయన తెలియజేశారు.

పోతే ఈ ప్రాజెక్టులలో 204 ప్రాజెక్టులను వాల్గవ ప్రణాళికలో పూర్తి చేయవలసిన అవసరం వుంటుందని, మళ్లీ వీనిలో 12 ప్రాజెక్టులుతప్ప మిగిలినవి నాల్గవ ప్రణాళికలో పూర్తి కాగలవని డా. రావు వివరం చేశారు.

ఇట్లా నాలుగవ ప్రణాళికలోనికి గతంనుంచి మిగిలివచ్చే ప్రాజెక్టులను పూర్తి చేయడానికి 750 కోట్ల రూపాయలు ఖర్చుకాగలదని ఆయన చెప్పారు.

ఇవి అన్నీ పూర్తిఅయితే 460 లక్షల ఎకరాలు దేశంలో సాగుక్రిందకు రాగలవని వెల్లడిచేశారు

దారిద్ర్యం, అజ్ఞానం నివారణకు ప్రపంచ మహిళల కృషి

—మిస్ మార్గరెట్ కెన్యాటా విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 2: వర్గ, జాతి, మతభేదాలతో నిమిత్తం లేకుండా ప్రపంచ స్త్రీలందరూ దారిద్ర్యం, ఆకలి, వ్యాధిబాధలు, అజ్ఞానాన్ని తొలగించడానికి కలిసికట్టుగా కృషి చేయాలని కెన్యా ప్రధాని కుమార్తె మిస్ మార్గరెట్ కెన్యాటా నేడు విజ్ఞప్తిచేశారు.

ఆమె ఇక్కడ జరుగుతున్న అఖిలభారత మహిళా సమావేశంలో మాట్లాడుతూ కెన్యా స్వాతంత్ర్య సమరంలో మహిళలుకూడా పాల్గొన్నారని, వారికి వోటు చేసేహక్కు ఉన్నదని, నిజానికి వోటర్లలో ఎక్కువమంది స్త్రీలేనని తెల్పారు.

వివిధ ఉన్నత సాంకేతిక పాఠశాలలో స్త్రీలకు విద్య గరపడానికి, శిక్షణ యివ్వడానికి ప్రాధాన్యత నివ్వాలని కెన్యా సంకల్పించిందని ఆమె చెప్పారు. భారత్ ఈ దశలో కెన్యాకు, తదితరదేశాలకు మార్గదర్శకంగా ఉన్నదని, ఉత్తేజాన్ని కల్గిస్తున్నదని ఆమె తెల్పారు.

శ్రీమతి ఫరంగీస్ యెగవెగి (ఇరాన్) తమదేశంలో స్త్రీలకు పురుషులతో సమాన హక్కులు యివ్వబడినవని చెప్పారు. సవిప భవిష్యత్తులో స్త్రీలకు విద్య నేర్పే ఉద్యమాన్ని నిర్వహించగలమని ఇరాన్‌స్త్రీలు ఆశిస్తున్నారని ఆమె తెల్పారు.

శ్రీమతి ఉమాపాండే (నేపాల్) వెంకటి చక్రవర్తి నేపాల్‌స్త్రీలకు రాజకీయ, సాంఘిక, కుటుంబ, ఆర్థికవిషయాలలో పూర్తి స్వాతంత్ర్యాన్ని యివ్వాలని, రాజమహేంద్ర ఈ విషయంలో మరికొన్ని చర్యలను తీసుకున్నారని చెప్పారు.

శ్రీమతి లిలిన్ హెన్మింగ్ (బ్రిటన్) మాట్లాడుతూ పురుషులతో సమాన హక్కులు, ప్రతిపత్తిని సాధించడానికి బ్రిటిష్ మహిళలు పోరాడవలసి వచ్చిందని, ఆ పోరాటం ఇంకా కొనసాగుతూనే ఉన్నదని తెల్పారు. భారత మహిళా కార్యకలాపాలందు బ్రిటిష్ మహిళలు విశేషమైన ఆశక్తిని కలిగియున్నారని ఆమె చెప్పారు.

ఇరాన్ రాకుమారి అష్రాఫ్ పహ్లవి, కెన్యా ప్రధాని కుమార్తె మార్గరెట్ కెన్యాటా, తదితర ప్రతినిధులు అఖిలభారత మహిళామహాసభ 32 వ వార్షిక సమావేశానికి వస్తున్నప్పటి దృశ్యం.

బ్యాంకులను గనుక జాతీయంచేస్తే...

పాశ్చాత్య వైఖరిపై ఢిల్లీకి రాయబారి నెహ్రూ నివేదన

న్యూఢిల్లీ, జనవరి 3: బ్యాంకుల జాతీయం సమస్యను గూర్చి పాశ్చాత్య రాజ్యాలవారు ముఖ్యంగా అధికార, అనధికార వర్గాల వారు ఏమి అనుకుంటున్నదీ రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ భారత ప్రభుత్వానికి నివేదించినట్లు తెలుస్తున్నది.

వచ్చేవారంలో భువనేశ్వర్‌లో ఈసమస్యపై తీవ్ర చర్చలు జరిగే పరిణామం కన్పిస్తున్నది. ఇప్పుడు, ఇంతకుముందు కాంగ్రెస్ వర్గాలలో ఈ సమస్యనుగూర్చి జరుగు చర్చను అమెరికా అధికార, అనధికార వర్గాలవారు జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు. అయితే అమెరికా విదేశాంగ శాఖగాని ఢిల్లీలోని అమెరికా రాయబారి కార్యాలయంవారుగాని దీనిని గూర్చి ఇంతవరకు ఎటువంటి వ్యాఖ్యానము చేయలేదు.

ఇందుకు కారణాలు వున్నాయి. ఇంతవరకు ఈ వ్యవహారం పార్టీలోనే చర్చలోవుంది. ప్రభుత్వ విధానంగా మారే స్థాయికి ఇంకా ఈ వ్యవహారంరాలేదు. అయినా ఈ బ్యాంకుల జాతీయం కోరిక అమెరికా సహాయాన్ని విమర్శించేవారి నుండి బయటదేరడంమాత్రం ఈ అధికారులు గమనించకపోలేదు.

రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ ఇక్కడ ప్రభుత్వ ప్రతినిధులతో జరిపిన మంతనాలలో మూడవ ప్రణాళికకు అమెరికా చేయగల సహాయాన్ని వివరిస్తూ, ఈ బ్యాంకుల జాతీయం సూచనలపై అమెరికాలో అధికార, అనధికార వర్గాలవారు ఏవిధంగా వున్నదీగూడా వివరించినట్లు తెలుస్తున్నది.

ఈ బ్యాంకుల జాతీయంకోరికను కాంగ్రెస్ ఆమోదించినట్లయితే అమెరికానుంచి పెద్ద ఎత్తుసహాయం లభించే అవకాశం సన్నగిల్లవచ్చునని ఆయన హెచ్చరించినట్లు గూడా తెలుస్తున్నది.

అంతేగాక ఈ దేశం పరిశ్రమలలో పెట్టుబడులు పెడుతున్న అమెరికా వ్యాపారులుగూడా అప్పుడు వెనక్కుతిస్తారని శ్రీ బి. కె. నెహ్రూ విశదంచేశారట. —ఐ. పి. ఐ.)

రుమేనియా వైఖరితో మార్పు

లండన్, జనవరి 2: చైనాకు మిత్రరాజ్యమైన అల్బేనియాతో వర్తక సమాధానాన్ని కుదుర్చుకొన్న కారణంగా, రుమేనియా సోవియట్ రష్యాకు దూరమై చైనాకు చేరువయ్యిందుకు ప్రయత్నిస్తున్నట్లు అభిజ్ఞులు భావిస్తున్నారు.

అల్బేనియాలో ఈ ఒప్పందం ప్రకారం రుమేనియా ఆ దేశానికి గోధుమను అధికంగా ఎగుమతి చేస్తుంది.

గత మాసంలో రుమేనియా చైనాలో ఒక ఒప్పందం వ్రాసుకుంది. దాన్నిబట్టి రుమేనియా చైనాకు పెట్రోలు సరుకులుగూడా ఎగుమతి చేయడానికి అంగీకరించింది. (నాఫెవ్)

ఆఫ్రికాలో చైనా ఆశ

రస్క్ విమర్శ

వాషింగ్టన్, జనవరి 3: ఆఫ్రికాలో విప్లవాత్మకమైన పలుకుబడిని వెలకొల్పుకోవాలని చైనా ప్రయత్నిస్తున్నదని అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డీన్‌రస్క్ అన్నారు. ఆ ఖండంలో చైనా ప్రధాని పర్యటనలో వున్న ఉద్దేశం ఇదే సనిగూడా ఆయన అన్నారు.

"ఇరుగు పొరుగుదేశాలతో శాంతిగా జీవిద్దామనే ఆకాంక్షే చైనాకు కల్గిందలేదు" అని ఆయన అందుకు విచారాన్ని వ్యక్తంచేశారు.

ఆయన ఇంకా ఇట్లా అన్నారు: 'చైనా వైఖరిలో ఏదో మార్పు వస్తుందన్న ఆశనాకు లేదు. పెకింగు ఇంకా పోర్మోజా కావాలనే అంటున్నది. భారతదేశంపై యుద్ధాన్ని ప్రారంభించింది. దక్షిణ అమెరికాలో విధ్వంసకార్యలు సాగిస్తున్నది. మాస్కో ఒప్పందంపై సంతకాలు చెయ్యలేదు."

వైమానిక జీవితంలో విశేషాలు

నూతన పటభద్రులకు అర్జున్‌సింగ్ హితవు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబర్ 31: వైమానిక దళములో జీవితము మాపాకరుగాను, సాహసోపేతము, లాభదాయకముగాను వుండగలదని ఎయిర్‌వైస్ మార్షల్ అర్జున్‌సింగ్ ఇవాళ ఉదయం జేగంపేటలో పట్టభద్రోత్సవ ప్రదర్శనములో మాట్లాడుతూ చెప్పారు.

ఇటీవల బ్రిటిష్, అమెరికన్ వైమానిక దళాల సహకారముతో 'శిక్షా' విద్యాసాలకు సమగ్రాధివత్యము వహించిన ఎయిర్‌వైస్ మార్షల్ నీతి, నిజాయితీని అలవరచుకొని తప్పటడుగు అంగీకరించడానికి వెనుకంజవేయకూడదని మాతన పట్టభద్రులకు సలహా ఇచ్చారు.

నగరములోని పెద్దలు, సివిల్, మిలిటరీ ఉద్యోగులు ప్రదర్శనమును వీక్షించారు. ఈ స్నాతకోత్సవమునకు అనేక విధాలుగా ప్రత్యేకత చేకూరింది. దేశములోని శిక్షణ కేంద్రాలలో శిక్షణ పూర్తిచేసిన పట్టభద్రుల మొదటి బట్టు అవడము ఒకటి. అత్యవసర పరిస్థితి నిర్వహణ అనంతరము బయటకు వెడుతున్న మొదటిబట్టు అవడము రెండవ కారణముగా వుంది.

అభ్యర్థులకు పతకములు బహూకరించి శ్రీ అర్జున్‌సింగ్ ఇలా చెప్పారు: "తొందర, అదనపుశిక్షణ కార్యక్రమంవలన అభ్యర్థులకు అధ్యాపకులకు సిబ్బందికి పత్రికి నిర్వాణ వుంటుంది. ఈ సందర్భమున రవాణా విమానాలు నిర్వహించే హెచ్. వి. యల్. సిబ్బందిని, బర్మాషెల్ వారిని అభినందిస్తున్నాను. విమానాలను చక్కగా వుంచారు. ఈ విషయంలో ఏమరుపాటు ఎంతమాత్రము తగదు. ప్రమాణాలు తగ్గడానికి వీలులేదు.

నూతనంగా పట్టభద్రులైనవారు తమ జీవితాల్లో ఒక గడ్డు దశను దాటుతున్నారు. విమానయానముగూర్చి అంతా తెలిసిపోయిందనే భావము వుండవచ్చును. కాని ఇది ప్రారంభదశ మాత్రమేనని స్వానుభవము ద్వారా తెల్పుతున్నాను. నేరు కోరలేనిది చాలా వుంది. విమానయానములో రోజు రోజుకు మార్పులు వస్తున్నాయి. వానిని తెలుసుకొనుటకు ఎంతో నేర్పు విజ్ఞానము వుండాలి. కొత్త విమానాన్ని నడిపివ్వడాల్లా వాకు కొత్త అనుభూతి కలుగుతూవుంటుంది. భూమిపై క్రమశిక్షణకు ఆకాశములో క్రమశిక్షణకు సన్నిహితసంబంధము వుంది. ప్రారంభదశలో క్రమశిక్షణవలన ఒక దృక్పథము అలవడుతుంది. ఆ విషయంలో జాలియ విద్యార్థిదశము మంచిదని చెప్తున్నది. నిత్యజీవితములో క్రమశిక్షణ వుండటము చాలా అవసరమే కాని ఆకాశములో క్రమశిక్షణ లేకపోతే తిరిగి చూసుకునే అవకాశమే వుండదు," అన్నారు.

మూడు దశములుగా చేసిన ప్రదర్శన విన్యాసములకు ఫ్లైట్ లఫ్టినరు ఖుల్లర్ నాయకత్వము వహించారు. కవాతుతీరు, కదలికనుబట్టి అభ్యర్థులకు మల్లాగా శిక్షణ పొందినట్లు కనిపించింది.

వెం 1 ట్రాన్స్‌పోర్టు శిక్షణవిభాగము కమాండింగ్ లఫ్టినరు నివేదికలో అత్యవసర పరిస్థితి పరిణామము శీఘ్రంగా శిక్షణ ఇవ్వవలసివచ్చిందని చెప్పారు.

ప్రారంభములో గ్రూప్‌కాప్టెన్ జాయస్ శిక్షణకు సంబంధించిన వివరాలను విశదము చేశారు.

ట్రాన్స్‌పోర్టులో ఫ్లైట్ ఆఫీసరు డి. జోసెఫ్‌కు, జెట్ విద్యార్థులలో ఫ్లైట్ ఆఫీసరు ఎస్. ఎస్. లంగాకు, హెలికాప్టరు విద్యార్థులలో ఫ్లైట్ ఆఫీసరు ఆర్. ఎస్. చవాన్‌కు, నావిగేషన్ విద్యార్థులలో ఫ్లైట్



బ్రహ్మ, విష్ణు, రుద్రగిరిత్రయ మధ్యన విలసిల్లుతున్న పాతాళగంగలో గృంకులిడు యాత్రికులు.

శ్రీశైల మహాక్షేత్రము

[శ్రీ పి. వి. ఆర్. శర్మ]

శ్రీశైలము, ద్రాక్షారామము, కాళేశ్వరము అంధ్రదేశాన్ని మూడు వైపులా పరిస్తున్న త్రిలింగాలు. 'శ్రీశైలశిఖరం దృష్ట్వా పునర్జన్మ నవిద్యతే' అన్న వాక్యము సత్యమైతే సత్యము. ద్వాదశ జ్యోతిర్లింగాలలో శ్రీశైలము శిరస్థానాన్ని అలంకరించింది. ఇంతవరకు మనము శ్రీశైలానికి చుట్టుప్రక్కల ప్రకాశిస్తున్న త్రిపురాంతక, సిద్ధవటం, అలంపురం, ఉమామహేశ్వర క్షేత్రాలు, స్కంద సోమేశ్వర, ద్రనూనాచల (పుష్పగిరి), సంగమేశ్వరలింగముల క్షేత్రముల దర్శనమైనా నిజావకాశంఉన్నంతవరకుతెలుసుకున్నాము. ఇప్పుడు ఇక్కడ శ్రీశైల మహా క్షేత్రాన్ని గూర్చి సంక్షిప్తముగా తెలుసుకుందాము.

'శ్రీ' అన్నగా ఆధ్యాత్మిక 'శ్రీ' యే. ఆయనకు పర్వతుడు, నదీశ్వరుడు ఇద రు సనమున శ్రీ గంగా పార్వతి భ్రమరాంబా సమేతముగా శ్రీ మల్లికార్జున జ్యోతిర్లింగము సహస్ర జ్యోతులతో ప్రకాశిస్తోంది. బ్రహ్మ, విష్ణు, రుద్రగిరి, త్రయ మధ్యమందు మల్లికార్జునస్వామి పాదసన్నిధిన దక్షిణావర్త గోవలయాకారముగా పాతాళ గంగ పూర్వ నాహినియై, షట్కోణ మధ్యమున, శంఖ, తీర్థ, చక్రతీర్థ, నారసింహ తీర్థ, యమునా, సరస్వతి, భోగవతి, నవనదీ సంగమమందు భక్తులను తరింప చేస్తోంది. అనేక రత్నములు, శక్తులు, ఓషధులు పుష్కలముగా శ్రీశైల పర్వతమున ఉన్నవి.

ఇక్కడ శిలారూపుడనే మహాముని ఉన్నాడు. ఆయనకు పర్వతుడు, నదీశ్వరుడు ఇద రు కొలిచి ఉన్నారు.

శ్రీశైలక్షేత్రమందలి శిఖరేశ్వర, హాటకేశ్వర ఘంటాసిద్ధేశ్వర, ఘటికా సిద్ధేశ్వర, ఏక రాత్రి సిద్ధేశ్వర, జల సిద్ధేశ్వర, సారంగ సిద్ధేశ్వర, పిన్న రేశ్వర, పాప వినాశేశ్వర, ఇష్ట కామేశ్వర, కోటి శంకరేశ్వరాది నామధేయములతో కోటిలింగములు ప్రకాశిస్తున్నవి. యమునా, సరస్వతి, భోగవతి, మనోహర, గంగా నదులు ఈ కొండల నుంచి ప్రవహిస్తున్నవి. మల్లికా కుండ, మనోహర కుండ, సరస్వతి కుండ, సూర్య కుండ, చంద్ర కుండ, శంఖకుండ, చక్ర కుండ, లాపుర కుండ, వరాహకుండ, ప్రయాగకుండ, బ్రహ్మకుండ, విష్ణుకుండ, రుద్ర కుండ, విభూతి కుండములను నుంద్య కుండము లున్నవి. ఇందులో కొన్ని ఇప్పుడు లుప్తమైనవి. కిన్నెర కింపురుషాప్సర దంపతులిచట వేణువీణాక్వణన గీతా నాదముల మధురగీతములు నాలాపిస్తూ ఉంటారు.

ఈ మహాక్షేత్రమున విల్వవనము, బిల్వ వనము, శృంగారవనము, బదరీవనము, కదళీ వనము, కరవీరవనము, కర్పూరవనము, ఇత్యాది బహు దివ్య వనములు కలవు. ఉభయ తాళ, నక్షత్ర తాళ, సూర్య తాళాలిగా శ్రీశైల శిఖరశాఖలు ఉన్నవి. అదృశ్యాదృశ్య, చమత్కార, పరకాయ ప్రవేశ, అయస్తంభన, వాయు స్తంభ అగ్ని స్తంభ, జల స్తంభ, ఖడ్గ స్తంభ అంజనాది దివ్యౌషధీ సంపద ఉన్నది. సాధక జన తాప్రచ్ఛన్న విశల్య కరణి, సౌవర్ణ కరణి, సంధాన కరణి, సంజీవ కరణ్యాది దివ్యమూలికలు ఉన్నవి. చండికా, చేటికా, భైరవ, పాతాళాది బిలములు అద్భుత మహిమలు ఉన్నవి. కల్పతరు, కామధేను, చింతామణి స్పర్శవేది సంపదలు కలవు. హేమ, రజిత, తృణ, కాష్ఠ జ్యోతి సిద్ధరసాయనాదులున్నవి. శతకోటి దివ్యలింగములు, అష్టకోటి అరాశి లింగములు, కోటి స్వయంభూలింగములు, అర్ధనారీ, భ్రమర, పరమేశ్వరీ ముఖ్య దశ కోటి మహాశక్తి స్థానము లున్నవి.

మల్లికార్జునునకు ఉత్తర దిశన కల మల్లికా కుండములో పాదరసము అప్పుడప్పుడు తేలుతూ, అద్భుత మహిమానిత్యమై ఉంటుంది. అందు మునిగిన వారికి సారూప్యము లభిస్తుంది. మందాకిని, భోగవతి, సరస్వతి నదులు అమందానంద సంధాయకములు. శిఖరేశ్వర మిచ్చు ఐశ్వర్యము అనశ్వరము. నిత్యానంద రసవాహిని పాతాళ గంగా ప్రవంతికి నమ్ముక్తికాంతకు అంతరము లేదు. ఆ దృశ్యము దివ్యతా దాత్మ్యమును కలిగిస్తుంది.

భ్రమరాచరితము

అరుణాసురుడు అనే రాక్షసుడు లోక కంటకుడైనాడు. పార్వతీదేవి భ్రమరమై అతని నిగ్రహించినది. రాక్షస సంహారణానంతరము భ్రమరాంబికా ఈ స్థానమున, ఈ క్షేత్రమున కధిష్ఠాన దేవతగా వెలసినది. ఈనాటికీ భ్రామరీ మందిరమున భ్రమరము దర్శనము చేయవచ్చు. భ్రమర నాదము వక్కగా వినవచ్చు. అది ప్రణవ నాదమే.

ఆది శంకరు విచ్చిట తపస్సు చేశారు. క్షేత్ర ప్రసిద్ధికై యంత్రోద్ధారం చేశారు. శివానందల హరిని గానం చేశారు. ప్రస్తుత శ్రీశృంగేరీ జగద్గురువులు శ్రీశైలక్షేత్రోద్ధారణకు అంకురార్పణ చేశారు. జీర్ణోద్ధార నిధి పన్నెండు లక్షల రూపాయలకు చేరినది. అందు 'ఆంధ్ర పత్రిక' ద్వారా భక్తులు లక్షా ఇరవై ఒక్క వేల రూ. లు అర్పించారు. ఎన్నో ఏండ్ల క్రితము దేవోద్ధారకులు ఆరంభించి పూజానిధి ఈ విధముగా ప్రవర్ధమానమై, పుష్పించి, ఫలించినది.

శ్రీ బెల్లంకొండ స్వాముల వారి రిపట మహారుద్రాదియాగము లొనర్చి ఈ క్షేత్రమున జరుగవలసిన విశేష క్రతు, అర్చనాది పూజాకములకు పునః ప్రతిష్ఠ చేసి, క్షేత్రమున కొక నూతన తేజస్సును ప్రసాదించారు. అనేక పర్వత శిఖరములెక్కి శ్రమ పడవలసిన యాత్రికులకి శ్రీశైల క్షేత్రము సులభముగా అందుబాటులోకి వచ్చినది. కర్నూలు, గుంటూరు, గుంతకల్లు, పట్టణములనుంచి బస్సులు వేర్పడినవి. గమ్యం [illegible] అనుబంధించు బస్సు సేవలో అవి చేరగలవని యాత్రికులు అవస్థ పడుతున్నారు. కనుక రాత్రికేగాక, అనవరతము ఛత్రకోటి లక్షణాత్మకముగా శ్రీ భ్రమరాంబా మల్లికార్జునుల దర్శనమునకు వస్తున్నారు. ఈ క్షేత్రములకు స్థిరమైన ఆదాయము వర్షాలు చేరక వలసి ఉన్నది.

ఒకానొకప్పుడు పరోక్షరుల యుంటుంది ఈ క్షేత్రరాజము దాలవళమున తీర్థ దశలో పడినది. సురల క్రమముగా జ్యోతిర్లింగ రూపంతులు దశ దిశలా ప్రకాశించుచున్నవి. పాలకులు వారరాయ. ప్రతాపరుద్ర, శ్రీ కృష్ణ దేవరాయ, శివాజీ ప్రభృతి ప్రభువుల నేలినను శ్రీ భ్రమరాంబా మల్లికార్జునులు పుష్కలముగా గైకొనియున్నారు. శిష్టులే ప్రజా ప్రభువులు యధేచ్ఛితమైన కృషి చేస్తున్నారు. గోపురాలను పడిపోకుండా ఉద్ధరించాలి. క్షేత్రోద్ధరణకు ఏర్పాటైన శ్రీశైలోద్ధారణ సంఘము సుపరిపుష్టముగా కృషి చేయాలి. శాస్త్ర సంప్రదాయాలు తెలిసిన వారి సలహాలు స్వీకరించాలి. సమగ్రమైన అభివృద్ధి పథకాన్ని రచించాలి. జ్యోతిర్లింగములలో, త్రిలింగములలో ఎన్నికైన శ్రీశైల మహా క్షేత్రోద్ధరణ శాస్త్ర సంప్రదాయములకు విరుద్ధము గాకుండా జరుగవలెనని భక్తులు భగవంతుని నిరంతరము ప్రార్థిస్తున్నారు.

శ్రీ భ్రమరాంబ మందిరము.

అందువల్ల శ్రీశైలము వేదములకు నిలయము. శ్రీశైలము సంపదలకొండ. కనక, రజత, వజ్ర, వైడూర్య, గోమేధిక, పుష్యరాగ, మరకత, మాణిక్య, స్ఫటికాది దివ్య శిఖరాలతో శ్రీశైల గిరీంద్రము పరివృతమైనది. శ్రీ వేంకటాచల, హేమకూట, హరిహర, అమరేశ్వరాది తీర్థరాజములతో అలరారుతుంది. కుంభ నికుంభాది ద్వార పాలకులిచ్చట ఉన్నారు. సనక సనందన, సనత్కుమార, సనత్సుజాత, కపిలాది దివ్యయోగి బృందములతో భాసిల్లుచున్నది. భృగు, అత్రి, వామదేవ, పరాశర, వ్యాస, అగస్త్య, గౌతమ, వశిష్ఠ, విశ్వామిత్ర, కశ్యప, భరద్వాజ, పర్వత, నారద, వాలఖిల్యాది మునితపోవనము లీ శ్రీశైల అరణ్యములందు విరాజిల్లుతున్నవి. సకల నదులు పాతాళ గంగయందు సంగమిస్తున్నవి. ఉత్తుంగ తరంగ భంగిమముగా శ్రీ కృష్ణవేణి ఈ శ్రీశైల లింగమునకు పుష్పహారముగా అలరారుతోంది.

పాలంకాయన, పాలంక, జంబుకేశ్వర, అహోబిల, గుప్త మల్లికార్జున, బ్రహ్మేశ్వర, సిద్ధేశ్వరాది దివ్య స్థానములతో శ్రీశైల పర్వతములు శోభిల్లుచున్నవి. లావుక, వరాహ, భీమ, శంఖ, చక్ర, చంద్ర, సూర్య, భైరవ, మల్లికా అమృత రసాయన, మహానంది విభూత్యాది దివ్య పుష్కరిణులు శ్రీశైలమునకు శోభన సమకూరుస్తున్నవి. వృషభ, శేఖర, నారసింహాది బిలములందు సిద్ధసాధ్యులు తపస్సు చేస్తున్నారు. భాస్వ, తృణింజన, పాషాణ, బాలకాది దివ్యజ్యోతులు ప్రకాశిస్తున్నవి. శిలా, దారు, స్వయంభు శివలింగ దేవతలు సర్వత్రా వ్యాపించి ఉన్నవి.

త్రిపుర, భ్రమర, అష్టక మహాయోగిన్యాది శక్తు లీ యోగ పీఠమున ప్రతిష్ఠితులై, అష్టాదశ పీఠ శక్తులుగా జగత్తును శాసిస్తున్నవి. పురుహూత, అనల, యమ, యాతుధాన, వరుణ, వాయు, కుబేర, ఈశాన్యాద్యష్ట లోకపాలకులు అష్ట దిక్కులా పరివేష్టించి యున్నారు. సకల సురాసుర, కిన్నెర, కింపురుష, గరుడ, గంధర్వ గణము లిచట అధివసించియున్నారు.

ఇట్టి మహా క్షేత్రమున, శ్రీ శైల సింహపురి పుత్రులు. నందీశ్వరుడు తపస్సుచేసి ఈశ్వరుని వాహనమై ఆయనను తన నూరున దాల్చాడు. పర్వతుడు ఘోరమైన తపస్సు చేసి ఆ ఈశ్వరుణ్ణి తన శిరస్సునే నిలిపికొన్నాడు. చంద్రగుప్తుడనేరాజు కుమార్తె చంద్రావతి కన్య మల్లికా పుష్పములతో పూజించినందున ఇచట ఈశ్వరుడు మల్లికార్జునుడైనాడు. బ్రహ్మ, విష్ణు, రుద్రాదులే గాక, త్రయత్రింశత్కోటి దేవతలు ఇచట కంటకుడైనాడు. పార్వతీదేవి భ్రమరమై గుంటూరు, గుంతకల్లు, పట్టణములనుంచి వెంపి ఉన్నారు.

ఏకధానపడితే ఆకధాన కూలునట్లున్న శివాజీ గోపురము.

శ్రీశైల ఆలయ ప్రాకారముపైగల అద్భుత శిల్పములు.

1964: విపణిదేశాలు

(5 వ పేజీ తరువాయి)

ఫ్రాన్సు : 1963లో మొత్తం జాతీయోత్పత్తి 5.5 శాతం పెరిగింది. దాని విలువ 8400 కోట్ల డాలర్లు. ఇది 1964 లో 9 వేల కోట్లకు పెరుగుతుంది. 1963లో కొంచెం ద్రవ్యోల్బణ ధోరణి కనుపించింది. బ్యాంకి రేటు హెచ్చింపు వేతనాల పరిరక్షణ స్తంభన, ద్వారా ఈ ధోరణిని నిరోధించాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. బడ్జెట్ లోటు పరిమితం చేయబోతున్నది. విపణి పారిశ్రామికోత్పత్తిలో ఫ్రాన్సు వాటా 30 శాతం.

ఇటలీ : మొత్తం జాతీయోత్పత్తి విలువ 4 వేల కోట్ల డాలర్లు. నిరుద్యోగం దాదాపు పరిష్కరించ బడింది. గత పదేండ్లలో పారిశ్రామికోత్పత్తి రేటు 23.7% విపణి పారిశ్రామికోత్పత్తిలో ఇటలీ వాటా 22 శాతం.

బెనిలక్స్ దేశాలు : బెల్జియంలో మొత్తం జాతీయోత్పత్తి 5 శాతం పెరిగింది. ఎగుమతులు గతం నూరాద 14 శాతం హెచ్చాయి. ఏడాది ఆఖరుకు పారిశ్రామికోత్పత్తి 5 శాతం. బ్యాంకి రేటు హెచ్చింపు, ఖర్చు తగ్గింపు, జరిగాయి.

నెదర్లాండ్స్ మొత్తం జాతీయోత్పత్తి నిరుటి కంటె 3 శాతమే హెచ్చింది. 1964లో ఆర్థిక వ్యవస్థ విస్తరణ బాగా జరుగుతుంది.

లక్సెంబర్గు ఆర్థిక వ్యవస్థ కూడా సరయిన దోవనే నడుస్తున్నది. విపణి ఉత్పత్తిలో మూడు బెనిలక్స్ దేశాల వాటా 5 శాతం ఉంటుంది.

లాటిన్ అమెరికాతో విపణి వాణిజ్యం వృద్ధి చెందుతున్నది. పశ్చిమార్ధ గోళానికి ఇది లాభదాయకమే. మొదటి ఆరు నెలలో దిగుమతులు 240 కోట్ల డాలర్ల విలువకు ఎగుమతులు 170 కోట్ల డాలర్ల విలువకు జరిగాయి.

తూర్పు యూరోపతో వర్తకం క్రమంగా పెరిగింది. ఒక్క ఇటలీయే గత రెండేళ్ళలో 40 శాతం వాణిజ్యం సాగించింది. వీటివల్ల పోలెండ్, జెకోస్లవేకియా, హంగరీ, రుమేనియా, బల్గేరియా, దేశాల ఆర్థిక వ్యవస్థ పాశ్చాత్య వాసులకు సన్నిహిత మవుతున్నది. ఆఫ్రికాతోను, స్వతంత్ర ఆసియా దేశాలతోను వాణిజ్యం వృద్ధి కాగలదు.

మొత్తానికి 1963 మొదటి భాగంలో విపణికి అంతా నష్టమే. తరువాత మెరుగయింది. 1964లో ఇంకా లాభాలు చేకూర గలవు. దీనిని ఆర్థిక చిక్కులతో సతమతమయ్యే తూర్పు యూరప్‌తో పోల్చి చూడండి. —ఎఫ్. ఎస్. ఎస్.

నీచభంగరాజయోగము

(గత ఆదివారం తరువాయి)

శ్రీ దివాకరుని వెంకట సుబ్బారావు

28 అక్టో 1909 సం. [illegible] యుక్త బుధవారం సాయం 8గంటల 31 నిమిషములకు జనిస్తే. తత్కాల స్థితి :

కుజుడు	శని	రవి	
లగ్నము	రాశి		శు. బు.
			గు. శు.
	చంద్రుడు కేతువు		

	శ.	శుక్రుడు	
శ.	నవాంశ		రా.
			బు.
ల. చం.		రవి గురువు	కుజుడు

జనకకాల బుధ సూర్యదశా శేషం 15 సంవత్సరముల, 3 నెలల, 18 రోజులు.

చంద్రుడు నీచభంగ మొందిన గ్రహము. నీచరాశ్యాధిపతి కుజుడు చంద్రాత్కేంద్రమందుండెను. నీచరాశియందు నున్నవాడు శుక్రుడు అగ్ని చంద్రులకు కేంద్రమందున్నాడు. తదుచ్చనాథుడైన గురువు కూడ లగ్న చంద్రులకు కేంద్రమందున్నాడు. చంద్ర, కుజ, గురు, శుక్రుల సంబంధ మేర్పడినది. అధియోగము, సునఫా యోగము, అనఫా యోగము, దుర్ధరా యోగము ఈ జాతకుని కేర్పడిన విశేష యోగములు. ద్వితీయ భాగ్యాధిపతులు కలయుక ధనయోగము. శని, రవి, బుధుల ఉపచయస్థితి శుభము. కేంద్రాధిపతి రాజయోగకారకుడు. ద్వితీయ కుజుడు. తర్కశాస్త్రమందు ప్రావీణ్యత నిచ్చువాడు. నీచభంగ మొందిన దశమ చంద్రుడు ఏష్టాధిపతి యగుటచే రాజ్య భావమునకు శత్రువు లుందురు. నక్షత్రమందున్న కళత్రకారకుడైన భాగ్య శుక్రుడు కళత్రమూలకధన ప్రాప్తి కల్గించును. ఆత్మకారకుని కష్టమాధిపతి ధనకారకు డైనందున అధికధన వ్యయము. నారకాంశ లగ్నమునకు రవి దశమందున్నందున తద్రాశినాథుని దశయందు అమాత్య పదవీప్రాప్తి. పంచమ నవమాధిపతుల కలయిక జీవిత ద్వితీయ భాగమంది రాజయోగ మిచ్చును. ఈ జాతకదశ ప్రాప్తించిన రాజయోగములు :—శుక్రధన చంద్రాంతరమందు జిల్లాబోర్డు అధ్యక్షి పదవి, శుక్ర శన్యంతరమందు, కేత్వంతర మందు ఎమ్. ఎల్. ఎ. రవిదశ శుక్రాంతరమందు అమాత్యపదవి. చంద్ర దశ 10 సంవత్సరములు అమాత్యపదవి ననుభవించుచున్నారు. శుక్ర చంద్రుల సంబంధము యోగప్రదమగుదా. రవి దశాంత్యమందు శుక్రభుక్తిలో నీచభంగమొందినదీ. చంద్ర దశా ఫలితములు ప్రారంభమైన రాజయోగము చంద్రదశ శుక్రాంతరము వరకు జరుగుట నిస్సందేహము. చంద్రదశ శన్యంతర ప్రారంభమున ఈ జాతకునితో ఎలక్షనులో పోటీచేసిన వ్యక్తి నీచభంగ రాజయోగ జాతకుని జాతకము జూచిన ఈ జాతకునికి దశమ మందున్న చంద్ర నీచభంగము ఎట్లు ఫలించినది తెలియగలదు.

3 జూలై 1914 విశాఖ నక్షత్రయుక్త శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల 19 నిముషములకు జనినము. తత్కాల గ్రహస్థితి :

		అష్టమము	రా. శ.
రాహు.	రాశి		బు. శు.
గు.			కుజ. కేతు.
	చం.		

రా.			
	నవాంశ		ల. శు. చం.
శు.			బు. శ.
		శని.	గు.

జనకకాల గురు సూర్యదశా శేషం 3 సంవత్సరముల 8 నెలల 12 రోజులు.

పోటీచేసిన ఇద్దరూ ఆరాధితత్వ జాతకులు, ఇద్దరికు చంద్రుడు నీచభంగ రాజయోగ గ్రహము. ఎల్లప్పు నాటికి పై జాతకునికి చంద్రదశా శన్యంతరము ప్రారంభమైనది. ఈ జాతకునికి శుక్రదశ శుక్రాంతరములో చంద్రభుక్తి నడచుచున్నది.

ప్రథమ జాతకునికి నీచభంగ రాజయోగ గ్రహ దశలో మరల నీచభంగ రాజయోగ మొందిన శన్యంతరము 17 ఫిబ్రవరి 1962న ప్రారంభమైనది. శని, చంద్రుల పరస్పర దృష్టి, చంద్రుడు రాజ్యభావమందు నీచభంగ మొందుట, నీచభంగ కారకుడగు మగును.

శుక్రుడు చంద్రాత్కేంద్రమందుండుట శుక్రునకు భాగ్యమందు నీచభంగ మొందిన అంతర్దశాధిపతి యుండుట. బలవంతుడైన శుక్రుడు నీచభంగ మొందుట. సమాంశయందు శని నీచభంగకారకుడైన గ్రహము లగ్న చంద్రులకు రాజ్యమం యిండుట, ఆ కుజుడు రాశియందు దశాధిపతులకు నీచభంగకారకు డగుటయే గాక దశమాధిపతి యగుట ఈ జాతకమందలి విశేషము. ద్వితీయ జాతకునకు నీచభంగ మొందిన గ్రహదశ గాదు. యోగకారకుడైన శుక్రదశ యుండుట చంద్ర భుక్తి. నీచభంగ మొందిన గురు దశలో శుక్రుడు బలవంతుడు. చంద్రభుక్తి గురు బలియ [illegible] గ్రహ సంబంధత్రికి సరిపోవుట ఇలా! శుక్ర దశలో శుక్రాంతరము మొందిన దశ యుదయము విపులమగు. గాన శుక్రుడు యోగకారకుడగుటచే అతడు మీ ప్రశ్నగా గాదు. గాని, శుక్రాంతరము యోగిస్థితిలో నీలుటలేదు. చంద్ర నీచ నిమ్నస్థానం దుష్టదీ. గురునీచ భాగ్యస్థానం దుష్టదీ. కుజ, శుక్రులకు సంబంధము లేదు. గురు, చంద్రులకు సంబంధములేదు. గాన శుక్రదశ. శుక్రాంతర చంద్రభుక్తి యోగప్రదముగాదు. రెండు జాతకములు బలీయములైనందున పోటీ త్రిప్రదమాను దాటుట. రెండవ జాతకుడు శన్యంతర ప్రారంభము పరిశు గెల్చుటకు దశ గల్గుట సహజము. గాని జయము ప్రథమ జాతకునిదని చెప్పుటయందు సందేహము లేదు. ఈ జాతకుని చంద్రదశ శుక్రాంతరము వరకు రాజయోగఫలం మొదలుకుటకు నలభిగాదని, రెండవ జాతకునికి జయము లభించుట దుర్లభమని చెప్పినను పోటీకి లభిత ధన్యయము నొందక తప్పదు. ఈ ఇద్దరు జాతకులందు గణింపదగిన ఇతర సదృశము లనేకము లున్నవి. గాని ప్రస్తుతాంశమునకు సరిపోవునంతవరకు మాత్రము తెల్పినాను. గాన రాజ్యభావమందు నీచభంగ మొందిన గ్రహ దశలో జాతకులకు గాన్సు రాజయోగము ప్రాప్తించునని అన్ది దశలలో వారి నెదుర్కొనుట దుర్లభమని గ్రహింపవచ్చును. ప్రథమ జాతకుని కుజ దశ ప్రారంభమునకు రెండవ జాతకునికి శుక్రదశ చంద్రాంతరము జరుగునను. అప్పటి ఫలితములు రెండవ జాతకుని కనుకూలమగును.

అధికాహారోత్పత్తికి అవకాశం

వరి, చెరకు, పొగాకు, మిర్చి రైతులకు ప్రత్యేకం

మాచే శాస్త్రీయమైన పద్ధతులతో తయారుచేయబడిన

రసాయనపు ఎరువుల మిక్చర్లు

ఉపయోగించిన మీకు వ్యవసాయ ఫలవృద్ధి కలుగును.

గతసాలున తమ పైరులకు వాడిన రైతులందరు హెచ్చు పంటలు పండించి అత్యధిక ఫలసాయం పొంది ఉన్నారు.

మీరు ఎల్లప్పుడూ

C. M. F. మిశ్రమ ఎరువులను

ఉపయోగించండి

తయారు చేయువారు:

పశ్చిమ గోదావరి జిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్

ఏలూరు. (ప. గో. జిల్లా)

QUALITY GUARANTEED

—N.V.K.R.

కాన్పూర్ ఇన్‌స్టిట్యూట్

(5 — వ పేజీ తరువాయి)

బి. బి. డీసెల్ రైలు ఇంజనులు అవసరము. అమెరికా బుణాలతో ఈ రైలు ఇంజనులు దిగుమతి చేసుకోబడుతున్నవి. ఇప్పటికి చాల ఇంజన్లు దిగుమతి చేసుకోబడినవి. దేశంలో ఉపయోగించుకో బడుతున్నవి.

కొద్ది సంవత్సరాలలోనే వారణాశి ఫ్యాక్టరీ రైలు ఇంజను విడిభాగాలను తయారు చేస్తుంది. 1967— 68 నాటికి సాలీనా 150 రైలు ఇంజనులను తయారు చేస్తుంది. ఇందువల్ల ఏటా రు 20 కోట్లకు పైగా విదేశీద్రవ్యము మిగులుతుంది. 3 వ ప్రణాళికాకాలంలో ఈ ఫ్యాక్టరీ 83 ఇంజనులను తయారు చేస్తుందని ఆశించబడుతున్నది. పూర్తి ఉత్పత్తి స్థాయిని అందుకున్నప్పుడు ఈ ఫ్యాక్టరీ సాలీనా 250 డీసెల్ ఇంజన్లు (బ్రాడ్‌గేజివి, మీటర్ గేజివి) తయారు చేస్తుంది.

ఈ కర్మాగారానికి యంత్రాలు, పరికరాలు అమెరికా సంస్థ 'ఆల్కో' సమకూర్చుతుంది. ఫ్యాక్టరీ సాంకేతికులకు సమగ్రమైన శిక్షణ నిస్తుంది. ఫ్యాక్టరీ మేనేజ్‌మెంటు సిబ్బంది, సాంకేతికులు చాల మంది ప్రస్తుతము అమెరికాలో శిక్షణ పొందుతున్నారు.

ఫ్యాక్టరీలో మెకానికల్, ఎలెక్ట్రికల్ విభాగాలలో 2496 మంది పనిచేస్తున్నారు. ఈ ఫ్యాక్టరీ 5, 6 వేల మంది కార్మికులకు పని కల్పిస్తుంది.

ఆవిరితో నడిచే రైలు ఇంజను కంటే డీసెల్ ఇంజను వేగమునుకూడా పోతుంది. ఎక్కువ బరువును లాగుతుంది. ఇంధనము ఆవిరి ఇంజనుకు కావలసిన దానిలో 9వ వంతు మాత్రము చాలు. (సశేషం)

మందహాసంతో మైళ్ల గడవండి...



రోడ్డు ఏ విధంగా నున్నను ఫరవాలేదు. ఇనుక, ఎగుడు దిగుడు, జారుడు మిట్టపల్లములలోను శక్తివంతముగా పరిగెత్తుటలో అట్లాస్ ప్రసిద్ధి నొందినది.

అట్లాస్

నేటి మేటి బైసికిల్

ది అట్లాస్ సైకిల్ ఇండస్ట్రీస్ లి॥ సోనేపట్ — ఢిల్లీ సమీపం

కన్‌టీన్ స్టోర్సు డిపార్టుమెంటుద్వారా సైకిళ్లు సప్లయిచేయువారు

మద్రాసునకు అనుమతి పొందిన డీలర్లు:

1. మెసర్స్. బొంబాయి సైకిల్ ఇంపోర్టింగ్ కంపెనీ, 7, బ్రాడ్వే, పోస్టుబాక్సు నెం.69 2. మెసర్స్ బ్రిటిష్ సైకిల్ ట్రేడింగ్ కంపెనీ, 10, బ్రాడ్వే. 3. మెసర్స్ జెమ్స్ సైకిల్ ఇంపోర్టింగ్ కంపెనీ, 4/16, బ్రాడ్వే. 4. మెసర్స్ తాత్ ఇండియా సైకిల్ ఇంపోర్టింగ్ కంపెనీ 7బి, బ్రాడ్వే. 5. మెసర్స్ బ్రిటానియా సైకిల్ కంపెనీ, మూర్ గేట్. 6. మెసర్స్ బర్మా సైకిల్ ట్రేడింగ్ కంపెనీ 164, బ్రాడ్వే. 7. మెసర్స్ మినర్వా సైకిల్ ఇంపోర్టింగ్ కంపెనీ, 12, బ్రాడ్వే. 8. మెసర్స్ సెంట్రల్ సైకిల్ & మోటార్ కంపెనీ, 170, బ్రాడ్వే. 9. మెసర్స్ ఇంగ్లీష్ సైకిల్ & మోటార్ ఇంపోర్టింగ్ కంపెనీ, బ్రాడ్వే. 10. మెసర్స్ రాయల్ సైకిల్ & మోటార్ ఇంపోర్టింగ్ కంపెనీ బ్రాడ్వే. 11. మెసర్స్ వి.జి. పన్నీరుదాసు & కంపెనీ స్పెరాపేటు, రైల్వేస్టేషన్ ఎదుటగా. 12. మెసర్స్ మెట్రో—పాలిటన్ సైకిల్ హౌస్, బ్రాడ్వే. 13. మెసర్స్ ఓరియంటల్ సైకిల్ ఇంపోర్టింగ్ కంపెనీ, 12, బ్రాడ్వే. 14. మెసర్స్ నేషనల్ సైకిల్ ఇంపోర్టింగ్ కంపెనీ, 4/8, బ్రాడ్వే. 15. మెసర్స్ జుడియల్ సైకిల్ హౌస్, 168, బ్రాడ్వే. 16. మెసర్స్ యస్. వి. ఎల్. సైకిల్ మార్ట్, పి. బి. నెం. 1390, 2/22 బ్రాడ్వే. 17. మెసర్స్ రామకృష్ణ కంపెనీ, 165, గోవిందప్ప నాయక్ స్ట్రీట్.

"గుడిగంటలు"లో ఎన్. టి. రామారావు - కృష్ణకుమారి.

చిత్రసమీక్ష

ఫిర్ వహీ దిల్ లాయాహూఁ...

వయస్సుటగా సాగే కావురాలు అనుమానాలు, పట్టింపులతో పాడై జీవితాలు నాశనం చేసుకోవడం, అదృష్టం ఉంటే చివరలో మళ్ళీ భాగ్య పడడం లేదా ఎవరికి వారే యమునాతీరే అన్నట్లు కావడం సమాజంలో చూస్తున్నాం. అటువంటి స్పర్థలు, విందాన్‌ను ఆగచాట్లకు గురి చేయడంలో రమేశ్ అనే యువకుని సహాయం తీసుకుంటాడు. కాని చివరలో కథానాయకుడు మోహన్ ఒంటరిగా ముగ్గురు దుష్టులను చీల్చి చెండాడి విజయాన్ని సాధించి 'మొహానా'ను పెళ్ళి చేసుకుంటాడు.



"ఫిర్ వహీ దిల్ లాయాహూఁ"లో

'మోహన్'గా జాయ్ ముఖర్జీ, 'మొహానా'గా ఆశాపరేక్ నేటి యువతీ యువకుల మనస్తత్వాలకు అభిరుచులకు తగినట్లుగా నటించారు. వాళ్ల సరసాలు, షికార్లు, సరదాలు, అబ్బాయిలకు— అమ్మాయిలకు మంచి కాలక్షేపాన్నిస్తాయి. మహేంద్రనాథ్ 'వాస్తి' పెద్ద పాత్రను గంభీరంగా పోషించాడు. జనం లాశం చేసే పాటలు చాలా ఉన్నాయి. చిత్రంలో తీవ్రతాయి అనేది లేదు. అంతా మొదట్నుంచి చివరదాకా వినోదం, వేళాకోళం, హాస్యం, మున్నగువాటితో నడిచిపోతుంది. చిత్రంలో కళ్లా చెప్పదగినది కాశ్మీరు ప్రకృతి సౌందర్యం. ఆ అందమయిన సరస్సులు, ఉద్యాన వనాలు, కనుల పండువుగా మనోహర మయిన రంగులలో చిత్రించ బడినవి. 'లాంగ్‌షాట్స్'లో తీసిన బెలూన్లు ఎగరవేత ఎంతయినా ఆశ్చర్యం కలిగించుతుంది. ఛాయాగ్రాహకునిది ప్రత్యేకత. నృత్యాలు బాగా ఆకర్షించాయి. ఆశా పరేక్— రాణి నృత్యపోటీ శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించబడింది. కళ్ళు జిగేల్ మనిపించే దుస్తుల అలంకరణ, నృత్య భంగిమలు ప్రేక్షకులకు హాయినిస్తాయి.

చిత్రానికి నిర్మాత, దర్శకుడు నసీర్ హుసేన్, సంగీతం : ఒ. పి. నయ్యరు.

— డి. కె. ఎం.

చలనచిత్ర వార్తలు

ధనలక్ష్మి

కమలశ్రీ పిక్చర్సు వారి "ధనలక్ష్మి" చిత్రంలో ఎన్. టి. రామారావు, గుమ్మడి వెంకటేశ్వరరావు, రమణారెడ్డి, సావిత్రి, నటిస్తున్నారు. చిత్రానికి కథ, మాటలు : మహీధర, దర్శకత్వం : కమలాకర కామేశ్వరరావు, సంగీతం : పి. యం. రాజా ఆర్చ్ : టి. వి. ఎస్. శర్మ, ఎడిటింగ్ : కందస్వామి, నిర్మాత : కె. సీతారామయ్య.

దీపయాని

సంసీల ప్రొడక్షన్సు వారు ఆంధ్రుల అభిమాన పాలంటి గాథల్లో ఒకటైన, 'దేవయాని'ని 1938 తర్వాత మళ్ళీ ఈ నాటికి తెరపై చూచే అవకాశం కలిగిస్తున్నారు. నాయిక బి. సరోజాదేవి, రవన సాట్నూరి, జనవరి నెలాఖరుకు పూర్తి చెయ్యాలని నిర్మాతల సంకల్పం.

మర్మయోగి

జూపిటర్ పిక్చర్సు వారి 'మర్మయోగి' చిత్రం పూర్తి కావచ్చింది. ఈస్టిండియా ఫిలిం కంపెనీ ద్వారా ఫిబ్రవరి ప్రారంభంలో విడుదల కానున్నది. ఎన్. టి. రామారావు, కాంతారావు, గుమ్మడి, బాలకృష్ణ, కుటుంబరావు, లంకసత్యం, కృష్ణకుమారి, జీలానలి, మీనాకుమారి, నటిస్తున్న ఈ చిత్రానికి దర్శకత్వం : బి. ఏ. సుబ్బారావు' డైలాగ్సు : ముద్దుకృష్ణ, పాటలు : ఆరుద్ర, కోసరాజు, సంగీతం: ఘంటసాల, కళ: వాలి, కెమెరా:దత్తు.

నీతి--నిజాయితీ

పసుమర్తి పిక్చర్సు వారు నిర్మిస్తున్న ఈ సాంఘిక చిత్రంలో జమున, అనూరాధ, విజయలక్ష్మి, శారద, జగ్గయ్య, కాంతారావు, గుమ్మడి, రమణారెడ్డి, పుష్పవల్లి నటిస్తున్నారు. నిర్మాత: పసుమర్తి వెంకట్రాజు, దర్శకత్వం : టి. ఎస్. రామారావు, సంగీతం : టి. వి. రాజు, రచన : పినిశెట్టి, పాటలు : ఆరుద్ర, నారాయణరెడ్డి, వీటూరి.

చాణక్యుని జీవితం

అర్థశాస్త్ర రచయిత చంద్రగుప్త మౌర్యుని మహామంత్రి, గురువు, గుప్త సామ్రాజ్య నిర్మాణ కర్త, అయిన 'చాణక్యుని జీవితం,' చారిత్రిక చిత్రాన్ని తమిళంలో నిర్మించడానికి పద్మినీ పిక్చర్సు వారు సన్నాహాలు ప్రారంభించారు. శివాజీ గణేశన్ చాణక్య పాత్ర ధరిస్తారు. త్వరలో సెట్స్ పైకి వెడతారు.

'ఆకాశదీపాలు'

తుంగభద్రా హైడ్రో ఎలక్ట్రిక్ రిక్రియేషన్ క్లబ్ రంగస్థలంపై "ఆకాశదీపాలు" అనే సాంఘిక నాటకాన్ని శ్రీ సహస్నత కళా సమితి వారు ప్రదర్శించారు. ఇందులో శ్రీ వి. యస్. రావు, శ్రీ జి. వి. రమణ, శ్రీ ఎమ్. సిహెచ్. కొండ, నటించారు. నాయిక (మోహిని)గా కుమారి ఎస్. సుగుణ నటించింది. అభిషేకంగా శ్రీరాణా కుమార్ నటించారు. శ్రీ నిశ్చలమతి, శ్రీ ఎల్. వి. నరసింహారావు, మేకప్ నిర్వహించారు. శ్రీ పసనకుమార్ దర్శకత్వం వహించారు.

హిందీ చిత్రాలు

బొంబాయి బాక్సాఫీస్ అఖర్ తీయనుంది 'బహూబేగం' చిత్రానికి కర్జన్ మ్యాజియా డైరెక్టరు ఇందులో నూతన నటి ప్రేమ్ చోప్రా పరిచయం చేశారు. దర్శకత్వం: పాటక్. ఇందులో ప్రదీప్‌కుమార్, మీనాకుమారి, అశోక్‌కుమార్, లలితా పవార్, నటిస్తారు. సంగీతం : రోషన్, డైలాగ్సు : ఇస్మాల్ చుగతాయి.

* * *

ప్రఖ్యాత సంయుక్త బాక్సాఫీసు విజయం సాధించిన 'టీడ్‌సిల్‌బాడ్' చిత్ర నిర్మాతలు గీతాంజలి పిక్చర్సువారు ఇప్పుడు భారీ ఎత్తున 'కోహ్రా' అనే హిందీ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కోహ్రా అంటే మంచు. ఈ చిత్రంలో పుష్కలంగా సంగీతం, స్మృతి పథంలో చిరకాలం నిలిచే రొమాన్స్, ఒక ప్రత్యేకత అని నిర్మాతలు చెప్పుకున్నారు. దర్శకత్వం : వీరేన్‌నాగ్, నిర్మాత : సంగీతం, హేమంతకుమార్, కెమెరా : మార్షల్ బ్రగాంజా. ఇందులో వహీదా రహిమాన్, విశ్వజిత్, లలితాపవార్, చాంద్ ఉస్మాని, అభిభట్టాచార్య, నటిస్తున్నారు.

దారాసింగ్, అనితా, నటించిన 'శాబ్బాస్' చిత్రం సెన్సారయింది. సంగీతం: చిత్రగుప్త, దర్శకత్వం : నానాభాయి భాట్.

* * *

మద్రాసులోని వానూ ప్రొడక్షన్సువారు మాలాసిన్హా, సునీల్‌దత్, మెహమూద్, లతో హిందీ చిత్రం నిర్మించనున్నారు. దర్శకత్వం : భీమసింగ్, సంగీతం : రవి.

గౌరి ప్రొడక్షన్సు "బంగారు తిమ్మరాజు"లో రామశర్మ-స్వర్ణ.



పసుమర్తి పిక్చర్సు "నీతి-నిజాయితీ"లో జగ్గయ్య - జమున.

బంగారు తిమ్మరాజు

గౌరి ప్రొడక్షన్సువారి ఈ చిత్రం మూడు వంతులకుపైగా పూర్తయింది. 7 పాటలు, 4 పద్యాలు, సుప్రభాతం అప్పటికార్డయి చిత్రీకరింపబడ్డాయికూడా. చకచక సాగిపోతున్న ఈ చిత్రాన్ని ఫిబ్రవరి వెలాఖరున విడుదలచేయడానికి పూర్తా డిస్ట్రిబ్యూటర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రంలో, కాంతారావు, రాజనాల, బాలకృష్ణ, ప్రభాకరరెడ్డి, రామశర్మ, రామకృష్ణ, రాజబాబు, వీ. వీ. సుబ్బారావు (జూ॥) రమేష్, రాజశ్రీ, అనూరాధ, గీతాంజలి, మాంతి, స్వర్ణ, సుజాత, వాణిశ్రీ మొదలగువారు నటిస్తున్నారు. దర్శకుడు: బి. విశ్వనాథం, రచన: అరుద్ర & వీటూరి, సంగీతం: కోదండపాణి, కెమెరా: వేణు.

* * *

శ్రీ వి. శాంతారాం హిందీ చిత్రానికి ఆచార్య వసంత్ కనేట్కర్ కథ వ్రాస్తున్నారు. ప్రస్తుతం శాంతారాం 'గీత్ గాయా పత్థరోంనే' అనే హిందీ చిత్ర నిర్మాణంలో నిమగ్నులైనారు. ఇందులో ఆయన కుమార్తె రాజశ్రీ నాయిక పాత్ర ధరిస్తున్నది.

శంభూఫిలిమ్సు "పూజాఫలం"లో హేమలత-జమున.

కోపాలు వచ్చి మధ్యవారు కొందరు దూరి దంపతులను లేదా పిల్లలను— తల్లి దండ్రులను విడదీసి అల్లరి పాలు ప్రయత్నించడం కూడా సూటిగా జరిగేవే.

కాని సినిమా కథానాయకులు, నాయికలు, అలా కొప్పవారు, ఆసాధ్యులు, ప్రచండులు, శక్తి ఇమాంటి మధ్యమనుషుల ఆటలు పాటిస్తారు. విలన్‌లను చిల్చేస్తారు., కాల్చేస్తారు. ఫిదర్ సుమా! అని హెచ్చరిస్తారు. 'ఫిర్ వహీ దిల్ లాయా హూఁ....' పిక్చర్లో శ్రీ నసీర్ హుసేన్ తీసిమ్మన్నారు. ఈ చిత్రం మద్రాసు 'విడ్‌ల్యాండు'లో జనవరి 3న విడుదలైనది. డిసెంబరు 31వ తేదీన దీనిని 'ప్రీవ్యూ థ్యారజైక్'లో పత్రికా ప్రతినిధులకు చూపించారు.

శుభల్ మహేంద్రనాథ్ కొన్ని అమమాయకాలు, చిన్నపిల్ల మాటలు ప్రభావం, వగైరా అమాయక భార్యకు వాలుగేండ్ల కొడుకు మోహనాన్ను దూరం అవుతాడు. ఒక డాక్టరు కుమార్తె మొహానాను పెంచుతాడు. కాశ్మీరు కొండలలో పెరుగుతున్న మోహన్ అనుకోకుండా ఢిల్లీవచ్చి మొహానాను ప్రేమిస్తాడు. అవు పంగతి, తన తండ్రి పంగతి తెలుసు కుంటాడు. కర్ణలను టాపే దేద్దామని జహూర్ అనే ఒక దుష్టుడు ఎన్నో ప్రయత్నాలు చేస్తాడు. చివరకు అతనిపై హత్యా ప్రయత్నం కూడా చేస్తాడు. మోహన్‌ను ఆగచాట్లకు గురి చేయడంలో రమేశ్ అనే యువకుని సహాయం తీసుకుంటాడు. కాని చివరలో కథానాయకుడు మోహన్ ఒంటరిగా ముగ్గురు దుష్టులను చీల్చి చెండాడి విజయాన్ని సాధించి 'మొహానా'ను పెళ్ళి చేసుకుంటాడు.

ఇదిగో... మునపటికన్న చాల... ప్రభావపూర్ణమైనది

81/TF-8-TEL.

neocid POWDER

నియోసిడ్

పౌడర్

కాటన్ బాయిల్ పురుగును

టాటా-మైసన్ ఉత్పత్తులు అన్ని పురుగులను క్రిములను సంహరించును

భారత దేశమంతటా ఏకైక డిస్ట్రిబ్యూటర్లు : లాలీ ఇండియా లిమిటెడ్

దగ్గులు ధిక్కరింపజాలనిది

'ZEPHROL'

Trade Mark "Brand

'జెఫ్రోల్' కాఫ్ సిరప్

నిర్మాతలు మే అండ్ బేకర్ లిమిటెడ్

డిస్ట్రిబ్యూటర్లు మే అండ్ బేకర్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

బొంబాయి • కలకత్తా • గౌహతి • మద్రాస్ • న్యూ ఢిల్లీ

8. 39 TEL

డి. కె. సాండు బ్రదర్స్ చెంబూర్ బ్రాంచి, బాంబే-71

ఆయుర్వేద ఔషధములు తయారుచేయువారు

1964 క్యాలెండరు బహుమతి పథకం

ప్రఖ్యాత చిత్రకారుడు శ్రీ దలాల్ గారిచే చిత్రించబడిన శ్రీ దత్తాత్రేయ, శ్రీ గణేశ, శ్రీ కృష్ణ, శ్రీ లక్ష్మి ఆఫ్‌సెట్ ప్రింటెడ్ రంగు పటములు గల యీ సంవత్సరము క్యాలెండర్లు డిస్ట్రిబ్యూషనుకు తయారుగా నున్నవి. హాట్ డిస్ట్రిబ్యూషనుకైన బహుమతి పథకం యీ దిగువ తెలుపబడినది :

గ్రైపనో— 1 గ్రోస్ కొనువారికి ... ... 72 క్యాలెండర్లు
సిరప్ వాసకా— 1 గ్రోస్ కొనువారికి ... ... 72 క్యాలెండర్లు
టూత్ పౌడర్— 1 గ్రోస్ కొనువారికి (చిన్న సైజు) ... 36 క్యాలెండర్లు
" — 1 గ్రోస్ కొనువారికి (మీడియం సైజు).. 72 క్యాలెండర్లు
" — 1 గ్రోస్ కొనువారికి (పెద్ద సైజు) ...144 క్యాలెండర్లు
బ్రాహ్మి ఆయిల్— 1 గ్రోస్ కొనువారికి (100 మి.లిటర్స్) 72 క్యాలెండర్లు
" — 1 గ్రోస్ కొనువారికి (200 మి.లిటర్స్) 144 క్యాలెండర్లు

పై వాటిలో ఏదైనా రు. 2-50 లకు కొనువారికి టోకు వ్యాపారులవద్దనుండి ఒక క్యాలెండరు లభించును

ఇటువంటి కాతాదారులే మా కీర్తిని ప్రకాశింపజేస్తారు

తన కుమార్తె 12వ పుట్టినరోజు వండుగకు బైసికిల్ కొనిపెట్టాలని తల్లి రికరింగ్ డిపాజిట్ అక్కౌంటులో సొమ్ము అదా చేస్తూంది. ప్రతినెల తల్లి బ్యాంకులో డబ్బు కట్టడానికి వస్తే ఆ పిల్లకూడా వెంటబడుతుంది. ఆశ్చర్య మేముంది? I.O.B. రికరింగ్ డిపాజిటులు సక్రమంగా అదా చేసుకోడానికి....తప్పనిసరిగా అదా చేసుకోడానికి. ఒక ప్రత్యేక అవసరానికి అదా చేసుకోడానికి సహకరిస్తాయి. రికరింగ్ డిపాజిటుల విషయమై ఇతర వివరములకు దగ్గరి I.O.B. బ్రాంచికి వ్రాయండి.

ది ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ లిమిటెడ్

సెంట్రల్ ఆఫీసు : 151 మౌంటురోడ్డు, మద్రాసు-2.

భారతదేశపు ప్రతి ముఖ్య పట్టణంలోను సౌత్ ఈస్ట్ ఏషియాలోను బ్రాంచీలు కలవు.

M. Ct. ముత్తయ్య. చెట్టి, S. R. V. అరసు, జనరల్ మేనేజర్.

FBT-108-2069



ఆంధ్ర-సీడెడ్ :—ఎన్. ఏ. డి. (N. A. D.) విజయవాడ, గుంతకల్లు. నైజాం :—శ్రీ నేషనల్ ఆర్టు పిక్చర్స్, సికిందరాబాద్.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Acting Editor: P. SriRamulu. Phone: Madras: 22244 & 21747; Hyderabad: 42703.